ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
6-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 218, పేజీలు : 10+4 వెల : 6.50

**'ఆదిత్య' రెండోదశ కక్ష్యపెంపు విజయవంతం** 5లో

**370 అధికరణం రద్దు కేసుపై సుప్రీం తీర్పు రిజర్వు**



భారీవానలకు జలమయంగా మారిన విజయవాడ ఎంజిరోడ్డు

# జోరు వాన

## పొంగిపొర్లుతున్న వాగులు,వంకలు, పలు జిల్లాల్లో పంటలకు నష్టం

### బంగాళాఖాతంలో ఆవర్తనం అల్పపీడనంగా మారే అవకాశం

**విజయవాడ,సెప్టెంబర్5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వర్షాల జోరు కొనసాగుతుంది.రాష్ట్రమంతటా వాన ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది.పలు ప్రాంతాల్లో సోమవారం అర్ధరాత్రి దాటిన నుంచి వర్షాలు ఆగకుండా కురుస్తున్నాయి. వ్యవసాయపరంగా ఈ వానలు ఉపయుక్తమని రైతులు అభిప్రాయడుతున్నారు.అయితే ఈ వానలు ముదిరితే మొలక దశలో ఉన్న పైర్లుకు ఇవి ఇబ్బంది కలిగించే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.వానలకు క్రమంగా చెరువులు నిండుతున్నాయి.రిజర్వాయర్లులో నీటి మట్టం పెరుగుతుంది.అయితే విజయవాడతో సహా పలు నగరాలు, పట్టణాల్లో వర్షాలు సామాన్యజీవనానికి ఇబ్బందిగా పరిణమించాయి.బంగాళా ఖాతంలో ఏర్పడిన ఆవర్తనం రానున్న 24గంటల నడుమ అల్పపీడనంగా మారే అవకాశాలున్న నేపథ్యంలో అన్ని ప్రాంతాలపై వర్షాల ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ ప్రకటించింది,రాష్ట్రంలో నేడు, బుధ,గురువారాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం,అల్లూరి సీతారామ రాజు, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలో ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది.ఆరెంజ్ అలెర్టును ప్రకటించిన ప్రాంతాల్లో 11నుంచి 20 సెంటీమీటర్లు వరకు వర్షం కురిసే అవకాశం ఉంది. విజయవాడ పరిసర ప్రాంతాల్లో వానలు మోస్తరు నుంచి భారీగా కురుస్తున్నాయి,గత రాత్రి విజయవాడలో కురిసిన కుంభవృష్టికి ప్రధాన రహదారులు నీటితో నిండిపోయాయి. వాహనాల రాక పోకలకు స్వల్ప ఇబ్బందులు ఏర్పడ్డాయి. మంగళవారం విజయవాడలో వరుసగా మధ్య,మధ్యలో తెరపి ఇస్తూ వాన కురుస్తోంది.ఈ వాన ఒక్కసారి భారీగా వర్షంగా మారడంతో జనజీవనం స్తంభిస్తుంది. గుం టూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వానజల్లులు పడ్డాయి. వాతావరణశాఖ తెలిపినట్లుగానే విశాఖ,శ్రీకాకుళం, విజ ≫2

# ఇండియా.. భారత్?


On the occasion of G20 Summit
The President of Bharat
requests the pleasure of the company of
at Dinner
on Saturday, September 09, 2023 at 2000 hrs

## జి-20 విందు ఆహ్వాన పత్రం రగిల్చిన రగడ

### 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అనడంపై విపక్షాల అభ్యంతరం

### దేశం పేరును కేంద్రం మార్చుతున్నదంటూ విమర్శలు

### పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు అందుకేనంటూ కొందరు నేతల ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ అధ్యక్షతన ఈనెల 9,10 తేదీల్లో జరిగే జి20 సదస్సు కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపించిన ఆహ్వాన పత్రికలు వివాదాన్ని రేపాయి. సహజంగానే ఆహ్వానపత్రంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని పొందుపరుస్తారు. అటువంటిది ఈసారి రాష్ట్రపతి ఆహ్వానపత్రంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అన్న పేరిట విందు ఆహ్వానాలు పంపించడంపై వివాదం రేకెత్తింది. రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలను సైతం ఖాతరుచేయడంలేదన్న దుమారం రేగింది. పేరును ఆంగ్లంలో కూడా భారత్ అనే ఉండేటట్లు మార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకు ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కార్యాలయం ఇటీవల జి20 సదస్సు కోసం పంపిన విందు ఆహ్వానమేనని విపక్షాలు ఘోషిస్తున్నాయి. సహజంగా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అనిఆహ్వానాలు వస్తుంటాయి. అయితే జి20 విందుకోసం ఇచ్చిన ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని వచ్చింది. జి20 సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులందరికీ ఇచ్చే ఆహ్వానాల్లో ఈ మార్పును గుర్తించిన విపక్షాలు మోడీ ప్రభుత్వం ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు యత్నిస్తోందని, రాజ్యాంగాన్ని ఎవ్వరూ మార్చలేరని ఇండియా పేరును మార్చేందుకు వీలులేదని ధ్వజమెత్తుతున్నారు. 28 ప్రతిపక్షాలు కలిసి ఇండియా బ్లాక్‌గా ఏర్పడిన సంగతి తెలిసిందే.అప్పటినుంచి ఎన్డీయేకు ఇండియా బ్లాక్ అంటేనే వణుకు పుదుతున్నదని కాంగ్రెస్‌నేతలు ఆరోపిస్తున్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలనుంచి పక్కదారి పట్టించేందుకు ఇలాంటి ≫2




## రాజ్యాంగంలో రెండు పేర్లున్నాయి!

### సుప్రీం సైతం తిరస్కరించిన గత చరిత్ర

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భారత్ వేదికగా జరిగే ప్రతిష్టాత్మక జి20 సదస్సు కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన ఆహ్వానాలపై విపక్షాలు ఇపుడు వివాదాన్ని రేపుతున్నాయి. ఇండియాపేరును భారత్‌గా మారుస్తున్నారన్న అంశం తీవ్ర చర్చకు దారి తీసింది. సదస్సులో ≫2

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోయిస్టులు మృతి 2లో

# 'రిజిస్ట్రేషన్ల'లో మార్పులు!



## కొత్తసాఫ్ట్‌వేర్ అమలులోకి

### ఆన్‌లైన్ విధానంపై అవగాహన పెంచాలి


### కొత్త, పాత విధానాలకు అనుగుణంగా డాక్యుమెంట్ సేవలు

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రిజిస్ట్రేషన్ విదానంలో సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కొన్ని నూతన మార్పులు తీసుకుని వచ్చారు.ఇవి పూర్తిగా ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు.ప్రయోగాత్మకంగా ఈ విధానం ఫలితాలు సాధిస్తుందనే అభిప్రాయం ప్రజల్లో కలిగిన తరువాత మొత్తం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తీసుకుని రావాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశించారు. ప్రసు_తం పైలెట్ ప్రాజెక్టు తరహాలో ఈ విధానం అమలులో ఉంది.ఈ నెల నుంచి ప్రయోగత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చిన ఈ విధానాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ ఐటీ రామకృష్ణ, ఇతర ఉన్నతాధికారులు,అధికారులు,సమాచార శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి ఏపీలో రిజిస్ట్రేషన్‌సేవలు ప్రజలకు ఇబ్బంది ఉండాలన్నది సీఎం జగన్ ఆదేశం,ఈ దిశలో రిజిస్ట్రేషన్ శాఖ పూర్తి స్దాయిలో చర్యలు చేపట్టింది.రిజిస్ట్రేషన్‌శాఖలో కొత్త విధానంలో భాగంగా కొత్త సాఫ్ట్_వేర్(కార్డు ప్రైమ్) వాలాను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 23 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రయోగత్మకంగా ఈ కొత్త సాఫ్ట్‌వేర్‌ను అమలులోకి తీసుకొని వచ్చారు.నెల రోజుల పాటు ప్రయోగత్మకంగా నూతన సాఫ్ట్‌వేర్‌ను అమలు చేసిన తరువాతే కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు.ఈ విధానంపై ఎటువంటి వక్రీకరణలు లేకుండా ప్రజలకు అవగాహన కలిగించాలని ఏపీ సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానంపై అవగాహన ప్రజల్లో ఉండే కొత్త విధానాలపై నమ్మకం కలుగుతుందన్నారు.ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి కొత్త విధానంలో డాక్యుమెంట్‌రైటరులకు పని ఉండదని,ఇతరత్రా ఇబ్బందులుంటాయనే అంశాలను సీరియస్‌గా తీసుకుని,అవి అపోహాలనే విషయాన్ని వివరించాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు.1999లో రిజిస్ట్రేషన్ శాఖను కంప్యూటీకరణ చేసారు.అప్పుడు రూపొందించిన సాఫ్ట్‌వేరే ఇప్పటి వరకు ఉంది. రిజిస్ట్రేషన్లు సంఖ్య తక్కువ ఉండటం వలన అది సరిపోయేది. ఇప్పుడు ఏడాదికి 25లక్షలకుపైగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.అందువలన కొత్త సాఫ్ట్‌వేర్ అమలులోకి వచ్చింది.ఈ కొత్త సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లో క్రయ,విక్రయదారులతో పాటుగా ఆస్తి వివరాలను నమోదు చేయగానే ఒక మోడల్ డాక్యుమెంట్ జనరేట్ అవుతుంది.అంతేకాకుండా అదనంగా క్లాజులు జోడించాలనుకుంటే అవకాశం ఉంటుంది.20 క్లాజుల వరకు అప్లికేషన్‌లో జోడించవచ్చు.ఆ క్లాజులన్నింటిని కలుపుకుని సమగ్రంగా ఒక డాక్యుమెంట్ జనరేట్ అవుతుంది. రెవెన్యూ,రిజిస్ట్రేషన్ వెబ్ సైట్లోని సంబంధిత లింక్ డాక్యుమెంట్లు కుడా ఈ అప్లికేషన్‌లో లభిస్తాయి.తద్వారా క్రయ, విక్రయాలకు సంబంధించిన డాక్యుమెంట్లు వెరిఫికేషన్ కూడా ఆటో ≫2

# 11 మంది ఐపిఎస్‌ల బదలీ

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐపీఎస్ అదికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.మంగళవారం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైఎస్సార్ కడప జిల్లా ఎస్పీగా సిద్దార్ కౌశల్, అనంతపురం ఎస్పీగా అన్బురాజన్,విశాఖ సీపీగా ఎ.రవిశంకర్ అయ్యన్నార్, విశాఖ శాంతి భద్రతల డీసీపీగా కె.శ్రీనివాసరావులు బాధ్యతలు స్వీకరిస్తారు.స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజీగా త్రివిక్రమవర్మ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అదనపు డీజీగా కుమార్ విశ్వజిత్, గ్రేహౌండ్స్ ఎస్పీగా వి.విద్యాసాగర నాయుడు,అన్నమయ్య జిల్లా ఎస్పీగా బొడ్డేపల్లి కృష్ణారావు,14వ బెటాలియన్ కమాండెంట్‌గా ఆర్.గంగాధరరావు,ఏసీబీ ఎస్పీగా అద్నాన్ నయీం ఆస్మి, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా పి.జగదీస్‌ను ప్రభుత్వం నియమించింది.ఈ ఉత్తర్వులు తక్షణ అమలులోకి వస్తాయి,ఆయా ఐపీఎస్ అధికారులు బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే తమకు పోస్టింగ్ ఇచ్చిన ప్రదేశాలల్లో తక్షణం రిపోర్టు చేయాల్సివుంది.మొత్తం 11 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.

# అన్యాయాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?



## మందుబాబులను తాకట్టుపెట్టిన జగన్

### 102 ప్రాజెక్టులను పక్కనపెట్టి రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం

### రాయదుర్గంలో చంద్రబాబు

**రాయదుర్గం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళ వారం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి భారీ ప్రజలు తరలివచ్చారు. అనంతపురం జిల్లా రాయ దుర్గం పట్టణంలోని శాంతినగర్‌వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబునాయుడు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోడ్‌షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వినాయక సర్కిల్ మీదుగా తేరు బజార్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబునాయుడు ఉద్వేగభరితమైన ఉపన్యాసం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. స్థానిక ఎమ్మెల్యే మొదలుకొని జిల్లా ఇంచార్జ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ తప్పులను ఎత్తిచూపుతూ తనదైన శైలిలో ఘాటుగా సూటిగా విమర్శలు చేశారు. మందుబాబులను ఈ సైకో జగన్ తాకట్టు పెట్టారన్నారు. అర్ధరాత్రి మహిళలు తిరుగలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. మహిళలపై జరిగే అత్యాచారాలు, అన్యాయాలను ప్రశ్నించినా వైసీపీ నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అరచకాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులు జగన్ నమోదు చేయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ మద్యం, అక్రమ ఇసుక తరలింపు, గంజాయి బ్లేడ్ బాబ్జీలు పెరిగిపోయారన్నారు. రాష్ట్రంలో గుండాగిరి పెరిగిపోయి రాష్ట్రం రావణ కాష్టంగా మారిందన్నారు. నిత్యావసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజల్, ఆర్టీసీ చార్జీలు భారీగా పెరిగిపోయాయని వీటినన్నింటినీ టీడీపీ అధికారంలోకి రాగానే నియంత్రిస్తామని అన్నారు. హైదరాబాద్‌కు ధీటుగా అమరావతిని తీర్చిదిద్దుతానని నా హయాంలో 102 సాగునీటి ప్రాజెక్టులు తీసుకొస్తే వైసీపీ అధికారంలోకి రాగానే జగన్మోహన్‌రెడ్డి వాటిని పక్కన పెట్టారన్నారు. ఒక్క అనంతపురం జిల్లాకు 32ప్రాజెక్టులను పక్కకు ≫2

# 'ప్రత్యేక పార్లమెంటు'పై కాంగ్రెస్ వ్యూహం

### సోనియా అధ్యక్షతన పార్లమెంటరీ పార్టీ సమావేశం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** పార్లమెంటు ప్రత్యేకసమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించింది. మంగళవారం సోనియాగాంధీ నివాసానికి ఎంపిలు అందరూ హాజరయ్యారు. పార్టీ పార్లమెంటరీ విభాగం ఛైర్మన్‌గా సోనియా గాంధీ వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఐదు రోజుల పార్లమెంటు ప్రత్యేకసమావేశాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని సోనియా ఎంపిలకు దిశా నిర్దేశం చేసారు.పార్టీ అనేక కీలక అంశాలను సమావేశంలో చర్చించారని తెలుస్తోంది. అలాగే తాజాగా వెల్లువెత్తిన వివాదం ఇండియా పేరును భారత్‌గా మార్చాలనిచూస్తోందన్న వాదన, వన్ నేషన్, వన్ ఎలక్షన్ వంటి బిల్లులపై అనుసరించాల్సిన విధానంపైనా చర్చలు జరిపారు. వన్ ఎలక్షన్‌కోసం ఇప్పటికే ఎనిమిది మంది నిపుణులతోకూడిన కమిటీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.ఈ బిల్లుపై చర్చతోపాటు మణిపూర్ హింసపైనా తీవ్రస్థాయిలో ప్రతిఘ ≫2

# హైందవ భక్తి వ్యాప్తికి 'గోవిందకోటి'

### కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్‌దర్శనం

### 10,01,116సార్లు గోవిందనామాలు రాసినా దర్శనభాగ్యం

### ఎల్‌కెజి నుండి పిజి వరకు విద్యార్థులకు భగవద్గీత సారాంశం కోటి పుస్తకాలు


### వేదపాఠశాలల్లో 47 అధ్యాపక పోస్టులు భర్తీ

### టిటిడి నూతన బోర్డు తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు



మంగళవారం టిటిడి బోర్డు సమావేశమైన దృశ్యం

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మవ్యాప్తికి యువత, నేటి తరం చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించే లక్ష్యంతో రామకోటి తరహాలో 25ఏళ్ళలోపు యువత 'గోవిందకోటి' రాసిన భక్తులకు,వారి కుటుంబ సభ్యులకు విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఎల్‌కెజి నుండి పిజి వరకు చదివే విద్యార్థులకు శ్రీవారి పుస్తకప్రసాదంగా 20పేజీల భగవ ద్గీత పుస్తకాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. 10,01,116సార్లు గోవిందనామాలు రాసిన భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేలా పాలకమండలి కీలక నిర్ణయం తీసుకుంది.మంగళవారం ఉదయం టిటిడి 53వ ధర్మ కర్తలమండలి తొలిసమావేశం ఛైర్మన్ భూమన కరు ణాకర్‌రెడ్డి అధ్యక్షతన అన్నమయ్యభవనంలో జరిగింది. ఈ సమావేశంలో 28మంది సభ్యులు పలు అంశాలపై చర్చించి ,సనాతన ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తిచేసేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వివరాలను మధ్యాహ్నాం ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న తనం నుండే భక్తిభావాన్ని పెంచేలా తిరుమలలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా గోవిందకోటి రాసిన 25ఏళ్ళలోపు యువతీయు వకులకు,వారి కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తామని తెలిపారు. 10,01,116సార్లు గోవిందనా మాలు రాసిన ఒక భక్తుడికి బ్రేక్ దర్శనం కల్పిస్తామని చెప్పారు. ఈ ఏడాది అధిక మాసం రావడంతో సెప్టెంబర్ 18నుండి 26వరకు, అక్టోబర్ 15నుంచి 223వతేదీ వరకు జరిగేసాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా అధికారులతో కలసి అన్ని సౌకర్యాలను కల్పి స్తామని ఛైర్మన్ తెలిపారు. 18వతేదీ సాయంత్రం ధ్వజారోహణం జరుగుతుందని, ఆరోజు సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్వామివారికి రాష్ట్రప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పి స్తారన్నారు. అదే రోజు 2024 నూతన సంవత్సరానికి సంబంధించి టిటిడి క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారన్నారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి 2,3 సత్రాలు పురాతనంకావడంతో వాటిస్థానంలో 600కోట్ల రూపా ≫2




మంగళవారం ముంబయిలో గ్లోబల్ ఫిన్‌టెక్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

# ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో మంగళవారం ఉదయం భద్రతా బలగాలు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. పూర్తి వివరాలోకి వెళ్లగా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ సూచనల ఆధారంగా సీఆర్‌పీఎఫ్ 223 బెటాలియన్‌కు చెందిన జవాన్‌లు డీఆర్‌జీ, జిల్లా పోలీసు ఫోర్స్‌తో కలిసి చింతగుప్ప పోలీసు స్టేషన్ పరిధిలోని తాడ్మెట్ల -దులేడ్ అడువులలో ఆపరేషన్ ప్రారంభించగా మంగళవారం ఉదయం జాగరగుండ ఏరియా కమిటీకి అనుబంధంగా ఉన్న 12 మంది మావోయిస్టుల ఉనికి గురించి బలగాలు ఇన్‌పుడ్ చేశారని, పోలీసు అధికారుల ప్రకారం, తిరుగుబాటుదారులు ఉదయం 6 గంటలకు తడ్మెట్ల - దూలెట్ అడువులలో పార్టీపై మెరుపుదాడి చేశారని పోలీసు ఉన్నతాధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వెంటనే రంగంలోకి దిగిన జవాన్‌ల ఆత్మరక్షణ కొరకు ఎదురుదాడికి దిగారు. కొద్దిసేపు ఎన్‌కౌంటర్ తరువాత రుగుబాటుదారులు అడువుల్లోకి పారిపోయారని, తదుపరి కూంబింగ్ ఆపరేషన్‌లో భద్రతా సిబ్బంది ఇద్దరు మగ మావోయిస్టుల మృతదేహాలను కనుగొన్నారని పేర్కొన్నారు. వీరిని తాడ్‌మెట్ల వాసి జోగా కుమారుడు మిలీషియా కేడర్ సోధి దేవా, మరొక వ్యక్తి తాడ్‌మెట్ల నివాసి బుండి కుమారుడు రవాదేవగా గుర్తించడం జరిగిందని, వీరు జాగరగుండా ఏరియా కమిటీకి పనిచేశారని, ఒక్కొక్కరి తలపై రూ.1లక్ష రివార్డును మోసుకెళ్ళారని, ఈ ఏడాది జూన్‌లో జరిగిన శిక్షా దూత్ కవాసి సుక్కా, ప్రస్తుత ఉపసర్పంచ్ తాడ్మెట్ల మడ్వి గంగ హత్యలో వీరి ప్రమేయం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం సమీపంలోని కోర్సా కోసా హత్య కేసులో కూడా వీరి పేర్ల ఉన్నాయని, పోలీసు ఇన్‌ఫార్మర్ అనుమానంతో కోసాను దారుణంగా ఉరితీశారని పేర్కొన్నారు.

ఘటన స్థలం నుండి 12 బోర్ డబుల్ బ్యారెల్ రైఫిల్‌తో పాటు, స్పాట్ నుండి ఒక పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నారు. భద్రత బలగాలు ఆ ప్రాంతంలో భారీ కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి.

# జోరు వాన

≫ యనగరం ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో వానలు కారణంగా మున్నేరు, అనుసంధాన వాగులకు క్రమంగా వరద నీరు వచ్చి చేరుతుంది. వాతావరణ కేంద్రం మంగళవారం తెలిపిన వివరాలను అనుసరించి ఈ వానలు మరో మూడు, నాలుగు రోజులు వుంటాయి ,ఉత్తరాంధ్ర, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, అనంతరపురం, ప్రకాశం జిల్లాలో కుంభవృష్టిగా వానలు కురుస్తున్నాయి, దీంతో వాగులు. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మున్నేరు, పాలేరు, కట్టలేరుతో సహా రాష్ట్రంలో పలు ఉపనదులకు నీరు వచ్చి చేరుతుంది., మంగళవారం పల్నాడు, బాపట్ల, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలే కురిసాయి. ఇప్పటి అందిన సమా చారాన్ని అనుసరించి ముండ్లమూరు(ప్రకాశం)లో 10 సెం, మీ వర్షపాతం నమోదైంది. ధర్మవరం(శ్రీసత్యసాయి జిల్లా)లో 8సెం. మీటరు, అద్దంకి(బాపట్ల), ఆత్మకూరు(నంద్యాల), డోన్(నంద్యాల)లో 5 సెంమీ చొప్పున వర్షపాతం నమోదైంది. అనంతపురం, కర్నూలు, వైఎస్సార్ కడప, తిరుపతి, విజయనగరం జిల్లాలో మోస్తరు వానలు కురిశాయి,. సముద్రం మధ్య తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో మత్స్యకారులు వేటకు వెళ్ళొద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద నీరు పెరుగుతుంది. ఎగువ ప్రాంతాల్లో వానల ప్రభావంతో నీరు బ్యారేజీ వద్దకు చేరుతుంది. విజయవాడ నగరంలో వాన ప్రబావం తీవ్రంగానే ఉంది. నగరంలోని కారల్‌మార్క్స్, మహాత్మాగాంధీ అనుసందాన రోడ్లు, కరెన్సీ నగర్, 65వజాతీయ రహదారిపైన పలు చోట్ల వాననీరు వచ్చి చేరడంతో ట్రాఫిక్ ఇబ్బందికంంగా మారుతుంది. మొత్తమ్మీద వాన ప్రభావం రాష్ట్రమంతటా స్పష్టంగా కన్పిస్తోంది.

# 'రిజిస్ట్రేషన్ల'లో మార్పులు!

≫ మెటిక్‌గా జరుగుతుంది, ఇక కేంద్ర, ప్రభుత్వ ఐటి చట్టం-2000 ప్రకారం ఏడాది కితం నుండి ఆస్తుల క్రయ, విక్రయాల డాక్యుమెంట్లుకు ఎలక్ట్రానిక్ సిగ్నేచర్ అమలు పర్చే అవకాశం ఉంది. దీనివలన అమ్మేవారి సంతకాన్ని బయెమెట్రిక్ అథంటికేషన్స్ అమలు పర్చే అవకాశం ఉంది. అందువలన అమ్మేవారి సంతకాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా రిజిస్ట్రార్ సంతకాన్ని ఎలక్ట్రానిక్ సంతకంతో రిజిస్ట్రేషన్ చేస్తారు. కొత్త విధానంలోను ఫిజికల్ డాకు ్యమెంట్లు ఇవ్వరనేది నిజం కాదు, డాక్యుమెంటేషన్ ఉంటుంది. విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కచ్చితంగా డాక్యుమెంట్లు ఉంటాయనేది ప్రజలకు తెలియాలన్నారు. పాత, కొత్త విధానంల్లోను రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగిస్తామని ప్రజలకు తెలపాలని, పక్క పత్రాలు ఇస్తామని వివరించాలన్నారు. కొత్త సాఫ్ట్ వేర్(కార్డు ప్రైమ్) వాలాను అందుబాటులోకి తీసుకుని వచ్చిన తరువాత ఆ దిశలోనే నిర్దేశిత కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు జరుగు తున్నాయి. ఆరంభంలో కొన్ని చోట్ల కొత్తసాఫ్ట్‌వేర్(కార్డు ప్రైమ్) వాలా మొరాయించి రిజి స్ట్రేషనుల్లో కొంత ఆలస్యం జరిగినా ప్రస్తుతం మంచి ఫలితాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. గ్రామసచి వాలయాల్లో ఏర్పాటు చేస్తున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఏయే సేవలు అందుబాటులో ఉంటాయన్న దానిపై పోస్టర్ల రూపంలో డిస్‌ప్లే చేయాలని సీఎం జగన్ అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్ధమయ్యేలా పోస్టర్ల రూపంలో ప్రదర్శించాలన్నారు. అప్పుడే ప్రజలు ముందుకు వస్తారన్నారు. పలు గ్రామ/వార్డు సచివాలయాల్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్లు విజయవంతంగా జరుగు తున్నాయని తెలిపారు. ఈ కార్యాలయాల్లో అవినీతి లేకుండా చర్యలుండాలన్నారు. ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు. అవినీతి నిరోధకశాఖ ఈ వ్యవస్థలపై దృష్టి పెట్టాలనా న్నరు. రిజిస్ట్రేషన్ వ్యవస్థను నేరుగా గ్రామ సచివాలయాలకు తీసుకుని వస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామ, సచివాలయాల్లో ఈ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ఇంటిలో నుంచే రిజిస్ట్రేషన్ చేయించుకునేలా సాంకేతికతను తీసుకుని వస్తున్నామన్నారు. ఇన్ని సౌలభ్యాలు ప్రజలకు అందుబాటులో తీసుకుని వస్తుంటే దానిపై తప్పుడు కథనాలు, వక్రీకరణలు చేస్తున్నారన్నారు. భూవివాదాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి మండలాల స్థాయిలో మొబైల్ కోర్టులు కుడా నడిచేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్షణ పథకం సమగ్ర సర్వేలో ప్రగతిని గమనించినప్పుడు 13,460 గ్రామాలకుగాను, 12,836 గ్రామాల్లో అంటే 95శాతం గ్రామాల్లో డ్రోన్ల ప్లైయింగ్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పని అక్టోబరు 15నాటికి పూర్తి చేస్తామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఫేజ్-2లో భాగంగా అక్టోబరు15 నాటికి సర్వే పూర్తయిన గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిస్థాయిలో జరగాలన్నారు. 91.93శాతం ఆస్తుల వేరిఫికేషన్ మున్సిపాలిటీల స్థాయిలో పూర్తయినఅంశాన్ని ఇటీవలి సమావేశాల్లో సీఎం కీలకంగా ఆదేశించారు. రిజిస్ట్రేషన్ మార్పులు ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా ఉండాలన్నదే సీఎం జగన్ ఆదేశం. రంగంపై ఆదాయవృద్ధి ఉండాలని, అవినీతికి ఆస్కారం ఉండకూడదని, పూర్తిపారదర్శకంగా ఉండాలని సీఎం జగన్ కోరుతున్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో మహార్షిదయానంద్ సరస్వతి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్, తదితరులు

# ఇండియా.. భారత్?

≫ ఎత్తుగడలు వేస్తోందని కాంగ్రెస్‌నాయకులు జైరామ్‌రమేష్ పేర్కొన్నారు. అయితేకేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్ జి20 విందు ఆహ్వానాన్ని సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టుచేస్తూ విదేశాంగశాఖ ఆధ్వర్యంలో పంపించిన ఆహ్వానాన్ని సమర్థించారు. భారత్ అని ఆహ్వానాలు వచ్చిన వార్తలు నిజమేనని రాష్ట్రపతిభవన్ జి20 ఆహ్వానం పంపించిందని, ఈనెల 9వ తేదీ ఇచ్చే విందు కోసం పంపించిన ఆహ్వానంలో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉందని, ఆమె హోదా భారత్ అధ్యక్షురాలనే కదా అని సమర్థించారు. దీనిపై కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ఇకపై ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అనే మనం గుర్తుంచుకోవాలని ఛలోక్తివిసిరారు. చరిత్రను వక్రీకరిస్తోందని, ప్రధానిమోడీ దేశాన్ని విభజించి పాలించే కుట్రలుచేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 9,10 తేదీల్లో భారత్ అధ్యక్షతన జి20 సదస్సు జరగనున్న సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా దేశాధినేతలు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. అమెరికా అద్యక్షుడు జోబైడెన్ సైతం వస్తున్నట్లు ఖరారుచేసారు. అధికారపక్షం తరపున ఇప్పటికే భారత ప్రజాతంత్ర కూటమి (ఎన్డీయే) కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీనికితోడు ఒక్కసారిగా 28 విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఇండియన్‌నేషనల్‌డెమొక్రాటిక్ ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా)గా ఏర్పడినప్పటినుంచి అధికార బిజెపినుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. దీనిపై సుప్రీంకోర్టులో కూడా పిటిషన్లు దాఖలుచేసారు. అప్పటినుంచి ఇండియాపేరును భారత్‌గా మార్చాలన్న డిమాండ్ కూడా వచ్చింది. ఈనెల 17వ తేదీ నుంచి ఐదురోజులపాటు జరిగే ప్రత్యేక సమావేశాల్లోనే ఈ పేరు మార్పు అంశం కూడా ప్రతిపాదిస్తారన్న అంచనాలున్నాయి. అదే జరిగితే ఇకపై ఇండియాకు బదులుగా భారత్ అన్న పదం వాడుకలోకి వస్తుంది. **ఇండియాకూటమి అంటేనే ఎన్డీయేకు దడ:** పేరుమార్పు అంశం ఇపుడు ఇండియా కూటమికి ప్రధాన అస్త్రంగా లభించింది. బిజెపి ప్రభుత్వానికి ఇండియా కూటమి అంటేనే వణుకు పుడుతోందని, దేశంలో ఉన్న ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి సమస్యలనుంచి పక్కదారి పట్టించేందుకే ఇలాంటి జిమ్మిక్కుల అన్నారు.

**ఒకే దేశం రెండుపేర్లు?:** ప్రపంచంలో ఎన్ని దేశాలకు రెండుపేర్లు ఉన్నాయి. రాజ్యాంగపరంగా పొందుపరిచింది ఒకపేరు మరోపేరు ఇంగ్లీషులో తర్జుమా చేసింది మాత్రమేనని ఎవరైతే రాజ్యాంగంలో ఉన్న పదాన్ని ఉచ్ఛరించేందుకు కష్టంగా ఉంటుందో వారికోసమే ఇండియా అని వచ్చిందని, ఆంగ్లం, లేదా ఇతర ఏ యూరోపియన్‌భాషల్లో మాట్లాడేటపుడు తూర్పుదేశాల పేర్లు పలకడం ఇప్పటికీ కష్టంగానే ఉంటుందని, గతంలో ఎవరికి అనుకూలంగావారు పేర్లు మార్చుకున్నారని, మనం వాటిని గుడ్డిగా అంగీకరించామని కాంగ్రెస్ విమర్శించింది.

# రాజ్యాంగంలో రెండు పేర్లున్నాయి!

≫ పాల్గొనే అతిథులు, ఇతరప్రముఖులకు ద్రౌపది ముర్ము ఏర్పాటుచేసే ప్రత్యేక విందు ఆహ్వానం కేంద్ర బిందువుగా మారింది. ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు బదులు ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడంపై రాజకీయ పార్టీలు, నాయకులు మిశ్రమంగా స్పందిస్తున్నారు. రాజ్యాంగంలో ఏపేరు అధికారికంగా ఉందన్న వాదనలు తెలుతున్నాయి. ఇండియా, ఇది భారత్; రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగంలోని ఒకటవ అధికరణం స్పష్టంగా చెపుతోంది. దీనిప్రకారం మనదేశంపేరు ఇండియా లేదా భారత్ రెండింటిలో ఏదైనా పిలుచుకోవచ్చు. అనధికారికంగా ఏపేరునయినా వాడుకోవచ్చు. రాష్ట్రపతి ఇచ్చిన ఆహ్వాన లేఖలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడంతో ఇండియా పేరును భారత్‌గా మారుస్తారా అనేప్రశ్నలు వస్తున్నాయి. గతంలో భారత్‌గా పేరుమార్చాలన్న పిటిషన్లు దాఖలయినా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:05/09/23

**DAY - SINGAM SERIES Dr No:203**
1st Prize Rs.100000/- 865251
2nd Prize Rs.7000/- 22397
3rd Prize Rs.3500/-
04200 37178 38118 42110 49760
51389 75000 82115 93365 97814
4th Prize Rs.200/-
0011 2095 2832 5019 5254 6341 7604
8912 9510 9667
5th Prize Rs.100/-
2033 3402 4080 7041 7820 8153 8741
8803 9046 9359
6th Prize Rs.50/-
0155 1694 3414 5045 6878 8178 9698
0292 1753 3555 5212 6976 8525 9712
0366 1984 3610 5288 7002 8690 9737
0378 2142 3613 5259 7017 8716 9740
0412 2159 3633 5802 7292 8725 9770
0684 2282 3905 5810 7428 8938 9772
0913 2480 3927 6028 7438 9007 9803
0941 2615 4038 6030 7548 9132 9915
1073 2819 4063 6075 7636 9277 9938
1094 2861 4431 6286 7793 9337 9990
1346 2908 4648 6538 7883 9377
1447 3060 4684 6600 8056 9425
1496 3107 4876 6694 8119 9518
1530 3206 4949 6725 8128 9581
1575 3397 4986 6805 8133 9676

**DAY - KUIL SERIES Dr No:203**
1st Prize Rs.100000/- 393476
2nd Prize Rs.7000/- 51947
3rd Prize Rs.3500/-
00542 04451 20306 20444 28237
33856 34211 49614 50953 78770
4th Prize Rs.200/-
2788 2844 2892 3499 5705 5842 6216
8473 8741 9719
5th Prize Rs.100/-
0343 2451 5141 6316 6601 6939 8757
9679 9854 9856
6th Prize Rs.50/-
0040 2164 3914 4957 6426 7706 8781
0464 2234 3938 5039 6509 7723 8839
0486 2345 3956 5169 6736 7770 8871
0564 2443 4037 5259 6846 7776 9071
0878 2656 4097 5360 6953 7906 9135
0961 2856 4205 5418 7055 7930 9232
1077 2869 4301 5585 7149 8094 9377
1256 2912 4458 5772 7224 8127 9427
1363 2946 4459 5780 7228 8352 9527
1464 3246 4498 5902 7455 8429 9689
1650 3311 4535 5973 7486 8474
1757 3575 4646 6213 7661 8494
1790 3639 4737 6224 7662 8575
2004 3696 4760 6233 7690 8679
2095 3846 4877 6292 7695 8735

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:05/09/23

**DAY - ROSA SERIES Dr No:203**
1st Prize Rs.100000/- 492790
2nd Prize Rs.7000/- 08336
3rd Prize Rs.3500/-
25959 29386 36534 41213 50979
59433 61752 86215 91190 97678
4th Prize Rs.200/-
0595 3738 4533 4834 7190 7298 7320
7517 7963 9787
5th Prize Rs.100/-
0860 3317 3890 4980 5021 5048 6566
7874 7916 9875
6th Prize Rs.50/-
0108 1670 3091 4777 6470 7492 8922
0138 1811 3155 4809 6481 7524 9198
0344 1879 3169 4842 6517 7618 9255
0354 1888 3217 4859 6573 7684 9294
0531 1897 3272 4863 6585 7786 9334
0588 2069 3456 5133 6758 7806 9427
0629 1949 3273 5163 6647 7947 9438
0683 2209 3320 5716 6767 8042 9549
0696 2383 3425 5913 6806 8097 9652
1143 2405 3460 5933 6815 8246 9814
1262 2447 3572 5958 7051 8287 9932
1287 2634 3586 5976 7116 8304
1365 2798 4098 6276 7139 8324
1459 3017 4163 6281 7140 8507
1552 3037 4317 6298 7429 8772
1569 3090 4637 6300 7458 8840

**DAY - DEAR SERIES Dr No:203**
1st Prize Rs.100000/- 286538
2nd Prize Rs.7000/- 17911
3rd Prize Rs.3500/-
07315 14696 16227 31074 52338
54422 56850 68313 70713 87710
4th Prize Rs.200/-
0782 0804 1670 2461 2473 2993 3892
6091 6733 7747
5th Prize Rs.100/-
0115 1281 1825 3875 4976 8049 8688
9162 9490 9954
6th Prize Rs.50/-
0048 1455 2535 4345 5335 6459 8876
0171 1531 2563 4421 5414 6795 9179
0282 1539 2734 4452 5541 6982 9282
0294 1730 2749 4621 5612 7037 9348
0588 1849 2836 4677 5648 7076 9427
0633 1986 2890 4715 5763 7180 9524
0741 2069 3474 4722 5862 7504 9534
0780 2109 3612 4833 5955 7508 9659
0809 2116 3729 4873 5973 7848 9726
0844 2127 3765 4921 6044 7883 9876
1026 2333 3780 4969 6105 8064
1178 2354 3831 5020 6109 8104
1232 2395 4035 5034 6110 8682
1378 2427 4224 5215 6131 8699
1412 2431 4248 5250 6183 8769

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:05/09/23

**DAY - THANGAM SERIES Dr No:203**
1st Prize Rs.100000/- 165900
2nd Prize Rs.7000/- 79460
3rd Prize Rs.3500/-
07486 09312 22999 31368 33713
41536 43066 48826 58342 90161
4th Prize Rs.200/-
2267 3359 4350 4641 4785 5068 5626
7295 9506 9589
5th Prize Rs.100/-
0244 1225 2103 2570 7461 7547 8981
9608 9718 9816
6th Prize Rs.50/-
0002 1140 2300 3273 5358 7820 9002
0181 1198 2467 3457 5499 7940 9021
0219 1297 2638 3526 5691 8050 9028
0295 1312 2727 3583 5764 8179 9380
0341 1352 2741 3695 5831 8272 9562
0359 1579 2798 3704 6011 8300 9572
0412 1592 2805 3871 6100 8308 9645
0456 1804 2827 3993 6140 8643 9699
0528 1831 2914 3994 6390 8687 9761
0546 1853 3013 4068 6776 8739 9785
0644 1914 3045 4190 6811 8770
0671 1961 3064 4407 6934 8835
0711 2119 3094 4416 7007 8895
0735 2145 3103 4979 7038 8897
0774 2235 3258 5143 7371 8962

**DAY - VAIRAM SERIES Dr No:62**
1st Prize Rs.50000/- 831184
2nd Prize Rs.7000/- 49705
3rd Prize Rs.3500/-
01163 04461 16436 20793 48781
51728 61002 61426 80241 88316
4th Prize Rs.200/-
0428 0880 2001 2127 5461 7914 8565
8656 8824 9513
5th Prize Rs.100/-
0774 2596 2714 3012 3699 3845 4064
6224 6268 7729
6th Prize Rs.50/-
0013 0831 2730 3833 5579 7137 8671
0032 1277 2774 3937 5749 7171 8695
0077 1380 2778 3981 5759 7184 9095
0301 1563 2825 4012 5929 7187 9379
0336 1639 2953 4041 6070 7213 9386
0435 1788 2957 4192 6079 7256 9478
0460 1875 3027 4364 6080 7539 9503
0487 1926 3053 4455 6103 7696 9569
0583 1975 3097 4830 6104 7733 9766
0593 2170 3289 5043 6200 8197 9880
0596 2172 3303 5145 6497 8271
0615 2215 3368 5289 6552 8543
0722 2471 3543 5302 6623 8554
0723 2506 3606 5441 6980 8572
0784 2547 3670 5444 7102 8626

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:05/09/23

**DAY - NALLANERAM SERIES Dr No:203**
1st Prize Rs.50000/- 479328
2nd Prize Rs.7000/- 56109
3rd Prize Rs.3500/-
01636 05108 06609 09103 09205
12681 18567 19989 85691 90872
4th Prize Rs.200/-
1388 1552 1830 3046 4455 6523 8662
8704 9188 9846
5th Prize Rs.100/-
0454 1125 1403 5435 5804 5960 7463
7514 8641 8718
6th Prize Rs.50/-
0111 1808 3330 4620 6081 7841 9092
0177 1899 3376 4667 6198 7917 9117
0325 1995 3418 4704 6276 7953 9125
0423 2225 3461 5109 6456 8003 9199
0633 2300 3479 5410 6532 8405 9346
0763 2610 3661 5488 6615 8499 9403
0782 2625 3719 5610 6868 8605 9409
0828 2630 3908 5640 6892 8611 9810
1280 2727 3921 5733 7102 8721 9827
1297 2762 3925 5734 7257 8729 9908
1647 2783 4154 5876 7555 8876
1743 2824 4235 5884 7673 8944
1752 3043 4445 5890 7755 8955
1763 3119 4569 5930 7818 8969
1798 3242 4610 5987 7821 8972

**DAY - MANI SERIES Dr No:62**
1st Prize Rs.50000/- 697514
2nd Prize Rs.7000/- 56129
3rd Prize Rs.3500/-
03134 19626 25510 25868 33172
38256 40308 50078 59332 78677
4th Prize Rs.200/-
1401 2535 3219 3528 3629 4496 5235
7302 8102 8813
5th Prize Rs.100/-
0744 2122 2583 2657 4125 4677 5712
7877 9178 9282
6th Prize Rs.50/-
0135 1254 3111 4138 6115 7799 8942
0175 1405 3188 4248 6119 7822 9172
0218 1506 3264 4283 6313 7910 9398
0292 1558 3278 4382 6396 8249 9632
0338 1622 3295 4572 6466 8312 9775
0430 1671 3304 4684 6516 8325 9787
0592 1803 3347 4688 6594 8341 9857
0612 1874 3407 4761 6969 8368 9866
0652 2046 3502 4889 7015 8511 9868
0863 2408 3620 4982 7094 8564 9892
0867 2463 3633 5287 7225 8742
0978 2532 3728 5469 7481 8746
1145 2542 3750 5488 7568 8770
1207 2546 3810 5828 7650 8773
1224 2789 3850 6045 7657 8798

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:05/09/23

**DAY - KUMARAN SERIES Dr No:203**
1st Prize Rs.50000/- 756930
2nd Prize Rs.7000/- 38124
3rd Prize Rs.3500/-
05644 21883 24912 40244 44548
56555 60644 76216 81460 90162
4th Prize Rs.200/-
0030 2338 3926 5468 5984 6696 7379
8999 9753 9927
5th Prize Rs.100/-
0539 0848 1829 3557 4030 4888 6548
8904 9486 9496
6th Prize Rs.50/-
0020 1708 3215 5244 6732 8160 9426
0129 1869 3440 5421 6735 8177 9516
0196 1945 3610 5799 6743 8251 9582
0305 2239 3769 5826 6932 8335 9649
0320 2392 3773 5903 6978 8418 9697
0499 2416 4268 5944 7016 8547 9732
0651 2613 4279 6038 7269 8679 9806
0834 2637 4431 6043 7449 8888 9869
0838 2647 4455 6049 7497 8928 9892
0959 2671 4617 6142 7525 8993 9899
1229 2821 4715 6338 7705 9041
1279 2845 4783 6359 7876 9134
1293 2882 4810 6406 7974 9215
1476 2939 4820 6429 7995 9312
1612 3072 4905 6477 8038 9325

**DAY - VISHNU SERIES Dr No:203**
1st Prize Rs.50000/- 762215
2nd Prize Rs.7000/- 46612
3rd Prize Rs.3500/-
00345 18706 46078 57454 65762
76215 79653 85467 88777 96072
4th Prize Rs.200/-
1735 4166 4315 8013 8347 8490 8588
8827 9760 9874
5th Prize Rs.100/-
0026 0819 1235 2412 2701 4227 7058
7471 8389 9213
6th Prize Rs.50/-
0087 2484 3574 5302 6696 7970 9307
0263 2527 3846 5383 6724 8049 9381
0779 2598 3858 5396 6798 8116 9384
0880 2613 3862 5428 6843 8164 9436
1280 2733 3872 5487 6858 8307 9489
1645 2900 4209 5626 6863 8314 9504
1685 2992 4282 5646 6880 8352 9533
1781 3105 4325 5681 6947 8471 9657
1817 3155 4446 5689 6977 8568 9845
2069 3192 4463 5766 7119 8870 9927
2117 3216 4667 5783 7125 8915
2231 3235 4708 6022 7161 8922
2265 3424 4816 6362 7280 9022
2276 3494 4904 6380 7546 9215
2369 3562 5174 6489 7691 9235

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:05/09/23

**SWARNALAXMI SERIES Dr No:203**
1st Prize Rs.50000/- 532645
2nd Prize Rs.7000/- 65222
3rd Prize Rs.3500/-
19116 21217 32304 43535 54443
65850 65962 76745 87668 98308
4th Prize Rs.200/-
0168 0843 1455 4231 5007 5053 5203
5555 7710 8444
5th Prize Rs.100/-
2053 2958 3234 4619 7187 7834 7938
8963 9655 9886
6th Prize Rs.50/-
0010 1440 3243 4517 6237 7462 8998
0049 1445 3475 4563 6470 7549 9057
0083 1542 3564 4584 6525 7794 9083
0153 1703 3600 4789 6737 7802 9155
0388 1729 3610 4820 6799 7861 9188
0552 1875 3670 4869 6813 7943 9490
0688 1879 3737 4948 6912 8002 9634
0875 1983 3833 5080 6929 8124 9709
0932 2152 3902 5234 6944 8223 9769
1029 2310 3954 5940 7025 8342 9979
1104 2331 3960 6034 7152 8430
1139 2459 4096 6085 7159 8445
1222 2682 4194 6093 7301 8601
1378 3094 4379 6106 7366 8778
1380 3216 4458 6186 7379 8997

**DAY - LION SERIES Dr No:62**
1st Prize Rs.50000/- 929127
2nd Prize Rs.7000/- 86915
3rd Prize Rs.3500/-
18465 29576 31363 31742 42507
53450 64528 75331 86104 97304
4th Prize Rs.200/-
0244 0401 0677 0947 0988 1664 3112
4139 8259 9907
5th Prize Rs.100/-
1004 1474 1838 2066 2307 2535 6207
9156 9620 9992
6th Prize Rs.50/-
0133 1530 2686 4552 6058 8009 9020
0324 1656 2819 4577 6171 8129 9175
0352 1800 2837 4603 6229 8261 9179
0390 2143 2904 4690 6235 8276 9182
0416 2166 3016 4782 6496 8324 9347
0623 2219 3155 4912 6591 8363 9362
0816 2227 3255 4928 7020 8503 9631
0974 2299 3393 4933 7082 8532 9669
0980 2312 3550 5152 7562 8794 9904
1000 2549 3755 5421 7631 8873 9945
1062 2575 3773 5497 7741 8909
1399 2598 4254 5594 7757 8913
1443 2618 4306 5838 7836 8936
1445 2625 4405 5922 7916 8962
1464 2661 4546 5958 7982 8994

# హైందవ భక్తి వ్యాప్తికి 'గోవిందకోటి'

≫ యలు వ్యయంతో 20వేలమంది భక్తులకు వసతి కోసం అచ్యుతం, శ్రీపాదం వసతి సముదాయాలను నిర్మిస్తామన్నారు. ముంబైలోని బాంద్రాలో మరో వేంకటేశ్వరస్వామి ఆలయనిర్మాణాన్ని 1.65కోట్ల రూపాయలతో, 5.35కోట్లరూపాయలతో సమాచార కేంద్రాన్ని నిర్మిస్తామన్నారు. టిటిడి పోటులో 413మంది భర్తీకి ప్రభుత్వానికి అనుమతికోసం ప్రతిపాద నలు పంపామన్నారు. టిటిడి ఆధ్వర్యంలోని కీసరగుట్ట, కోటప్పకొండ, తెలంగాణాలోని వేదపాఠశాలల్లో 47మంది అధ్యాపక పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకు న్నారు. తిరుపతిలో పద్మావతిచిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యసేవలకు 8మంది డ్యూటీడాక్టర్లు, 15మంది పరిపాలన సిబ్బంది, 7మంది పారా మెడికల్ సిబ్బంది, 241మంది లక్ష్మీశ్రీనివాస మ్యాన్‌పవర్ సొసైటీకింద మొత్తం 300మందిని నియమించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు.

**ఉదయనిధిస్టాలిన్ వ్యాఖ్యలు ఖండన:** సనాతనధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. టిటిడి ఛైర్మన్‌గా, ఒనేతగా ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు సమాజంలో అలజడి సృష్టించడానికి తప్ప దేనికీ పనికిరావన్నారు. సనాతన ధర్మం మతంకాదని, అది ఒక జీవనయానమని ఆయన చెప్పారు. ఈ విషయం తెలియక సనాతన ధర్మానికి కులా లను ఆపాదించి విమర్శలు చేయడం వల్ల సమాజంలో అలజడి రేగే ప్రమాదం ఉందని, ఇది విమర్శకులకు కూడా మంచిదికాదని కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. ఈ తొలి సమా వేశంలో టిటిడి బోర్డు సభ్యులు శిద్దా వీరవెంకట సుదీర్‌కుమార్, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వై.సీతారామిరెడ్డి, బాలసుబ్రమణియన్ పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్, వెంకటసుబ్బారెడ్డి, దేవాదాయశాఖ ప్రత్యేక కార్యదర్శి, ఎక్స్ అఫిషియో సభ్యుడు కరికాలవలవన్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులా?

≫ పెట్టి రైతాంగం నడ్డివిరిచారని విమర్శించారు. అధికారంలోకి రాగానే మహిళలకు 3 సిలెండర్లతోపాటు అదనంగా మరో సిలెండర్‌ను ఉచితంగా ఇస్తామన్నారు. రైతులకు పంట ఖర్చులకు కింద 20వేల రూపాయలు, కౌలు రైతులకు కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. 90శాతం రాయితీతో మై క్రో ఇరిగేషన్ కింద డ్రిప్ పరికరాలు అందిస్తామని, అనంతపురం జిల్లాలో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని, అవసరమైతే గోదావరి నీరు కూడా ఈ ప్రాంతానికి తెప్పించి పంట పొలాలను సస్యశామలం చేస్తామన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఆంక్షలు లేకుండా విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి 15వేల రూపాయలు అందిస్తానని, 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్న చంద్రబాబు బీటీపీ ప్రాజెక్టుకు 972 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే ఆ పనులను పట్టించుకోకుండా రాయదుర్గంకు విచ్చేసిన సీయం జగన్ 6 వారాల్లో బీటీపీ పనులు పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి ఇప్పటివరకు పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆనాడు సత్యసాయిబాబా తాగునీటి పథకం అందిస్తే ఎల్ అండ్ టీ కంపెనీకు అప్పగించి స్కీమ్ సవ్యంగా నడిచేలా చూసామని నేడు ఆ పథకాన్ని కూడా నడిపించలేకపోయారని విమర్శించారు. అవసరమైతే రాయదుర్గాన్ని వర్క్‌స్టేషన్ కింద పెట్టి అభివృద్ధి పరుస్తామన్నారు. జమిలి అంటున్నారని ముందస్తుగా ఎన్నికలు వస్తే సైకో పీడ రాష్ట్రానికి తొలగిపోతుందన్నారు. ఈ జిల్లాలో బీసీలు ఎక్కువగా ఉన్నారని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అండగా నిలిచి సంపదను సృష్టించే విధంగా 4 ప్రత్యేక పాలసీలు తెస్తామన్నారు. ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ 4 పాసీలు తీసుకువస్తామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీకు గతంలో అఖండ మెజార్టీ ఇచ్చారని రాయదుర్గంకు వచ్చిన జనంను చూస్తుంటే తెలుగుదేశం పార్టీకు అఖండ మెజార్టీ రావడం ఖాయమని ఆయన విశ్వాసంవ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని తనను, తెలుగుదేశం పార్టీను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుతమ్ముళ్ళు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 'ప్రత్యేక పార్లమెంటు'పై కాంగ్రెస్ వ్యూహం

≫ టించాలని నిర్ణయించారు. అలాగే ఈ సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లుపైనా చర్చకు పట్టుబట్టాలని సమావేశంలో నాయకులు ప్రతిపాదించారు. అయితే సీనియర్ నాయకులు మాత్రం సమావేశంలో లేవనెత్తిన అంశాలపై ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదు సరికదా పెదవి విప్పలేదని తెలిసింది. ఈనెల 18 నుంచి 22వరకూ కేంద్రం ఐదురోజులపాటు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇండియా పేరును మార్చడంపై సీనియర్లుమౌనంగా ఉన్నట్లు సమాచారం. రాజ్యాంగంలో ఇండియా, భారత్ రెండింటిని పొందుపరిచినందున విమర్శలు లేవనెత్తితే పార్టీకి భంగపాటు ఎదురవుతుందని కూడా కొందరుసూచించినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలోనే ఐదురోజుల సమావేశాల్లో అనుసరించాల్సి న వ్యూహంపై సోనియా అధ్యక్షతన పార్టీ సమావేశంలో సుదీర్ఘచర్చలు జరిపారు. ఆ తర్వాత ఇండియా కూటమి నాయకులు కూడా మల్లిఖార్జున్ ఖర్గే అధ్యక్షతన సమావేశం అయ్యారు. జి20 ప్రతినిధులకు బుక్‌లెట్‌రూపంలో అందించిన పుస్తకంలో కూడా భారత్ అన్న పదం ఉంది. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి వంటిది అన్న సూక్తిని కూడా పొందుపరిచారు. భారత్ అనేది దేశానికి అధికారిక పేరు అని రాజ్యాంగంలోనే ఉందని, 1946నుంచి 48 వరకూ జరిగిన చర్చల్లోకూడా భారత్ పేరును ఖరారుచేసిన అంశాన్ని కొందరుసీనియర్లుప్రస్తావించారు. అయితే అనేకమంది బిజెపినేతలు, మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్, అమితాబ్‌బచ్చన్ వంటి వారుకూడా భారత్ పదాన్ని సోషల్‌మీడియాలో మద్దతిస్తూ ప్రస్తావించారు. ఈవివాదానికి మూలం ఈ వారంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌మోహన్‌భగవత్ చేసిన ప్రసంగం కీలకంగా మారింది. ఇకపై ఇండియాను భారత్‌గా పిలుచుకోవాలనిఆయన పిలుపునిచ్చారు. ఇంగ్లీషు మాట్లాడేవారికోసం ఇండియా పదంవచ్చిందని, దేశం పేరు మాత్రం భారత్‌గానే ఉంటుందని, ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా భారత్ అనే చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఇపుడు తాజాగా రాష్ట్రపతి ముర్ము ఇచ్చిన విందు ఆహ్వానాలు ఈ రాజకీయ దుమారానికి మళ్లీ తెరలేపాయి.

## వారం - వర్జ్యం

**6-9-2023 బుధవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
సప్తమి రా.07-34; కృత్తిక మ.02-17
వర్జ్యం లేదు
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్మహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. సామాన్య ధన లాభం పొందుతారు.

**వృషభం:** వృద్ధులను దర్శిస్తారు. శుభ కార్యాలకు అనుకూలం.

**మిథునం:** స్త్రీలకు సమస్యలు. వృథా ఖర్చులు ఉంటాయి. ఓర్పు అవసరం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అనుకూలం. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారం. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కన్య:** కుటుంబ సమస్యలు అధికం. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**తుల:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక శ్రమ అధికం. మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళన చెందుతారు. సంయమనం పాటించండి.

**ధనస్సు:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** వాహన యోగం. కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుంది.

**కుంభం:** గృహ సౌఖ్యం. క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ధన ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 35మంది డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

## సింహాచలం ఇఒగా ఎన్.శ్రీనివాసమూర్తి , శ్రీశైల దేవస్థానం ఇఒగా డి.పెద్దిరాజు

**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం 35 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేసింది.ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్‌రెడ్డి మంగళవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేసారు.ఈ బదిలీ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయి, విజయనగరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు శ్రీకాకుళం డిఆర్‌వోగా బదిలీ అయ్యారు. అక్కడ డిఆర్‌వోగా ఉన్న ఎం.రాజేశ్వరిని సాధారణ పాలనా వ్యవహారాల విభాగంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు.విశాఖ ఏపీఐఐసీ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్‌డి అనితను విజయనగరం డీఆర్వోగాను, ఎన్టీఆర్ జిల్లా డీఆర్వో మోహన్‌కుమార్‌ను విశాఖపట్టణం డీఆర్వోగాను నియమించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్.శ్రీనివాస మూర్తిని బదిలీ చేసారు. కృష్ణా జిల్లా డీఆర్వో ఎం,వెంకటేశ్వర్లును ఏలూరు డీఆర్వోగా బదిలీ చేసారు. అక్కడి డీఆరోగా ఉన్న ఎవిఎస్ఎన్ మూర్తి బదిలీ అయ్యారు. కృష్ణాజిల్లా ఎఫ్ఎస్‌వో జింకా ఉదయ భాస్కర్ పశ్చిమగోదావరి డీఆర్వోగా బదిలీ చేసారు. అక్కడి డీఆర్వో కె.కృష్ణవేణి బదిలీ అయ్యారు,ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ సభ్యకార్యదర్శి ఎం,శ్రీనివాస్‌ను ఎన్టీఆర్ జిల్లా డీఆర్వోగా బదిలీ చేసారు. అనకాపల్లిలో డిఆర్‌ఓగా ఉన్న పి వెంకటరమణను కృష్ణాజిల్లా డిఆర్‌ఓగా బాపట్ల జిల్లా డీఆర్వోగా ఉన్న కె.లక్ష్మీ శివ జ్యోతి నెల్లూరు జిల్లా డీఆర్వోగా నియమితులయ్యారు. అక్కడి డీఆర్వో సి.వెంకటనారాయణమ్మ బదిలీ అయ్యారు. చిత్తూరు డీఆర్వో ఎన్.రాజశేఖర్ అనంతపురం డీఆర్వోగా నియమితులయ్యారు. అక్కడి డీఆర్వో బి.గాయత్రీదేవి బదిలీ అయ్యారు. ఏలూరు ఆర్డీవో పెంచల కిశోర్ తిరుపతిలో ఖాళీగా ఉన్న డీఆర్వో పోస్టులో నియమితులయ్యారు. నెల్లూరు జిల్లా రామాయపట్నం డీడీఎల్ ఎల్‌పిగా పనిచేస్తున్న టి.పద్మావతిని చిత్తూరు డీఆర్వో గా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డిప్యూటీ కలెక్టర్ బి,దయానిధిని అనకాపల్లి జిల్లా డీఆర్వోగా నియమించారు. అనంతపురం 'హెచ్ఎన్ఎస్ఎస్' డిప్యూటీ కలెక్టర్ కె,మధుసూదనరావు కర్నూలు జిల్లా డీఆర్వోగా నియమితులయ్యారు. అక్కడి డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు బదిలీ అయ్యారు. బాపట్ల డీఆర్వోగా ఎవిఎస్ఎన్ మూర్తి నియమితులయ్యారు. డిప్యూటీ కలెక్టరుగా ఉన్న ఎన్.శ్రీనివాసమూర్తిని రెవెన్యూ సర్వీసులు(ఎండోమెంట్స్)నుంచి బాధ్యతల నుంచి తప్పించి సింహాచలం వరహా లక్ష్మి నరసింహస్వామి కార్యనిర్వహణాధికారి(ఈవో)గా నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న విజయలక్ష్మి సంగాను ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా తాడేపల్లి సమగ్ర కమిషనర్ కార్యాలయంలో నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డిప్యూటీ కలెక్టర్ చిన్నఓబులేసును నెల్లూరు జిల్లా తెలుగుగంగ ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్‌గా నియమించారు. డిప్యూటీ కలెక్టర్ రోహిణిని స్త్రీ సంక్షేమశాఖ కర్నూల్ జాయింట్ డైరెక్టర్‌గా నియమించారు. నెల్లూరు జిల్లా ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం డీపీఎంగా డిప్యూటీ కలెక్టర్ దేవేందర్‌రెడ్డిని నియమించారు.పార్వతీపురం మన్యం జిల్లా సర్వే, ల్యాండ్ రికార్డుల అధికారిగా బి.పద్మావతిని నియమించారు. స్త్రీ సంక్షేమశాఖ గుంటూరు జాయింట్ డైరెక్టర్‌గా వి.శైలజను నియమించారు. జీఏ(వీఅండ్ఈ) ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌గా పి.సునీతారాణి నియమితులయ్యారు,ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ వీసీ అండ్ ఎండీగా డిప్యూటీ కలెక్టర్ జివి సుబ్బారెడ్డి నియమితులయ్యారు.డిప్యూటీ కలెక్టర్ కెయూస్సీ లక్ష్మి పశ్చిమగోదావరి జిల్లా గృహ నిర్మాణశాఖ మేనేజరుగా నియమితులయ్యారు. ఒంగోలు నుంచి ప్రత్యేక కలెక్టర్ పీఏగా ఉన్న పి.చెన్నయ్య తాడేపల్లిగూడెం ఆర్డీవోగా నియమితులయ్యారు. శ్రీశైలం భ్రమరాంబా మల్లిఖార్జునస్వామి వారి దేవస్థానం ఈవో ఎస్.లావణ్యను గుంటూర్ ఆర్డీఓగా నియమించారు. అక్కడిఅధికారి జే.రవీంద్రను బదిలీ చేసారు .బదిలీపై డిప్యూటీ కలెక్టర్ జె.రవీంద్రను అనంతపురం సివిల్‌సప్లయిస్ డీఎంగా నియమించారు. ముఖ్యమంత్రి కార్యదర్శి కార్యాలయం ఓఎస్‌డి ఖాజావలీ నరసాపురం ఎస్‌కెను ఏలూరు ఆర్డీవోగా బదిలీ చేసారు. కడప టీఆర్‌అండ్ బి.విభాగం డిప్యూటీ కలెక్టర్ డి.పెద్దిరాజును శ్రీశైలభ్రమరాంబ మల్లికార్జునస్వామివారి దేవస్థానం ఈవో నియమితులయ్యారు. విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ ఎస్టేట్ మేనేజర్‌గా టి.చంద్రశేఖరనాయుడు నియమితులయ్యారు. బదిలీ చేసిన డిప్యూటీ కలెక్టర్లు ఎస్వీ నాగేశ్వరరావు,కె.కృష్ణవేణి, సి.వెంకట నారాయణమ్మ, బి.గాయత్రి దేవి సాధారణ కార్యనిర్వాహణ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

## చంద్రబాబు అవినీతిపై వామపక్షాల మౌనమెందుకు: మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్



**విజయవాడ,సెప్టెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు స్పష్టమైన ఆధారాలతో అక్రమ ఆదాయంపై ఐటీ నోటీసులు జారీ చేస్తే వామపక్షాలు,ముఖ్యంగా సీపీఎం ఎందుకు స్పందించడంలేదని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు. నారాయణ,రామకృష్ణలు ఎందుకు మౌనంగా ఉన్నార్నారు.సీపీఐ పార్టీపై కన్నా చంద్రబాబుపై మోజు ఎక్కువ చూపే ఈ నేతలు ఎందుకు మాట్లాడరన్నారు. వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్రకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిల్ మాట్లాడుతూ అమరావతి పేరుతో చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్నారు. రూ.118కోట్లు ముడుపులు ఎందుకు లెక్కల్లో చూపలేదన్నారు.తన పీఏ ద్వారా చంద్రబాబు ముడుపు తీసుకున్నారు.ఐటీశాఖ ఇచ్చిన నోటీసులపై చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదన్నారు.తాను సత్యహరిశ్చంద్రుడినని చెప్పే బాబు ఇప్పుడు ఏం చెబుతారన్నారు.తరచు సీఎం జగన్ వద్దీ ఆస్తులతో ట్వీట్లు చేసే చంద్రబాబు దత్తపుత్రుడు ఎందుకు సైలెంట్ అయ్యారు.వామపక్షాలు ఏం చేస్తున్నాయి. సీపీఐ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదన్నారు.తప్పులు చేసిన చంద్రబాబుకు అనుకూలంగానే మాట్లాడే పవన్ ఎక్కడ ఉన్నాడు కూడా ఆయన అక్రమ ఆదాయ వ్యవహారాన్ని సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు.అమరావతి కుంభకోణం, అవినీతి, అక్రమాలను బీజేపీ నేత దగ్గుబాటి పురందేశ్వరి సమర్థిస్తున్నారా ? అందుకే ఆయనను కాపాడే ప్రయత్నం చేస్తున్నారా? అని ప్రశ్నించారు.వద్దు ప్రముఖులున్నా, బీజేపీ నాయకులను కలవడానికి చంద్రబాబు కారణం అమరావతి రాజధాని అవినీతి నుంచి తప్పించుకోవడానికేనా? ఐటీ నోటీసులకు చంద్రబాబు భయపడుతున్నారా! అని ప్రశ్నించారు. చంద్రబాబుకు,లోకేష్‌కు దుబాయ్‌లోను భారీగా ముడుపులు అందాయన్నారు.చంద్రబాబుకు వచ్చే ఎన్నికలో గట్టి గుణపాఠం చెబుతారన్నారు.

## ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు




**గన్నవరం(కృష్ణా), సెప్టెంబర్5, ప్రభాతవార్త :** ఎయిరిండియా విమానంలో బాంబు ఉందంటూ అగంతకుడు చేసిన ఫోన్‌కాల్ ప్రశాంతంగా ఉండే గన్నవరం విమానాశ్రయంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం సృష్టించింది. సోమవారం రాత్రి 9.30 గంటల సమయంలో గన్నవరం నుండి న్యూఢిల్లీ వెళ్ళాల్సిన ఎయిరిండియా విమానం బయలుదేరేందుకు సిద్ధం కాగా గుర్తుతెలియని అగంతకుడు విమానాశ్రయానికి ఫోన్ చేసి న్యూఢిల్లీ వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్న ఎయిరిండియా విమానంలో బాంబు ఉందని చెప్పాడు. వెంటనే అప్రమత్తమైన విమానాశ్రయ సిబ్బంది విమానాన్ని నిలిపివేసి పోలీసులకు బాంబ్ స్క్వాడ్‌కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన రంగంలోకి దిగిన బాంబ్‌స్క్వాడ్ విమానంలోని ప్రయాణికులను లాంజ్ రూంకు తరలించి విమానంలోని అణువణువునూ క్షుణ్ణంగా తనిఖీ చేసారు. విమానంలో అనుమానాస్పద, పేలే స్వభావం ఉన్న వస్తువులు ఏవి కనపడక పోవటంతో ఫేక్‌కాల్‌గా నిర్ధారించారు. విమానంలో బాంబు లేకపోవటంతో అటు ప్రయాణికులు, ఇటు విమానాశ్రయ సిబ్బంది పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం రాత్రి 12.05 గంటలకు 146 మంది ప్రయాణికులతో ఈవిమానం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్ళింది. బాంబు ఉందని ఫోన్‌చేసిన వ్యక్తిని తణుకు చెదిన ముప్పాళ్ళ రంగరామన్‌గా గుర్తించిన పోలీసులు అతనిని అదుపులోకి తీసుకుని విచారి స్తున్నారు. ఇతగాడు గతంలోనూ కొందరు విఐపిలకు ఫోన్‌లు చేసి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో అతని మానసిక పరిస్థితి సరిగా లేకపోవటంతో పోలీసులు మందలించి వదలివేసినట్లు సమాచారం.

## ప్రతి నిర్ణయం ధర్మరక్షణ కోసమే

### టిటిడి ప్రతిష్టను మరింత ఇనుమడింపజేద్దాం

### బోర్డు సభ్యులతో ఛైర్మన్ భూమన



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని క్షణకాలం దర్శించుకుంటేనే జీవితకాలం ఆనందం సొంతమవుతుందని, అలాంటిది బోర్డు సభ్యులుగా అవకాశం రావడం మహద్భాగ్యమని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని టిటిడి ప్రతిష్టను మరింత ఇనుమడింపజేయాలని అన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో 53వ నూతన టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యులుతో తొలిసమావేశానికి ముందు ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 17సంవత్సరాల క్రిందట టిటిడి బోర్డు ఛైర్మన్‌గా సేవలందించానని, అప్పట్లో చేసిన మంచి పనులకు గుర్తింపుగా మరోసారి అవకాశం వచ్చిందని భావిస్తున్నానని చెప్పారు. హైందవ ధర్మవ్యాప్తికి, సనాతన సంప్రదాయాలను కాపాడటానికి, సంస్కృతిని పరిరక్షించడానికి టిటిడి ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు, హైందవ ధర్మానికి నాయకత్వం వహించేలా టిటిడి పనిచేస్తోందన్నారు. ప్రతి నిర్ణయం ధర్మరక్షణ కోసమే తీసుకోవాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అప్పగించిన బాధ్యతలను చక్కగా నిర్వహించాలని కోరారు. చివరగా టిటిడికి సంబంధించిన గంట సమయం ఉన్న డాక్యుమెంటరీని బోర్డు సభ్యులకు ప్రదర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దేవాదాయశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కరికాలవలవన్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థులపట్ల నిర్లక్ష్యం తగదు

### సిఎం జగన్‌కు లోకేష్ లేఖ

**అమరావతి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉక్రెయిన్ నుంచి వచ్చిన తెలుగు విద్యార్థులపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి తగదంటూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం లేఖను పంపారు. ఉక్రెయిన్‌లోని తెలుగు వైద్య విద్యార్థులు అక్కడి యుద్ధ పరిస్థితులు కారణంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.యుద్ధం ఇంకా కొనసాగుతున్నందున తమ విద్యను కొనసాగించేందుకు చాలా మంది విద్యార్థులు భారత్ నుంచి ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లలేకపోతున్నారని తెలిపారు. ఫలితంగా ఈ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని అన్నారు. ఉక్రెయిన్‌కు తిరిగి వెళ్లలేక, మనదేశంలో తమ చదువులు కొనసాగించలేక విద్యార్థుల విలువైన కాలం వృధా అవుతోందని లేఖలో పేర్కొన్నారు. ఉక్రెయిన్ నుంచి తిరిగి వచ్చిన వైద్య విద్యార్థులకు వారి వైద్య విద్యను కొనసాగించటానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవవాలని, వారికి తగు అవకాశాలు కల్పించటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఉక్రెయిన్ నుంచి వచ్చిన విద్యార్థులకు సంబంధిత విద్యా సంస్థల నుంచి సర్టిఫికెట్లను తిరిగి ఇప్పించే చర్యలు తీసుకోవాలని లోకేష్ లేఖలో కోరారు.

## తమిళనాడు స్థానిక సలహామండలి ఛైర్మన్‌గా శేఖర్‌రెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తమిళనాడు, పాండిచ్చేరిలోని ఆలయాల స్థానిక సలహామండలి ఛైర్మన్‌గా ఏజె శేఖర్ రెడ్డి మరోసారి నియమితులయ్యారు. తిరుమలలో మంగళవారం ఉదయం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డిని టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి అభినందించారు.

## అన్నప్రసాదానికి రూ.20లక్షలు విరాళం

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి అన్నప్రసాదం ట్రస్టుకు బెంగుళూరుకు చెందిన దాత 20లక్షలు రూపాయలు చెక్కులను విరాళంగా అందించారు.మంగళవారం మధ్యాహ్నం అన్నమయ్యభవనంలో దాతలు శంకర నారాయణరెడ్డి, రవీంద్రారెడ్డి 20లక్షలు రూపాయలు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి అందించారు.

## చెంగల్వరాయునికి షోడశాభిషేకాలు:భక్తులతో కిటకిటలాడిన ఆలయం

### ఓ వైపు వర్షం మరో వైపు భక్తుల సందడి

### కేంద్ర మంత్రి పూజలు: రాష్ట్ర మాజీ మంత్రి దర్శనం



రాహుకేతుపూజలు చేయించుకుంటున్న కేంద్రమంత్రి బిఎల్‌వర్మ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం స్కంద షష్టి,కృత్తిక కావటంతో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు కిట కిటలాడాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో కేంద్ర సహాకార శాఖ మంత్రి బిఎల్‌వర్మ కుటుంబసభ్యులతో హాజరై ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.అలాగే రాష్ట్ర మాజీ మంత్రి గుడివాడ శాసనసభ్యుడు కొడాలి నాని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.వారికి ఇఒ కె వి సాగర్‌బాబు,ధర్మకర్తల మండలి సభ్యుడు బుల్లెట్ శ్యాం ఏర్పాట్లు పర్యవేక్షించగా ఏర్పాట్లును టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షించారు.

**నాలుగు చెరుగులా ఆధ్మాత్మికత:** పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

## ఎస్‌ఐ పోస్టుల మెయిన్ పరీక్షలకు రెండు నెలల సమయం ఇవ్వాలి

### డిజిపికి నారా లోకేష్ లేఖ




**అమరావతి, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్ఐ పోస్టుల భర్తీకి సంబంధించిన మెయిన్ పరీక్షలకు కనీసం రెండు నెలల సమయం ఇవ్వాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిజిపిని కోరారు. ఈమేరకు ఆయన లేఖ పంపించారు. యేటా 6,500 ఉద్యోగాల కల్పన హామీని విస్మరించిన వైకాపా ప్రభుత్వం గత 4ఏళ్లుగా నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటం బాధాకరం అన్నారు. ఎన్నికల ఏడాది కాబట్టి అకస్మాత్తుగా నిద్ర మేల్కొని ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు మార్చినెలలో నిర్వహించాల్సిన ఫిజికల్ టెస్టులను అసంబద్ధంగా ఆగస్టు చివరివారంలో ఫిజికల్ టెస్ట్‌లు నిర్వహించారన్నారు. సెప్టెంబర్ 24న దేహదారుఢ్య పరీక్షలు ముగుస్తుండగా, మెయిన్ పరీక్షలు అక్టోబర్ 14,15 తేదీల్లో నిర్వహించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. మెయిన్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఇంత తక్కువ వ్యవధి ఉండటం వలన నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం కూడ మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు రెండు నెలల సమయం ఇచ్చిందన్నారు. ఈసారి కూడా మెయిన్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు కనీసం రెండు నెలల గడువు ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నామని లోకేష్ డిజిపికి రాసినలేఖలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రయోజనాలకోసం రాష్ట్రయువత జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవటం సరికాదన్నారు.



## 'జవాన్'విజయవంతానికి శ్రీవారి ఆశీస్సులు


### బాలీవుడ్‌నటుడు షారూఖ్‌ఖాన్

**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తాను నటించిన చిత్రం జవాన్ గురువారం విడుదల కానున్న సందర్భంగా మంగళవారం తిరుమలకు వచ్చి, దేవదేవుడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నట్లు బాలీవుడ్ నటుడు షారూక్‌ఖాన్ తెలిపారు. చిత్రం అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుం దన్నారు. కుమార్తె సుహానాఖాన్, భార్య గౌరీఖాన్, నయనతారతో కలసి మంగళ వారం వేకువజామున స్వామివారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతంపలికి దర్శనంచేయించారు.తొలుతఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం సుప్రభాతసేవలో శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన షారూక్‌ఖాన్‌నుచూసేందుకు అభిమానులు, భక్తులు ఎగబడ్డారు. భద్రత నడుమ ఆయన ఆలయంవద్దనుండి వాహనంలో విశ్రాంతిగృహానికి వెళ్ళిపోయారు.

## పండితులకు పచ్చడి మెతుకులేనా?

### టీచర్లచే మద్యం అమ్మించిన నీచచరిత్ర ప్రభుత్వానిదే

### ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం



**అమరావతి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం గురువులకు దక్కిందంటే ఎంతటి గౌరవమో అర్థమవుతుందని, కానీ రాష్ట్రం లో విద్యను బోధించే ఉపాధ్యాయులంటే జగన్‌రెడ్డికి లెక్కేలేదని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.. దాదాపు 30వేలమంది ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వకుండా గురుపూజోత్సవం రోజున పచ్చడి మెతుకులు తినాలని జగన్‌రెడ్డి శాసిస్తున్నారని అన్నారు. రికార్డుస్థాయిలో టీచర్ల పోస్టులు బదిలీ చేశామని గొప్పలు చెప్పుకునే నాయకులు నేడు జీతాలపై మాట్లాడే దమ్ముందా? అని ప్రశ్నించారు. సిపిఎస్ ఉద్యమం చేశారని, బైండోవర్ కేసులు, బాండ్లువంటివి పెట్టారన్నారు. సెప్టెంబర్ 1,2022న చేయాల్సిన ఉద్యమాన్ని జగన్‌రెడ్డి అణగ తొక్కారన్నారు. ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తామని ఒక్క డిఎస్సీ పెట్టలేదన్నారు. దాదాపు 50వేల ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు భర్తీ చేయలేదన్నారు. ఉపాధ్యాయ పోస్టులు పెంచమని, రూ.1,882 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పుతెచ్చుకున్నారని, బైజూస్, సిబిఎస్ఈ, టోఫెల్ అంటూ ముందస్తు ప్రణాళికలులేకుండా పాఠశాలవిద్యను ప్రయోగశాలగా మార్చేశారన్నారు. ఉపాధ్యాయులచే లిక్కర్ అమ్మించిన నీచచరిత్ర సిఎం జగన్‌రెడ్డికే దక్కిందన్నారు.

## విశ్వంలో నిస్వార్థమైనది ఉపాధ్యాయ వృత్తి


### శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ఈ ప్రపంచంలో ఎక్కడైనా నిస్వార్థంగా సేవలందించే వ్యవస్థ విద్యావ్యవస్థ అని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగాపలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. రిటైర్డ్ ఉపాధ్యాయురాలు ఆయన మాతృమూర్తి స్వర్గీయ అంజూరు సరోజమ్మ పేరిట రిటైర్డ్ ఉపాధ్యాయులను సత్కరించటం తన ధర్మంగా భావించి కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గురుపూజోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు సంబంధించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బిడ్డలను సైతం పట్టించుకోరని కాని బడిలో పిల్లలకు జ్ఞానం విజ్ఞానం అందించుటకు రేయింబవళ్ళు కృషిచేస్తూ బంగారు భవిష్యత్తు కల్పించే రీతిలో బాటలు వేస్తారని వివరించారు. నేటి ప్రపంచ విజ్ఞానం సాధించిన ప్రతి ఒక్క మేధావి కూడా ఒక టీచర్ వద్ద విద్యను అభ్యసించిన వారే అన్నారు. విద్యకు గురువు ఆద్యుడన్నారు. మనం ఏ స్థాయికి ఎదిగినా గురువును మర్చిపోలేమని, సదా ఎల్లవేళ్లా గురువులకు రుణపడిఉండాలని సూచించారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడ స్వర్ణమూర్తి మాట్లాడుతూ సత్కారం చేయటం అనందదాయకమన్నారు. తన తల్లి గురువు కావటమే కాకుండా అంజూరు తారక శ్రీనివాసులు కూడా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ గురువుగా బాధ్యతలు నిర్వహించారన్నారు. ఆయన విద్యాసంస్థలకు అందించిన సేవలే ఆయనను 'ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని' సేవలందిస్తూ ప్రశంసలందుకుంటున్నారని వివరించారు.ఈ క్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు బి.వెంకయ్య,పి.స్వర్ణమూర్తి, జి.సుధాకర్,పసల రమణయ్య, ఇ. వెంకట్రా మనాయుడు, జ్ఞానప్ప, గోపాల స్వామి, నందసుభద్రమ్మ తదితరులు ప్రసంగించారు.వారిని అంజూరు శ్రీనివాసులు దుశ్శాలువలతో సత్కరించి శ్రీకాళహస్తీశ్వరుని చిత్రపటాలను అందించారు. **పెన్షనర్ల సంఘం తరపున సత్కారం:** శ్రీకాళహస్తిలోని రిటైర్డ్ ఉద్యోగులు,పెన్షనర్ల భవనంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు గోపాలకృష్ణారెడ్డి రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి స్థలం కేటాయించారని నేడు భవనం నిర్మాణం చేసుకొని ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించుకోవటం అభినందనీయం అన్నారు.87 సంవత్సరాల వయస్సు కల్గిన సి.మునికృష్ణయ్య, చిట్టెమ్ కృష్ణయ్య,ఎం రంగారెడ్డిలను సత్కరించారు.ఈ కార్యక్రమాలకు ఎన్‌జిఒ సంఘాధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ అధ్యక్షత వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘాధ్యక్షులు గురవయ్య, ఉపాధ్యక్షులు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి బూడివాకం వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

## టిటిడి ఛైర్మన్‌ను సన్మానించిన సభ్యుడు శిద్దా వీరవెంకట సుధీర్‌కుమార్



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతి నిధి:** తిరుమల అన్నమయ్యభవనంలో మంగళవారం ఉదయం టిటిడి ధర్మకర్తల మండలి తొలిసమావేశం జరిగింది. ఈ సమావేశంలో హాజరుకావడానికి వచ్చిన బోర్డు సభ్యుడు శిద్దా వీరవెంకటసుదీర్ కుమార్‌ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డిని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛంఅందించి శేషవస్త్రంతో సత్కరించారు. భక్తుల సౌకర్యాల కల్పన, సనాతన హిందూ ధర్మవ్యాప్తికి మీతో కలసి పనిచేస్తామని ఛైర్మన్‌కు శిద్దా వీరవెంకట సుధీర్‌కుమార్ తెలిపారు.

## చెరువులో మునిగి తండ్రి కుమార్తె మృతి: పోతునాయుడుపేటలో విషాద ఛాయలు

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** పొలానికి సాగునీరు పెడుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి తండ్రి కూతురు మృతి చెందిన ఘటన శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి గ్రామస్తులు, పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం హనుమంతనాయుడుపేట పంచాయతీ పరిధిలోని పోతునాయుడుపేట గ్రామానికి చెందిన మెత్తిన కామేష్ (66) తన కుమార్తె అయిన గిన్ని రాజేశ్వరి (46)లు వరి పొలానికి సాగునీరు పెట్టేందుకు మంగళవారం మధ్యాహ్నం వెళ్లారు. చెరువులో దిగి పొలానికి పైపు (బడ్డు) అందించే ప్రయత్నంలో నీటిలో మునిగిపోయారని తెలిపారు. మొదట కుమార్తె మునిగిపోగా కాపాడేందుకు వెళ్లిన తండ్రికూడా తమర తోపులకు తగిలి ఆయన కూడా మునిగిపోయాడు.అయితే ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో నీటిలో మునిగి మరణించారని చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉండగా రాజేశ్వరిమూడేళ్ల క్రితం భర్త చనిపోగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే నౌపడ ఎస్సై కిషోర్‌వర్మ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

అనంతరం గ్రామపెద్దలు సమక్షంలో శవపం చనామా జరిపి పోస్టుమార్టం కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనలో ఒకే కుటుంబంలో తండ్రి కూతురు మృతి చెందడంతో గ్రామం విషాదఛాయలు అలముకున్నాయి.

## టిటిడి బోర్డు సభ్యుడిగా శరత్‌చంద్రారెడ్డి ప్రమాణం



**తిరుమల,సెప్టెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వర స్వామి సేవకుడిగా సేవచేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానని టిటిడి బోర్డు సభ్యుడు శరత్ చంద్రారెడ్డి తెలిపారు. టిటిడి ధర్మకర్తలమండలి సభ్యుడిగా నియమితులైన ఆయన మంగళవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

**STARS MULTIPURPOSE CO-OPERATIVE SOCIETY LIMITED**
**Regd. Office :** 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063
Contact No. : 040-23295940, Email : stars.mpcsl@starsmcsl.in, Regd. No. MSCS/CR/940/2014

**NOTICE**

**The 10th Annual General Meeting of the members of Stars Multipurpose Co-operative Society Limited is scheduled to be held on 28th day of September, 2023 on Thursday at 11:00 a.m. at its registered office at 3rd Floor, Door No. 5-9-15, Opposite A.P. Secretariat, Saifabad, Hyderabad, Andhra Pradesh-500063.**

**BUSINESS ITEMS ON AGENDA :**
1. To confirm the minutes of last General Body Meeting.
2. To consider and adopt the audited financial statement of accounts for the Financial Year 2022-23.
3. To consider and approve the Auditors' Report and Annual Report for the Financial Year 2022-23.
4. To consider the creation of specific reserve and other funds.
5. To consider the disposal of net profit.
6. To approve the annual budget for the Financial Year 2024-25.
7. To approve the annual action plan for the Financial Year 2024-25.
8. To consider and approve the appointment/ re-appointment of Statutory Auditors for the Financial Year 2023-24.
9. To consider the list of employees who are relatives of members of the Board or of the Managing Director.
10. To brief the members about the launch of "CRCS- Sahara Refund" portal, in compliance with the Order of Hon'ble Supreme Court dated 29.03.2023.
11. To apprise the members about the election of Board of Directors due for next term.
12. Any other item, if any, with the permission of Chairman.

**Place :** Hyderabad
**Date :** 28th August, 2023

By order of the Board
**For Stars Multipurpose Co-operative Society Limited**
Sd/-
Managing Director

**Note :**
1. In case the required quorum is not present within half an hour of the scheduled time, the meeting shall be adjourned to transact the aforesaid agenda items at 11:30 a.m. on the same day i.e. 28/09/2023 and that no quorum shall be necessary in the adjourned meeting.

# ఏపీ నిట్‌లో గురు పూజోత్సవం

తాడేపల్లిగూడెం,సెప్టెంబర్05,ప్రభాతవార్త :దేశ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ఏపీ నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.ఆర్.కె.శాస్త్రి తెలిపారు. ఏపీ నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో సంస్థ ప్రాంగణం లోని పరిపాలనా భవనం వద్ద ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దటంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదేనన్నారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించినా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరిచిపోకూడదని తెలిపారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించారు. డీన్ లు డాక్టర్ టి.కురుమయ్య, డాక్టర్ జీ.బి.వీరేష్ కుమార్ మాట్లాడుతూ భావిభారత పౌరులను సమాజ అవసరాలకు అనుగుణంగా ఉత్తములుగా, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి గురువులు నిత్యం కృషి చేస్తూనే ఉంటారని, అటువంటి గురువుల దగ్గర గురుభక్తితో విద్య నేర్చుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు సూచించారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా విశేష సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ముందుగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి.సందీప్, ఆచార్యులు డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ తపస్, డాక్టర్ రాముడు, డాక్టర్ తలారి రేష్మా, డాక్టర్ సుదర్శన్ దీప తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులే జాతి నిర్మాతలు : డిప్యూటీ సీఎం కొట్టు

తాడేపల్లిగూడెం,అక్టోబర్05,ప్రభాతవార్త : ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరికీ టీచర్స్ తల్లిదండ్రుల తర్వాత అక్షరాలు నేర్పే గురువుకు రేపటి పౌరులు అన్నట్లుగా మంచి భావి భారత ఉపాధ్యాయులు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని నియోజకవర్గం లోని ఉపాధ్యాయినీ, ఉ అందుబాటులో ఉంటానని, ఏ అవసరం వచ్చినా అవసరాలు తీర్చడానికి అవకాశం ఉన్నంతవరకు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కొట్టు



పాధ్యాయులను జాతి నిర్మాతలుగా రాష్ట్ర ఉ కొట్టు సత్యనారాయణ అభివర్ణించారు. డాక్టర్ సెప్టెంబర్ 5వ తేదీన గురు పూజోత్సవం ఆయన తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని డే శుభాకాంక్షలు తెలియజేసారు. జన్మనిచ్చిన అత్యున్నత స్థానం ఉందన్నారు. నేటి బాలలే పౌరులను తీర్చిదిద్ది మెరుగైన సమాజానికి డిప్యూటీ సీఎం కొట్టు సూచించారు. పాధ్యాయులకు తాను ఎల్లవేళలా తన వద్దకు నేరుగా రావచ్చునని, వారి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని సత్యనారాయణ హామీ ఇచ్చారు.

## రాయల్ క్లబ్ ఆద్వర్యంలో గురువులకు సన్మాన కార్యక్రమం






ప్రభాతవార్త నరసాపురం :స్థానిక నర్సాపురం గన్నాబత్తుల పెదతాత, తులసమ్మ తెలగా కళ్యాణ మండపం లో రాయల్ క్లబ్ ఆద్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయల్ క్లబ్ ఉపాధ్యక్షులు మరియు వై.ఎన్. కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ గురువు స్థానం ఎంతో ఉన్నత మైనదని, గురువుని మన దేశంలో తల్లి తండ్రు ల తరువాత దేవుడు స్థానంలో పూజిస్తారని అందుకు గురువులు సత్ప్రవర్తన తో విద్యార్థులకు విద్యను అదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం రాయల్ క్లబ్ అధ్యక్షులు మరియు వై.యన్. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ "డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, భాధ్యాతాయుతంగా విద్యను బోధించే గురువులందరికి మరియు ఈ రోజు సన్మాన గ్రహీతలందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకా%శీ%క్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా తనకు విద్యనేర్పిన గురువులను గుర్తు చేసుకొంటూ, వారు నేర్పిన క్రమశిక్షణ, సమయపాలన, విలువలతో కూడిన విద్య వల్లనే నేను ఈ స్థాయి లో ఉన్నానని" అన్నారు. రాయల్ క్లబ్ సెక్రటరీ మరియు సీనియర్ అడ్వొకేట్ యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్ మాట్లాడుతూ, "తమ అక్షరజ్ఞానంతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న గురువులను సత్కరించుకోవడం నా అదృష్టమని" అన్నారు. సింగపూర్ లోని ఇస్కాన్ టెంపుల్ గీతా ప్రచారకులు, శ్రీమాన్ దీనా దాస్ గురుజి, ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఇయన మాట్లాడుతూ భగవద్గీతను ముఖ్యంగా గురువులు చదవాలని, దానిద్వారా ఎంతో విజ్ఞానం వస్తుందని – ఆ విజ్ఞానాన్ని విద్యార్థులకు అర్ధమయ్యే విదంగా భోదించాలని అన్నారు. దాని ద్వార ప్రతి విద్యార్థి ధర్మమార్గం లో తన జీవనాన్ని కొనసాగించితే జీవితంలో ఎదురైన కష్టాలను, నష్టాలను విద్యార్థులు ఎదుర్కొనేందుకు తగిన మానసికపరిణతిని పొందుతారని అన్నారు. భగవద్గీత లో తెలియచెప్పిన ధర్మం, విజ్ఞానం, సత్ప్రవర్తన అంశాలను గురువులు విద్యార్థులకు తెలియ చేసి వారిని ధర్మమార్గంలో నడిచేలా చేయవచ్చునని అందుకు గురువులు మార్గదర్శకులు గా ఉండాలని అన్నారు. రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీమాన్ రాధా పున్నయ్య దాస్ గురుజి, గిరిజన గ్రామాలలోని ప్రచారకులు, విశిష్ట అతిధిగా విచ్చేసి ప్రసంగిస్తూ, కృష్ణుడు బోదించిన భగవద్గీతను ప్రతి ఒక్కరు ఆచరించి నట్లయితే మన జీవన విధానం ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులలో వ్యక్తిత్వవికాశం జరగాలంటే గురువులు విద్యార్థులచే భగవద్గీతను చదివించడం ద్వారానే అది సాధ్యం కాబట్టి భగవద్గీతను అందరిచేత చదివించాలని ధర్మమార్గాన్ని ఆచరించేలా చూడాలని అన్నారు. "గురుదేవోభవ" కార్యక్రమంలో భాగంగా శ్రీ వై. యన్. కళాశాలలో 25 సంవత్సరాలకు పై బడి గురువులు గా పనిచేస్తున్న పి. జి. కోర్సు డైరెక్టర్ ప్రొఫెసర్ నిమ్మల చింతారావు, యం.బి.ఎ. డిపార్ట్మెంట్ హెడ్ ప్రొఫెసర్ ఆర్. పార్ధసారధి, హెచ్ ఆర్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ చినిమిల్లి శ్రీనివాస్, కళాశాల డీన్ ప్రొఫెసర్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ బెజవాడ వెంకట రత్నం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అందే రామకృష్ణ రావు, మరియు సీతారామపురం జెడ్.పి. హైస్కూల్ హెడ్ మాస్టర్, శ్రీనివాస్, చిట్టవరం జెడ్.పి. హైస్కూల్ ఉపాధ్యాయులు ఆకన రామకృష్ణ, మొగల్తూర్ జెడ్.పి. హైస్కూల్ఉపాధ్యాయులు మంచిగంటి శ్రీదేవి, పీచుపాలెం యం.పి.ఎల్ హైస్కూల్ ఉపాధ్యాయులు పద్మ శ్యామల, దర్బరేవు జెడ్.పి. హైస్కూల్ ఉపాధ్యాయులు గెల్లి శ్రీనివాస్, మత్స్యపురి జెడ్.పి. హైస్కూల్ విశ్రాంత ఉపాధ్యాయులు గుణ్ణం వీర హనుమాన్ లను ఘనంగా సత్కరించారు. రాయల్ క్లబ్ మెంబర్ శ్రీ ఆర్.వి.సుబ్బారావు సన్మాన గ్రహీతలను సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి వేంకటేశ్వర రావ వందన సమర్పణ చేశారు. రాయల్ క్లబ్ మెంబర్స్ పాల్గొని విజయవంతం చేసారు.

## మహిళల ఆర్థిక స్వావలంబన సీఎం లక్ష్యం ప్రసాదరాజు



నరసాపురం : ప్రభాతవార్త : మహిళా సాధికారత, ఆర్థిక అభివృద్ధి కోసమే ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నాం... రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు. స్థానిక మండల సమాఖ్య భవనంలో మంగళవారం జరిగిన డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు నాలుగవ విడత "వైయస్సార్ సున్నా వడ్డీ" పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని 1905 గ్రూపులకు గాను 2 కోట్ల 64 లక్షలు రూపాయలు విలువ చేసే నమూనా చెక్కును సమాఖ్య ప్రెసిడెంట్లకు, వివో లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వరుసగా నాలుగో ఏడాదీ కూడా వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. పేద అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పిస్తూ, వారు చేస్తున్న వ్యాపారాలకు ఊతమిచ్చేలా సున్నా వడ్డీకే రుణాలు అందించి, వారి జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరుస్తుందన్నారు. ఈ క్రమంలో బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించిన పొదుపు సంఘాల్లోని పేదింటి అక్కచెల్లెమ్మల మీద వడ్డీ భారం పడకుండా వారి తరపున ఆ భారాన్నీ వైఎస్సార్ సున్నా వడ్డీ కింద నేరుగా పొదుపు సంఘాల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా సున్నా వడ్డీ పథకం ద్వారా నియోజకవర్గంలో సుమారు 25 కోట్లు ప్రభుత్వం జమ చేసిందని ఆయన అన్నారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండి ప్రజలకు తెలియచెప్పాలని, సామాజిక మాధ్యమాల ద్వారా నియోజకవర్గంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి ప్రజలను చైతన్యవంతులుగా చేయాలన్నారు. కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి అందించడమే ప్రభుత్వంలక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పేదవాడికి భారంగా మారిన విద్య, వైద్యంలో విప్లవత్మగా మార్పులు తీసుకొచ్చిన ప్రభుత్వం ఇదే అని ఆయన అన్నారు. మల్టీ నేషనల్ కంపెనీలతో మహిళలు వ్యాపారం చేసే విధంగా ప్రభుత్వం అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తుందన్నారు. సంక్షేమలబ్దిని ప్రతినెల గుర్తు చేసేందుకు జగనన్న సంక్షేమ క్యాలెండర్ ను ప్రజలు వీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కడలి రాంబాబు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, చినిమిల్లి చంద్రశేఖర్, మైలబత్తుల శ్రీను, ఏపీఎం పిప్పళ్ళ పద్మ, మండల సమాఖ్య సిబ్బంది, వివో లు, ప్రెసిడెంట్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# గురువంటే వెలిగే దీపం...


## - సమ భావం సమధర్మమే గురువు
## - విద్యార్థుల పట్ల ఎలాంటి వివక్షత వద్దు

- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్.
- ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్...
- జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ.





**ఏలూరు, సెప్టెంబరు,5 : ప్రభాతవార్త :** పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. అనంతరం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జెడ్పి సిఇఓ కె. రవికుమార్, జిల్లా విద్యాశాఖాదికారి పి. శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొని డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళులు అర్పించారు. అనంతరం గండికోట రాజేష్ శిష్యబృందంతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం అందరిని అలరించింది. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమంగా నిలిచిన 20 మంది అవార్డు గ్రహిత ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి భోదన అందించడం ద్వారా పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడాలన్నారు. ఈ సందర్భంగా గురువుల విశిష్టతను ఆమె విశదీకరించారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టి వేలాది కోట్ల రూపాయలతో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వై.యస్





జగన్మోహన్ రెడ్డి బాటలు వేశారన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు వెలకట్టలేనివన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారి పట్ల ఎటువంటి వివక్షత చూపకుండా ఆందరిని సమభావంతో చూడాలని హితవు పలికారు. చిన్నతనంలో ఉపాధ్యాయులు చెప్పినమాటలు నేటికి మనకు గుర్తుంటాయని ఆయన పేర్కొంటూ ఈ సందర్భంగా తన ఉపాధ్యాయులను స్మృతికితెచ్చుకొని వారికి సభాముఖంగా వందనాలు తెలిపారు. ఈ రోజు తాను ఈస్థాయిలో ఉన్నానంటే ఆనాటి ఉపాధ్యాయుల ప్రభావమే అన్నారు. ఇంటిదగ్గర కన్నా తరగతి గదిలోనే పిల్లలు ఎక్కువ సమయం గడుపుతారని ఈ దృష్ట్యా మట్టిని మలిచి ఒక విగ్రహం చేసినట్లు పిల్లలకు నాణ్యమైన ఉత్తమ విద్యనందించి వారు ఉన్నత స్థానానికి చేరుకునేలా తీర్చిదిద్దాలన్నారు. పేదరికం నుంచి బయటపడేందుకు చదువే ముఖ్యమన్నారు. ఉపాధ్యాయుడు ఇన్స్ట్రక్టర్ లాంటి వారని పిల్లలను ప్రశ్నించి వారికొక హింట్ ఇచ్చి దాని పూర్వపరాలను గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల్లో వెతికి గుర్తించడంలో ఉన్నఆనందం ఎక్కడా పొందలేమన్నారు. ఎంత తరగతి గదుల్లో చెప్పినదానికన్నా ఇటువంటి తరహా బోధన ద్వారా ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. ప్రతిఒక్కరూ తాము చదువుకొన్నవిజ్ఞానాన్ని అర్ధమయ్యేటట్లు మిగిలినవారికి పంచాలని ఈ అవకాశం కలిగిన ఉపాధ్యాయులు పిల్లలకు నేర్పంచాలన్నదే తన కోరిక అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాబోధనను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రస్తుతం సమాజంలో పోటీనెదుర్కొనేలా, ఆధునికతకు అనుగుణంగా మన పిల్లలను సుశిక్షితులుగా తయారుచేయడానికి ధృడ సంకల్పంతో ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అదే విధంగా పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్ డిస్ప్లే లు, ఏర్పాటయ్యాయని అదే విదంగా పాఠశాలలకు స్మార్ట్ టి.విలు, విద్యార్థులకు ట్యాబ్ లు అందించబడ్డాయన్నారు. దీనిమూలంగా ఇటు ఉపాధ్యాయుల్లో బోధనా సామర్థ్యం అటు విద్యార్థులు అభ్యసనా సామర్థ్యం పెరుగుతుందన్నారు. గోరుముద్ద, విద్యాకానుక, విద్యాదీవెన వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం అమలుచేస్తున్నదన్నారు. మన దగ్గర ఉన్న యువత ఏదేశంలోనూ లేదని వారినిజాగ్రత్తగా మలిస్తే దేశాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తందన్నారు. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగ వ్యాప్తికి చేసిన సేవలు గురువుయొక్కగొప్పదనాన్ని ఆయన వివరించారు. ఉపాధ్యాయ స్థాయినుంచి రాష్ట్రపతి స్థానానికి ఎదిగిన డా. సర్వేపల్లిని ఉపాధ్యాయులోకం మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి గురువుస్థానం ఎంతో విశిష్టమైనదని అత్యున్నతమైనదని, గౌరవ ప్రధానమైనదని పేర్కొన్నారు. ఒకవ్యక్తి అత్యున్నతమైన స్థానానికి చేరేందుకు విద్య ఎంత దోహదపడుతుందో డా. సర్వేపల్లి జీవితచరిత్రే ఇందుకు నిదర్శనమన్నారు. గురువును దేవునితో సమానంగా పూజిస్తామని అటువంటి విలువలతో కూడిన ఉపాధ్యాయులు పిల్లలకు నాణ్యమైనవిద్యనందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. నాడు-నేడు ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు







నరసాపురం సూర్య కళాశాలలో జరిగిన గురు పూజోత్సవంలో పాల్గొన్న ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ .ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ప్రభాతవార్త నరసాపురం

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం



నిడదవోలు సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త) : రోటరీ క్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో స్థానిక రోటరీ ఆడిటోరియంలో గురుపూజోత్సవం సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షులు కీర్తి అంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ మహోపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రపంచ ప్రఖ్యాత తత్వవేత్తగా భారత రాష్ట్రపతిగా ఎదిగిన ఆయన మూలాలు ఉపాధ్యాయ వృత్తి నుండే ప్రారంభమయ్యాయని ఆయన గొప్పతనాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పొన్న సుబ్రహ్మణ్య శర్మ విప్పర్తి బజాక్ పాండు యనపర్తి రామకృష్ణ గంధం గోపాలకృష్ణ మంత్రిరావు వెంకట నాగజ్యోతి తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుంటుపల్లి వెంకట నాగ శివకుమార్ కాళ్ళ రాంబాబు గోపిరెడ్డి శ్రీను కేదారిశెట్టి రవికుమార్ విజ్జల రాజా కొత్తపల్లి నాగేశ్వరరావు గొన్నాబత్తుల రామారావు సాయి శ్రీనివాస్ పలువురురోటరీ సభ్యులు

## నూజివీడు ఔటర్ రింగ్ రోడ్డుకు రైతులు భూములు అందించి సహకరించాలి : జెసి లావణ్య



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలోని నూజివీడు వద్ద ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములు అందించి సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని జెసి ఛాంబర్ లో మంగళవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన రింగ్ రోడ్డుకు భూసేకరణకు సంబంధించి జిల్లా స్థాయి నెగోషియేషన్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ నూజివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు రింగ్ రోడ్డు నిర్మాణం ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. నూజివీడు పట్టణం శివారు నుండి నూజివీడు-విస్సన్నపేట రోడ్డు నుండి నూజివీడు మైలవరం రోడ్డును కలుపుతూ 5 కిలోమీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్డును ప్రభుత్వం మంజూరు చేసిందని, సదరు రింగ్ రోడ్డు నిర్మాణానికి భూసేకరణకు స్వచ్ఛందంగా భూములు అందించే రైతులకు భూసేకరణ నిబంధనలను అనుసరించి నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. సదరు రైతులకు ఫారం-డి నమూనా పత్రాలను అందించడం జరిగిందని, స్వచ్ఛందంగా భూములు అందించే రైతులు తమ అంగీకారం తెలియజేయాలన్నారు. రైతులు స్వచ్ఛందంగా భూములు అందించినట్లైతే భూసేకరణ వేగవంతమై రింగ్ రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలవుతుందన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రహదారులు భవనాల శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ జాన్ మోషే, నూజివీడు తహసీల్దార్ ఎల్లారావు, రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



పోడూరు, సెప్టెంబర్ 05, (ప్రభాత వార్త) : బాల్య వివాహాలతో వలన జరిగే సామాజిక ఆరోగ్యపరమైన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర కమిషన్ పిల్లల హక్కుల పరిరక్షణ సభ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం పోడూరు ఐ.సి.డి.ఎస్ కార్యాలయం నందు సిడిపిఓ సిహెచ్. ఇందిరా ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు బాల్య వివాహాలు చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామ కమిటీలలో మహిళా సంరక్షణ కార్యదర్శులు బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకుని, అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. రాష్ట్రం ఇలాంటి చర్యలు జరగకుండా ప్రయత్నించి తద్వారా బాల్య వివాహాలు నిరోధకత మొదటి స్థానంలో ఉండడానికి కృషి చేయాలని కోరారు. గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి పాఠశాలలో అవగాహన కల్పించాలని అన్నారు. పదవ తరగతి లో ఫెయిల్ అవ విద్యార్థినిలు పాఠశాలల్లో మళ్ళీ ప్రోత్సహించి, తద్వారా ఎటువంటి అనర్థాలకు పాల్పడకుండా,మంచి ప్రవర్తనతో ఉండి, బాల్య వివాహం జరిగే అవకాశం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓడూరులో శరవేగంగా అభివృద్ధి పనులు



పెనుమంట్ర, సెప్టెంబర్-05, ప్రభాతవార్త: మండలంలోని ఓడూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బుర్రా రవికుమార్ మాట్లాడుతూ గడపగడపకు వైయస్సార్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాధరాజు మంజూరు చేసిన రూ.20.00 లక్షలతో రూ.7.20 లక్షలతో బీసీ ఏరియాలో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ చిన్న పేటలో రూ.5.00 లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. సుమారు రూ.7.80 లక్షలతో రిటైనింగ్ వాల్, కల్వర్టు, కాలువ రేవు నిర్మించినట్లు తెలిపారు. మండల పరిషత్ నుంచి వచ్చిన రూ.18.00 లక్షలలో రూ.13.00 లక్షలతో రాజుల (మెయిన్ ) వీధిలో డ్రైన్ నిర్మాణం పనులు చేపట్టినట్లు చెప్పారు. మిగిలిన నిధులతో సీసీ రహదారి, కాలువలో రేవు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే నిధులు రూ.3.00 లక్షలతో మెయిన్ వీధిలో పైప్ లైన్లు ఏర్పాటు చేస్తు, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సచివాలయం, ఆర్ బి కే, వెల్నెస్ సెంటర్, పనులు దాదాపుగా పూర్తయినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు) పరిశీలించారని తెలిపారు.

## వైభవంగా లక్ష్మమ్మ ఆలయ శంకుస్థాపన

ఆరుగొలనుపేట (చాట్రాయి), సెప్టెంబర్4, ప్రభాతవార్త : చాట్రాయి మండలం ఆరుగురు పేట గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవార్ల ఆలయ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్చారణ లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవార్లకు జేజేలు పలుకుతూ శంకుస్థాపన కార్యక్రమం పూర్తి చేశారు. 104 సంవత్సరాల క్రితం ఆలయం నిర్మించటంతో శిధిలావస్థకు చేరడంతో గ్రామస్తులు ఆలయ కమిటీ ఆలయ పునః నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న అమ్మవారి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.

## జ్వరాలు పట్ల అపోహలు వద్దు - డిప్యూటీ వైద్య అధికారి ఆశ



చాట్రాయి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో ఉన్న జ్వరాలు పట్ల ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో ఆశ చెప్పారు. చాట్రాయి మండలం, చనుబండలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ జ్వరాలని ప్రజల్ని ఆర్ఎంపీ డాక్టర్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వీటిని నమ్మవద్దని చెప్పారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని పరీక్షల్లో ఏమైనా తేడా ఉంటే నూజివీడులో అన్ని పరీక్షలు చేసేందుకు అవకాశం ఉందని చెప్పారు. గతంలో మెరుగైన వైద్య పరీక్షల కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు అన్ని పరీక్షలు నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేస్తున్నామని వివరించారు. ఎవరికైనా జ్వరాలు ఉంటే చాట్రాయి ప్రభుత్వాసుపత్రిలో ముందుగా పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. ఇప్పటికే విజయవాడలో జ్వరంతో బాధపడుతూ వైద్య సేవలు అందుకుంటున్న వారి వివరాలు సేకరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులు కూడా ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తే సహించబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ నిర్ధారణ అయితే వీటికి సంబంధించిన మందులన్నీ ఆసుపత్రిలోనే ఉన్నాయని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దని ఆమె వివరించారు. ముందుగా ప్రభుత్వాసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకున్న తర్వాత వైద్యాధికారిని సలహా మేరకు మందులు వాడాలని ఆమె తెలిపారు. చనుబండలో మంజూరైన ఆసుపత్రికి కేటాయించిన సిబ్బందిని అదే గ్రామాల్లో ఉండి 9 సచివాలయ పరిధిలో ఉన్న ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆమె ఆదేశించారు.

## ఘనం గా ముత్యాలమ్మ జాతర

.అత్తిలి -సెప్టెంబర్ 5( ప్రభాత వార్త ): అత్తిలి రామన్నపేట లో గల ముత్యాలమ్మ జాతర మహిత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలతో పాటు చినిమిడి పానకాలను సమర్పించారు .తీన్మార్ డప్పులతో గ్రామిత్సవాన్ని నిర్వహించారు .

## తిరుపతిపురం లో టీడీపీ బిసి సెల్ సమావేశం.

అత్తిలి - సెప్టెంబర్ 5( ప్రభాత వార్త ):తిరుపతి పురం గ్రామం తెలుగుదేశం పార్టీ బీసీ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా వర్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు . తిరుపతి పురం గ్రామం నాయకులు బొబ్బాయి చంటి , గుడిమెట్ల మల్లేశ్వరరావు, సత్యనారాయణ ,నాగేశ్వరావు, గంటా వెంకటేశ్వరరావు, వరద నాగ మావుళ్లు ,వాసా నాగేశ్వరరావు, పంపన వెంకట్రావు పాల్గొన్నారు.

## శేషుబాబును కలిసిన వైసీపీ నాయకులు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు నియమితులు కావడంతో మంగళవారం ఆయనను జంగారెడ్డిగూడెంకు చెందిన పలువురు వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, సత్కరించారు. ఈ సందర్భంగా శేషుబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పడమటి గిరిబాబు, నాయకులు తల్లాడి సంజయ్, కౌన్సిలర్ నేకూరి కిషోర్, పంది రాజా తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫు టోర్నమెంట్‌లో సత్తా చాటిన 'న్యూమాంక్స్'




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : అంతర్జాతీయ కుంగ్ ఫు టోర్నమెంట్‌లో జంగారెడ్డిగూడెం న్యూమాంక్స్ కుంగ్ ఫు అకాడమీకి చెందిన 13మంది విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. మోబిన్ బాషా, సీహెచ్.కార్తీక్‌లు ప్రథమస్థానంలోనూ, టి.సాయి శిరీష, రెను తన్వేష్, శిరీష్, జై నిరూప్, హేమంత్ ద్వితీయ శ్రేణి, కే.సుదర్శన్, జి.ఏసుబాబు, రేణుక, విఘ్నేష్, క్రిష్, దిల్లేష్‌లు తృతీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా వారిని జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ సర్టిఫికెట్లు, మెడల్స్ బహూకరించారు. అనంతరం కుంగ్ ఫు మాస్టర్ గంధం సురేష్‌ను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురుకులంలో ఉపాధ్యాయ దినోత్సవం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. తొలుత ప్రిన్సిపల్ భారతికి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ స్టేట్ కార్యదర్శి కె.ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. 2022-23వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణతలో ప్రథమ స్థానంలో నిలిచిందని, రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అంశాన్ని లేవనెత్తాలి




పోడూరు(పాలకొల్లు ), సెప్టెంబర్ 05, ప్రభాత వార్త : పార్లమెంటు లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని లేవనెత్తి ఆమోదించే దిశగా చర్యలు చేపట్టాలని ఉమ్మడి ప్రచార ప్రధాన కార్యదర్శి పసుపులేటి చినబాబు మాదిగ అన్నారు. మండలంలోని పాలకొల్లు టిడిపి కార్యాలయంలో మంగళవారం కేంద్రంపై ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టేలా టిడిపి ఎంపీల ద్వారా ఒత్తిడి తీసుకురావాలని స్థానిక శాసన సభ్యులు నిమ్మల రామానాయుడు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చినబాబు మాదిగ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి జరిగే పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ను రాష్ట్ర ప్రతిపక్ష నాయకులైన ఎంపీలు ప్రవేశపెట్టేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే నరసాపురం పార్లమెంటు ఎంపీ రఘురామకృష్ణంరాజుకి ఫ్యాక్స్ ద్వారా వినతి పత్రం పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొడెంటి వరదరాజు మాదిగ, పసల బోసు మాదిగ, పసల సన్నీ మాదిగ, ఎమ్మార్పీఎస్ మరియు ఎం.ఎస్.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఐటి విభాగపు సమావేశం.

తణుకు , అత్తిలి -సెప్టెంబర్ 5( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం మండపాక పార్టీ కార్యాలయంలో తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు అధ్యక్షతన పార్టీ ఐటి విభాగం సమన్వయకర్త ఆకేటి సాయి పవన్ ఆధ్వర్యంలో ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్స్ కు ఓటు నమోదు అవగాహన పై శిక్షణ ఇచ్చారు. తణుకు నియోజకవర్గం మండల అధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్స్ వీర మహిళలు తదితరులుహాపాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ చే ఉపాధ్యాయ దినోత్సవం

.అత్తిలి -సెప్టెంబర్ 5( ప్రభాత వార్త ):గురుపూజోత్సవం సందర్భంగా అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని బొక్కా వీరలక్ష్మిని సత్కరించారు .క్లబ్ అధ్యక్షుడు సింగులూరి చంద్రశేఖర్ , కార్యదర్శి శీతాల వెంకట నారాయణ , యాతం రాంబాబు , దాసం బాబ్జి , దొండమూరి వెంకటేశ్వరరావు, వర్ధినీడి శివ , పట్నాల వెంకటేశ్వరరావు, సన్నిధి సూర్యనారాయణ గుప్తా, సానబోయిన గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## నేడు నా భూమినా దేశం కార్యక్రమం ప్రారంభం - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ రాజు, నేతల రాక

తాడేపల్లిగూడెం,సెప్టెంబర్05,ప్రభాతవార్త : మేరా మాటీమేరా దేశ్ (నా మట్టినా దేశం) తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఈ నెల 6వ తేదీ బుధవారం సాయంత్రం 3 గంటలకు హౌసింగ్ బోర్డు కాలనీలో వినాయకుని, సాయిబాబా, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద పూజా కార్యక్రమం అనంతరం కోట రాంబాబు ఇంటి ఇద్ద నుండి ఇంటింటా మట్టి సేకరణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర క్రమశిక్షణా కన్వీనర్ పాకా సత్యనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నార్ని తాతాజీ, ఈతకోట తాతాజీ లు పాల్గంటారు. ఈ కార్యక్రమానికి పట్టణ బిజెపి రాష్ట్ర, జిల్లాల పదాధికారులు, పట్టణ కమిటీలన్నీ మోర్చాల కమిటీల సభ్యులు, కార్యవర్గ సభ్యులు విధిగా హాజరు కావాలని బిజెపి పట్టణ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి మంగళవారం విజ్ఞప్తి చేసారు.

## మానవతా సంస్థ చే ఉపాధ్యాయులకు సత్కారం .

అత్తిలి -సెప్టెంబర్ 5( ప్రభాత వార్త ): మంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవతా సంస్థ అత్తిలి శాఖ అధ్యక్షుడు బోడపాటి సూర్య చంద్రరావు అధ్యక్షతన మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు .జి .విజయలక్ష్మి , కెవి .రామకృష్ణ బి .రాజేశ్వరి ,జి .సుధాకర్, ఎం .నారాయణరాజు, ఎస్ .సూర్య సత్య కుమారి ,పి ప్రశాంత రాజు, వి .దుర్గాబాబు, కె .లావణ్య లను సన్మానించారు .పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేలపాటి వెంకట రమణ అద్వర్యం లో జరిగిన కార్యక్రమంలో కంకటాల సతీష్ ,అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు , జెడ్పిటిసి అడ్డాల జానకి , మానవతా సంస్థ చైర్మన్ ఆనాల ఆదినారాయణరావు తదితరులు పాల్గొన్నారు .

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గోపాల కృష్ణ



తణుకు , అత్తిలి -సెప్టెంబర్ 5( ప్రభాత వార్త ): తణుకు మండలం వెంకట్రాజ పురం పాఠశాల ఉపాధ్యాయుడు పెదపాటి గోపాల కృష్ణ ప్రసాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు .భీమవరంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు , జిల్లా కలెక్టర్ పి .ప్రశాంతి , భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసరావు చేతులు మీదుగా అవార్డును స్వీకరించారు .గోపాల కృష్ణ ప్రసాద్ ను పలువురు ఉపాధ్యాయులు ఆభినందించారు .

## ప్రత్యక్ష దైవము ఉపాధ్యాయులు





ఉండి .సెప్టెంబర్5. ప్రభాతవార్త : ప్రతిఫలం ఆశించిన ప్రత్యక్ష దైవం ఉపాధ్యాయులని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడపా వెంకట అప్పారావు అన్నారు .స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ,గురుపూజోత్సవం ,మంగళవారం ఘనంగా నిర్వహించారు .సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి బి .జ్యోతి అధ్యక్షత వహించారు .సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట అప్పారావు మాట్లాడుతూ లావాపేక్ష లేకుండా ప్రతిఫలం ఆశించకుండా విద్యను అందించే ప్రత్యక్ష దైవం ఉపాధ్యాయులు అన్నారు .తల్లిదండ్రుల తర్వాత మహోన్నతమైన స్థానం ఉపాధ్యాయులకే దక్కిందని గుర్తు చేశారు .మాజీ విద్యాశాఖ అధికారి ఏ .రవీంద్ర మాట్లాడుతూ దేశ భవిష్యత్తును చెక్కే శిల్పులు ఉపాధ్యాయులని కొనియాడారు .ప్రతి ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు .ఉపాధ్యాయ వృత్తికే వన్నితెచ్చిన మహనీయుడు రాధాకృష్ణ అన్ని గుర్తు చేశారు .ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి వరకు ఎదిగిన తీరును రవీంద్ర వివరించారు.బదిలీపై ఆకివీడు కాళ్ల మండల విద్యాశాఖ అధికారిగా వెళ్లిన రవీంద్రను దుస్సాలువ మెమొంటోలతో పూల బొకేలతో ఘనంగా సత్కరించారు .అనంతరం జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులఅవార్డులు అందుకున్న పి. సత్యనారాయణమూర్తి,పి, సత్యం ,ఎం .శివరామరాజు, డి . కుమారస్వామి, డి. రాజేష్ ,బి. వెంకట ఉమాదేవి ,కే .శ్రీలక్ష్మి ,ఆర్. అన్నమ్మ, జి ,విజయలక్ష్మి ,లను దుస్సాలువ, మెమొంటోలతో సహచర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రణస్థల మహంకాళి కనకదుర్గ ,ఎంపీపీ ఇందుకురు శ్రీహరి నారాయణరాజు ,గ్రామ సర్పంచ్ సౌజన్య బెనర్జీ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పోస్టుల నియామకానికి గడువు పొడిగింపు

ప్రభాతవార్త-ఏలూరు : ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆధ్వర్యంలో గల పలు పోస్ట్ లు కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ పద్ధతి పై ఒక సంవత్సరం కాల పరిమితికి నియమించుటకు గడువును సెప్టెంబర్ 8వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. పి.పాల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాష్టమి సందర్భంగా ఈ నెల 6వ తేదీ పబ్లిక్ హాలిడే మినహాయించి మిగిలిన రోజుల్లో ధరఖాస్తులు స్వీకరించబడునన్నారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు తమ ధరఖాస్తులను అందజేయవచ్చని చెప్పారు. ఇతర వివరాలు కొరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వెబ్ సైట్ మరియు ఏలూరు జిల్లా వెబ్ సైట్ ఏలూరు.ఏపీ.జివోవి.ఇన్ మరియు వెస్ట్ గోదావరి.ఏపీ.జివోవి.ఇన్ వెబ్ సైట్ సందర్శించవచ్చునన్నారు. ఖాళీగా వున్న మూడు ఆడియో మెట్రిషియన్ (ఏయంటి) పోస్టులకు గాను కాంట్రాక్ట్ పద్ధతిపై ఎస్సీ మహిళ-1,పి హెచ్ -వి హెచ్ జనరల్-1, ఎస్టీ మహిళలకు కేటయించబడ్డాయి. ఔట్ సోర్సింగ్ కింద ఆఫీస్ సబార్డినేట్ ఒక పోస్ట్ ఓసి జనరల్ కు ఔట్ సోర్సింగ్ కింద జనరల్ డ్యూటీ అటెండెంట్ ఒక పోస్ట్, ఎస్టీ జనరల్ ఔట్ సోర్సింగ్ కింద ప్లంబర్ ఒక పోస్ట్, ఎస్టీ మహిళకు ఔట్ సోర్సింగ్ కింద పోస్ట్, పోస్ట్ మార్టం అసిస్టెంట్ ఒక పోస్ట్ కు, పిహెచ్- హెచ్ ఐ జనరల్ కు కేటాయించిన పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డి సి హెచ్ ఎస్ పాల్ సతీష్ స్పష్టం చేశారు.

## వెలుగు వివోఏలకు కనీస వేతనం పెంపుదల చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ధర్నా



**ప్రభాతవార్త-ఏలూరు :** గత 20 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తూ ఉన్న చాలీచాలని వేతనాలతో రోజులు గడుపుతున్న వెలుగు వివోఏలకు ప్రభుత్వం వెంటనే కనీస వేతనాలు రూ.26 వేల రూపాయలు అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. లింగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ఏలూరులోని కలెక్టరేట్ వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వెలుగు వివోఏ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగరాజు మాట్లాడుతూ వెలుగు రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను, నిత్యవసర సరుకులు అధిక ధరలు నిత్యం పెరుగుతూ ఉంటే వివోఏల వేతనాలు పెంచేందుకు ప్రభుత్వాలు సుముఖత వ్యక్తం చేయకుండా లెక్కిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివోఏల చేత పెట్టి చాకిరీ చేయించుకుని ఉత్తి చేతులు చూపిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు ఇప్పటికే ఇస్తున్న వేతనాలు గ్రామ సంఘాల్లో వేస్తుంటే ఆ వేతనాలు తీసుకోవడానికి ఏటీఎం, సీసీ ఓబీలు సంతకాలు పెడితేగాని ఆ వేతనాలు తీసుకోవడానికి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వివోఏల సంఘం జిల్లా నాయకులు షేక్ సుభాషిని మాట్లాడుతూ వివోఏలు పథకాలు బ్రహ్మాండంగా ప్రజలకు అందిస్తూ తమ సేవలను అందిస్తున్నారని అటు ప్రభుత్వాన్ని ఇటు డిఆర్డిఏ సంస్థని ప్రగతి పదంలో నడిపించడంలో ముందంజలో వివోఏలు ఉన్నారని వివరించారు. అటువంటి వివోఏలకి వెంటాడుతున్న మూడు సంవత్సరాల కాల పరిమితి, వయో పరిమితి 45 సంవత్సరాలు, గ్రూపులు విలీనం, మహిళా మార్ట్, కోళ్లు, మేకలు గొర్రెలు, గేదెలు లక్ష్యాలు నిర్దేశించి అదనపు పని భారం మోపుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే లేకుండా లోకో యాప్స్ తీసుకువచ్చి డేటాని అందులో అప్లోడ్ చేయమంటున్నారని దానికి 5జి జి ఫోన్ ఉంటేనే గాని సాధ్యం కాదని అందువల్ల ఆ ఫోన్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు వివోఏలను ఆదుకుని వారికి కనీస వేతనాలు అమలు చేయాలని, పని ఒత్తిడి తగ్గించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా సుభాషిని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం డిఆర్డిఏ విజయ్ రాజుకి వినతిపత్రం అందించారు. అదేవిధంగా ధర్నా అనంతరం జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా సిహెచ్ నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా షేక్ సుభాషిని, ఆఫీస్ బేరర్ 10 మంది, మరో 20 మంది కమిటీ సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేశారు.

## చాట్రాయి మండలంలో ఊరూరా జరాలు

చాట్రాయి, సెప్టెంబర్5, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో ఏ గ్రామం వెళ్ళినా చాలామంది జ్వరాలతో బాధపడుతున్నారు. దోమలు ఎక్కువగా ఉండటంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధకు పెట్టకపోవడంతో చాలామంది ప్రజలు జ్వరాలు బారినబడి మంచాన ములుగుతున్నారు. మండలంలో దాదాపుగా అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ కొంత అప్రమత్తమయ్యాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇదేవిధంగా తునిబండ గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు గుర్తించడంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేసి రోగ నిర్ధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే డెంగ్యూ లాంటి ప్రమాదమైన జ్వరం ఉన్నట్లు బయటకు పోకటంతో ప్రజలు భయభ్రాంతులకు వ్యక్తం చేస్తున్నారు. డెంగు జ్వరం వస్తే వేలకు వేలు ఖర్చు అవుతాయని భయం ప్రతి ఒక్కరిలో ఉన్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో దోమల నివారించేందుకు వైద్య ఆరోగ్య ద్వారా మురికి కాలువలకు మందు పిచికరించి చేసే వాళ్ళని ఇప్పుడు ఆ ఊసే లేకపోవడంతో దోమలు ఎక్కువయ్యి జ్వరాలు వస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన చాలామంది మెరుగైన వైద్యం కోసం వేలాది రూపాయలకు ఖర్చుపెట్టి పట్టణాలకు వెళుతున్నట్టు సమాచారం. గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది పరిస్థితిని సమీక్షించి జ్వరాలను అదుపులో తీసుకొచ్చేందుకు కార్యనిర్వాహ ప్రణాళికను సిద్ధం చేయాలని పలువులు కోరుతున్నారు. గ్రామాల్లో ఆర్ఎంపీలు చుట్టూ ప్రజలు తిరుగుతూ వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా మురికి తాండవం చేస్తుందని దీనిపై పంచాయతీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం మానేశారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై జిల్లా వైద్యాధికారులు స్పందించి చట్రా మండలంలో ప్రతి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి జ్వరాలు బారిన పడిన వారికి వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో ఉన్న జ్వరాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సామాజిక చైతన్య వేదిక కన్వీనర్ ఇ.వి శ్రీనివాస్ ఎండిఓ దుర్గా ప్రసాద్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.

## గురువులే మార్గదర్శకులు



చాట్రాయి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : సమాజానికి గురువులే మార్గదర్శకులు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి అన్నారు. గురుపూజోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన చాట్రాయిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలంటే గురువులు బోధించిన విద్య ప్రధాన ప్రభావం పడుతుందని చెప్పారు. చదువు చెప్పిన గురువులను ఎన్నటికీ మరవకూడదని నిత్యం గురువులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంపికైన ఐదుగురు ఉపాధ్యాయులకుసన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మచారి, చెలికాని సత్య ధర్మారావు, కారంగుల శ్రీనివాసరావు, ఆర్ నాగేశ్వరావు, సత్తెనపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపే వారే ఉపాధ్యాయులు
## మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



కాళ్ల సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త) : ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు మార్గదర్శకులుగా ఉండాలని, వారి పిల్లలు ఏ రంగంలో రాణిస్తారో ముందుగా తెలియజేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ%శీ% మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ గురువులు విద్యా బోధనతో తమ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతున్నారన్నారు. ఉపాధ్యాయులు చేసిన సేవలను సమాజం ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందన్నారు. నాడు గురువులు నేర్పిన విద్య కారణంగా విద్యార్థులు నేడు సమాజంలో ఐఏఎస్ లుగా, ఐపిఎస్ లుగా, ఇంజనీర్లు, డాక్టర్లు, రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యా బోధనతో సమాజంలో మార్పు తెచ్చి సమ సమాజ స్థాపనకు కంకణ బద్ధులు కావాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తూ నాడు – నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, విద్యా దీవెన, వసతి దీవెన వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగంలో తెచ్చిన మార్పులవల్ల మన రాష్ట్రం విద్యలో దేశంలో మూడో స్థానంలో నిలిచిందన్నారు. మరో ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ మన ప్రతిభను పరిచయం చేసే గొప్ప వ్యక్తులు ఉపాధ్యాయులన్నారు. విజ్ఞానానికి మారు పేరు గురువు అని, మాజీ భారత రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ గురువుగా విద్యాభివృద్ధికి చేసిన సేవలు ఆదర్శనీయమని, డా.సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా యావత్ భారతదేశం గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఉత్కృష్టమైన విలువలతో అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తున్నవారిని సమాజం కొనియాడుతుందని, అంకిత భావంతో విద్యాభివృద్ధికి డా.సర్వేపల్లి రాధాకృష్ణ విశిష్ట సేవలందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అవసరమైన వినూత్నమైన ప్రణాళికలను రూపొందించడంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలో మౌలిక వసతులు కల్పిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య భారం కాకూడదని ప్రభుత్వం అనేక విద్యాభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యా బుద్ధులను నేర్పడంలో నైపుణ్యాన్ని సంపాదించుకుని క్షేత్ర స్థాయిలో అమలు చేస్తూ విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బుద్ధులను అందించి వారి భావి భవిష్యత్ తరాలను ధృడంగా తయారు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, ఏపిజే అబ్దుల్ కలాం లాంటి వారిని నేటి ఉపాధ్యాయులందరూ స్మరించుకుంటూ ఉన్నత విలువలు కలిగిన గురువులుగా ఎదగాలని, ఇందుకు అవసరమైన తోడ్పాటును అందించడానికి జిల్లా యంత్రాంగం ముందుంటుందన్నారు. స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకువచ్చి నాడు%--%నేడు ద్వారా సుందరమైన, మౌలిక వసతులు గల తరగతి గదులను ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగ్ లు, యూనిఫారంలు, పుస్తకాలు, షూ లు వంటివి అందించడం జరిగిందని తెలిపారు. వాటిలో 27 జిల్లా స్థాయి అవార్డులు, 4 సెంటా అవార్డులు, 20 అప్రిసియేషన్ అవార్డు లు వారిని మెమెంటో లు, ప్రశంసా పత్రం, శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో భీమవరం ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహ రాజు, ఎస్. ఆర్ .కె .ఆర్ .ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతి రాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, భీమవరం డిప్యూటీ డివైఈవో శ్రీరామ్, ఉపాధ్యాయులు, సంబంధింత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఆర్ ఐ లో రక్త పరీక్ష శిబిరం





ఆగిరిపల్లి ఆగస్టు 5ప్రభాత వార్త.: మండల పరిధిలో ఆగిరిపల్లి సమీపాన గల ఎన్ ఆర్ ఐ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో మంగళవారం హిమోగ్లోబిన్రక్త పరీక్ష శిబిరంనిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ నేటి జీవన శైలిలో రక్తహీనత సర్వసాధారణం మహిళలో ఈ సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. నిర్ణీత సమయంలో దర్గా పరీక్ష చేయించడం వలన తగు జాగ్రత్తలు తీసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ రాజా ఈ శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏవో మాధ వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడే విద్యార్థులకు జ్ఞాన ప్రదాత



ఆగిరిపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త.: ఉపాధ్యాయుడు విలువైన పాఠ్య గ్రంథం అని విద్యార్థులకు జ్ఞానాన్ని అందించండి అభివృద్ధికి తోడ్పడటం జరుగుతుందని అన్నారు. ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారులు సర్వేశ్వరరావు ఆనంద్ కుమార్ల ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి శంకర్రావు మాట్లాడుతూ గురు బ్రహ్మ అని ఎంత టెక్నాలజీ పెరిగిన గూగుల్ కన్నా గురువే మిన్నని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జీవితాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకొని అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులైన జీవరత్నము, బి ప్రభావతి ఎం సీతాదేవి పి గౌతమి లనుశామ్యూల్ పి అలీషా లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకం వెంకటేశ్వరరావు మొక్కే వేణుగోపాలరావు యూటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి కృష్ణ కే హోజరయ్య డిపిఆర్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీవీఎస్ లక్ష్మి నాగరాజు రిటైర్ ఎం ఈ ఓ ఆర్ ఎస్ వి ప్రసాద్ రిటైర్ ప్రధానోపాధ్యాయులుజి ఎల్ ఎన్ మూర్తి, ఐబి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగదావరిజిల్లా పెరవలి మండలం పెరవలి గ్రామంలో ఉన్న వశిష్ఠ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యార్థుల , ఉపాధ్యాయుల సమక్షంలో రాజకీయవేత్త , తత్వవేత్త, విద్యావేత్త, రాజనీతజులు, మాజీ రాష్ట్రపతి, భారతరత్న అయిన సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వశిష్ఠ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత ఓలేటి నారాయణ రావు గారశేషగిర రావు దంపతులకు, ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయునులు టి. సౌజన్య, ఎస్. దుర్గా భవాని, మరియూ తాడిపర్రు గ్రామంలో ఉన్న జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత పి. కేశవ మూర్తి దంపతులు, ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయునులు ఆకుల వరలక్ష్మి, ఊబలంక వెంకటలక్ష్మి, వెలిగట్ల భవాని, పి. ఎస్. ఎన్ జ్యోతి, కె. విజయలక్ష్మి పెరవలి మండల లయన్స్ క్లబ్ వారిచే సన్మానించి, శీల్డ్స్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంకు క్లబ్ ప్రెసిడెంట్ కోలా సీతయ్య నాయుడు, సెక్రెటరి మేడిచర్ల భాస్కర శివ కుమార్, ట్రెజరర్ అడపా బాలు, మాదిరెడ్డి బాబూజీరావు ఎమ్. వెంకట సత్యనారాయణ నందిప శ్రీనివాస చక్రవర్తి, .పువ్వల సదా శివ గోపి, వంటెద్దు గోవింద రావ్, ప్రసాద్ పాలకొల్లు క్లబ్, టీచర్స్ పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చి, మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది.

# కాళ్ల మండల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు

కాళ్ళ సెప్టెంబరు 5, (ప్రభాతవార్త): గురుపూజోత్సవాన్ని పురస్కరించుకు ప్రతి సంవత్సరం ఇచ్చే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, భీమవరం ఎం.ఎల్ ఏ. గ్రంది శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటరమణ చేతుల మీదుగా పెద అమిరం మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.ప్రసన్న భారతి, వేంపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బి. ఎన్ ఎం శ్రీనివాసరావు, వేంపాడు పాఠశాల ఉపాధ్యాయుడు వి ఆర్కె. రవికుమార్ రాజు, బొండాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు కే. విజయశ్రీ, మాలవానితిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరాజులు వివిధ రంగాల్లో జిల్లా స్థాయి అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ మండల విద్యాశాఖ అధికారి లు ఏ. రవీంద్ర, కనకరాజు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు



పి.ఎస్.రామ కృష్ణ , సాయి వర్మ , కల్కి మూర్తి, శివయ్య , కృష్ణ మూర్తి, గ్లోరి, సీతాదేవి తదితరులు పాల్గొన్నారు

# 56వ వారం కొనసాగిన అన్నకేంటీన్



తాడేపల్లిగూడెం,సెప్టెంబర్05,ప్రభాతవార్త :తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి) ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహిస్తున్న అన్న కేంటీన్ వద్ద అన్నదానం కార్యక్రమం 56వ వారం కొనసాగింది. ఈ వారం స్వర్గీయ వలవల సూరిబాబు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె సుహాసిని సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కళ్యాణం రామచంద్రరావు, చుక్కా కన్నమనాయుడు లను శాలువాలతో సత్కరించారు. పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, ముత్యాల సత్యనారాయణ, గంధం సతీష్, ఎరుబండి సతీష్, ముప్పిడి రమేష్, ఎస్.కె.హాజీ, మెరుపు సంతోష్, ముత్యాల శ్రీనివాసరావు, కె.ఎస్.ఎన్.రాజు, కిలాడి సాయి, రావడ ప్రసాద్ రెడ్డి, కె.రామకృష్ణ మార్లపూడి మహేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు.

# కేంద్ర, రాష్ట్ర అధిక ధరలపై సిపిఎం సమరశంఖం
## తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా




నరసాపురం,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త.: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నిరుద్యోగం విద్యుత్ ఛార్జీలు అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టాండ్ సెంటర్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి అధిక ధరలు తగ్గించాలి, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధర తగ్గించాలి నిరుద్యోగ యువతకు ఉద్యోగా ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు విరువూరు నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ధరలను అదుపు చేయటంలో ఘోరంగా విఫలమైనాయి అన్నారు. గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద సామాన్య, మధ్యతరగతి ప్రజల పైన పన్నుల భారాలను మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు పప్పులు, నూనె, పాలు, బియ్యం నిత్యావసరాల ధరలు ఒక్క నెలలోనే 22 శాతం పెంచారని విమర్శించారు. మరొకపక్క పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను రోజు రోజు పెంచుతూనే ఉన్నారన్నారు. మరొకపక్క జీఎస్టీ పేరుతో ప్రజల నుండి డబ్బులు కాజె చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి మరలా ఇప్పుడు నెలవారి పెంపుదలకు సిద్ధం చేస్తున్నారన్నారు. ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ట్రూ అప్, ఎస్టాబ్లిష్మెంట్, ఎలక్ట్రికల్ సిటీ డ్యూటీ చార్జీలు తదితర పేర్లతో రెట్టింపు బారాలను ప్రజలపై రుద్దుతున్నారని విమర్శించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని.... పెట్రోలు, గ్యాస్ డీజిల్ ధరలు తగ్గించాలని, ప్రతి కుటుంబానికి ఉచితంగా సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ ప్రసాదుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పొన్నాడ రాము, మంచిలి నీలకంతం, నోముల కొండ, బోడసింగు అప్పారావు, తాడి నాగభూషణం, కొరాడ బద్రి, మండల కమిటీ సభ్యులు జల్లి రామ్మోహన్ రావు, తెలగంశెట్టి సత్యనారాయణ, గుత్తుల శ్రీరామచంద్రుడు, గుబ్బల చిన్ని, గుంపులు మోహన్, వి ధనుంజయ, తిరుమాని వెంకటేశ్వర్లు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల వివక్షత లేకుండా అందరిని సమానంగా చూడండి

-ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్
-ఏలూరులో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహణ





ప్రభాతవార్త-ఏలూరు : పాఠశాలల్లో విద్యార్థుల పట్ల వివక్షత లేకుండా అందరిని సమానంగా చూడడం ద్వారా భవిష్యత్తులో వారందరూ ఉత్తమ విలువలతో కూడిన విద్యార్థులుగా తీర్చిదిద్దబడతారని జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ లు స్పష్టం చేశారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి భోదన అందించడం ద్వారా పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు దోహదపడాలన్నారు. ఈ సందర్భంగా గురువుల విశిష్టతను ఆమె విశదీకరించారు. విద్యారంగంలో అనేక సంస్కరణలు చేపట్టి వేలాది కోట్ల రూపాయలతో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి బాటలు వేశారన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు వెలకట్టలేనివన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారి పట్ల ఎటువంటి వివక్షత చూపకుండా అందరిని సమభావంతో చూడాలని హితవు పలికారు. చిన్నతనంలో ఉపాధ్యాయులు చెప్పినమాటలు నేటికి మనకు గుర్తుంటాయని ఆయన పేర్కొంటూ ఈ సందర్భంగా తన ఉపాధ్యాయులను స్మృతికితెచ్చుకొని వారికి సభాముఖంగా వందనాలు తెలిపారు. ఈ రోజు తాను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆనాటి ఉపాధ్యాయుల ప్రభావమే అన్నారు. ఇంటిదగ్గర కన్నా తరగతి గదిలోనే పిల్లలు ఎక్కువ సమయం గడుపుతారని ఈ దృష్ట్యా మట్టిని మలిచి ఒక విగ్రహం చేసినట్లు పిల్లలకు నాణ్యమైన ఉత్తమ విద్యనందించి వారు ఉన్నత స్థానానికి చేరుకునేలా తీర్చిదిద్దాలన్నారు. పేదరికం నుంచి బయట పడేందుకు చదువే ముఖ్యమన్నారు. ఉపాధ్యాయుడు ఇన్స్ట్రక్టర్ లాంటి వారని పిల్లలను ప్రశ్నించి వారికొక హింట్ ఇచ్చి దాని పూర్వపరాలను గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల్లో వెతికి గుర్తించడంలో ఉన్నఆనందం ఎక్కడా పొందలేమన్నారు. ఎంత తరగతి గదుల్లో చెప్పినదానికన్నా ఇటువంటి తరహా బోధన ద్వారా ఎంతో విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. ప్రతిఒక్కరూ తాము చదువుకొన్నవిజ్ఞానాన్ని అర్ధమయ్యేటట్లు మిగిలినవారికి పంచాలని ఈ అవకాశం కలిగిన ఉపాధ్యాయులు పిల్లలకు నేర్పంచాలన్నదే తన కోరిక అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్యాబోధనను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రస్తుతం సమాజంలో పోటీ నెదుర్కొనేలా, ఆధునికతకు అనుగుణంగా మన పిల్లలను సుశిక్షితులుగా తయారు చేయడానికి ధృడ సంకల్పంతో ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అదే విధంగా పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ డిస్ ప్లే, ఏర్పాటయ్యాయని అదే విదంగా పాఠశాలలకు స్మార్ట్ టివిలు, విద్యార్థులకు ట్యాబ్ లు అందించబడ్డాయన్నారు. దీనిమూలంగా ఇటు ఉపాధ్యాయుల్లో బోధనా సామర్థ్యం అటు విద్యార్థులు అభ్యసనా సామర్థ్యం పెరుగుతుందన్నారు. గోరుముద్ద, విద్యాకానుక, విద్యాదీవెన వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. మన దగ్గర ఉన్న యువత ఏ దేశంలోనూ లేదని వారిని జాగ్రత్తగా మలిస్తే దేశాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగ వ్యాప్తికి చేసిన సేవలు గురువు యొక్క గొప్పదనాన్ని ఆయన వివరించారు. ఉపాధ్యాయ స్థాయినుంచి రాష్ట్రపతి స్థానానికి ఎదిగిన డా. సర్వేపల్లిని ఉపాధ్యాయలోకం మార్గదర్శకంగా తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి గురువుస్థానం ఎంతో విశిష్టమైనదని అత్యున్నతమైనదని, గౌరవ ప్రధానమైనదని పేర్కొన్నారు. ఒకవ్యక్తి అత్యున్నతమైన స్థానానికి చేరేందుకు విద్య ఎంత దోహదపడుతుందో డా. సర్వేపల్లి జీవిత చరిత్రే ఇందుకు నిదర్శనమన్నారు. గురువును దేవునితో సమానంగా పూజిస్తామని అటువంటి విలువలతో కూడిన ఉపాధ్యాయులు పిల్లలకు నాణ్యమైన విద్యనందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. నాడు-నేడు ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కె.రవికుమార్, జిల్లా విద్యాశాఖాదికారి పి.శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొని డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ కు నివాళులు అర్పించారు. అనంతరం గండికోట రాజేష్ శిష్య బృందంతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం అందరిని అలరించింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమంగా నిలిచిన 20 మంది అవార్డు గ్రహిత ఉపాధ్యాయులను సత్కరించారు.

# గోకవరం పీహెచ్సీలో ఫ్యామిలీ ఫిజీషియన్

లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 5..... లింగపాలెం మండలం కే గోకవరం పీహెచ్సి పరిధి లో మంగళవారం అశన్నగూడెం లో డాక్టర్ కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ పిజిషన్ కాన్సెప్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ కృష్ణ కిషోర్ రోజులకు వైద్య సేవల అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూసీజనల్ వ్యాదు ల పట్ల పీహెచ్సి పరిధి సిబ్బంది అప్రమత్తం గా ఉండాలన్నారు. గ్రామాల్లో జ్వరాలు ప్రభలకొండ ముందస్తు చర్యలు చేపట్టాలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎస్. ఉమా ఎం ఎల్ హెచ్ వి నాగదివ్య ఆరోగ్య కార్యకర్త చంద్రశేఖర్ ఏఎన్ఎం రేణుక. ఆశ. పార్వతి,104 సబ్బంది వెంకట్, రవి.



# లాభాల్లో ఉన్న సింగరేణిని కష్టాల్లోకి నెట్టిన సిఎం కెసిఆర్

## రామగుండం మెడికల్ కళాశాలలో 25శాతం సింగరేణికి సీట్ల వాటా

### ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటు వరకు లాభాల్లో వున్న సింగరేణిని బకాయిలు వసూలు చేయకుండా కష్టాల్లో కెసిఆర్ నెట్టి వేశారని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి ఆరోపంచారు. గాంధీభవన్‌లో మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ కార్మికులకు వేతన బకాయిలు 23 నెలలుగా పెండింగ్‌లో వుంచినది ఈ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. వేతనబకాయి చెల్లింపు కోసం ఇప్పటికే కోలిండియా ఐదు ఉత్తర్వులు జారీచేసినా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ వేతనాల విషయంలో ఉలుకు పలుకు లేకుండా వుందని విమర్శించారు.సింగరేణికి చెందిన రూ. 2200కోట్ల లాభంలో రూ.750 కోట్లు కార్మికులకు వాటా పంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం సింగరేణిని తనకు నచ్చినరీతిలో నిర్వహిస్తుందని దానిని బాగోగులు కార్మికులు సంక్షేమం పట్టించుకోవడలేదని విమర్శించారు. జెన్‌కో నుంచి ట్రాన్స్‌కో నుంచి20వేల కోట్ల రూపాయల బకాయిలు రావాల్సి వుంది. తెలంగాణ ఏర్పాటు అనంతరం 3450 కోట్ల బ్యాంకు బాండ్లతో లాభాల్లో ఉండగా ఇపుడు బకాయిలు వసూలు చేసుకోని కష్టాల్లోకి నెట్టివేశారు. కాంగ్రెస్ హయాంలో 65వేల మంది కార్మికులు వుండగా ఇప్పుడు 42వేలకు కార్మికుల సంఖ్యను కుదించివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో సింగరేణికి 400 కోట్లు కేటాయించి లాభాల బాటలోకి తీసుకొచ్చామని ఆయన తెలిపారు. రామగుండం మెడికల్ కాలేజి సింగరేణి నిధులతో ఏర్పాటు చేస్తున్నారు కనునక అక్కడ 25 శాతంసీట్లు కార్మికుల పిల్లలకు రిజర్వు చేయాలని జీవన్ డిమాండ్ చేశారు. బిజెపి సంకుచితత్వాన్ని మానుకోవాలని ఆయన హితవు చెప్పారు.

# నా ప్రమాణస్వీకారానికి ఏర్పాటు చేయాలి

● అసెంబ్లీ కార్యదర్శికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ వినతిపత్రం అందజేత



అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులను కలిసి డికె అరుణ వినతి పత్రం అందించిన తర్వాత మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ప్రభుత్వం వీలైనంత తొందరగా నా ప్రమాణస్వీకారానికి ఏర్పాటు చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. మంగళవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తనను ఎమ్మెల్యేగా పరిగణించి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి ఏర్పాటు చేయాలని అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులను కలిసి డికె అరుణ వినతి పత్రం అందించారు. అదేవిధంగా స్పీకర్ కార్యాలయంలో సైతం వినతి పత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. గద్వాల అసెంబ్లీ ఎన్నిక గెలిచిన అభ్యర్థి అఫిడవిట్‌పై పిటిషన్ వేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటిస్తూ తనను ఎమ్మెల్యేగా హైకోర్టు తీర్పు ఇచ్చిందని, కేంద్ర ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. తెలంగాణ గెజిట్ నోటిఫికేషన్‌లో తన పేరు ప్రచురించాలని చెప్పిందన్నారు. అసెంబ్లీ స్పీకర్, సెక్రటరీకి వినతి పత్రం అందించామన్నారు. స్పీకర్ అందుబాటులో లేరని, స్పీకర్ కార్యాలయంలో లేఖ ఇచ్చినట్లు, ఫోన్ కూడా స్పందించడం లేదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, సిఎస్, అసెంబ్లీ సెక్రటరీలకు ఆదేశాలు ఇచ్చారన్నారు. వీలైనంత తొందరగా నా ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని, వెంటనే తన ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేయాలన్నారు. సుప్రింలో కృష్ణమోహన్‌రెడ్డి వేసిన పిటిషన్‌పై డికె అరుణ స్పందిస్తూ, కోర్టులో మా లాయర్లు చూసుకుంటారన్నారు. హైకోర్టును నిర్లక్ష్యంగా చూసారని, ఇక్కడ ఎప్పుడు కౌంటర్ వేయకుండా సుప్రింకోర్టుకు వెళ్లారన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కేసును తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు. 2019లో డిసెంబరులో పిటిషన్ వేశానని, అప్పటి నుంచి ఎందుకు కౌంటర్ దాఖలు వేయలేదన్నారు. అప్పటి నుంచి హైకోర్టును ఆశ్రయించకుండా ఇప్పుడెందుకు వెళ్లారని ప్రశ్నించారు.

# మధుయాష్కీపై దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం

## కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాత వార్త:** మాజీ పార్లమెంటు సభ్యు లు, తెలంగాణ పోరాట యోధులు మధు యాష్కిపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసి తరుపున తీవ్రంగా ఖండిస్తున్న ఒబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఎల్‌బినగర్ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా దరఖాస్తున్న చేసుకున్న తరువాత జరుగుతున్న పరిణామాలు దృష్టిలో ఉంచుకుని ఈ విషయం తెలియజేయవలసి వస్తుందన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా దరఖాస్తుచేసుకున్న మాత్రాన అగ్రకులాల వారు ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈవిషయమై కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు చెందిన తాము అంతా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అన్ని రాష్ట్రాలలో స్క్రీనింగ్ కమిటీలల ప్రచార కమిటీ చైర్మన్‌ఉండటం సర్వసాధారణం. కానీ తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాలకు చెందిన మధుయాష్కిగౌడ్‌ను స్క్రీనింగ్ కమిటీలో వేయనప్పుడు మాట్లాడని వారు ఇప్పుడు మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇది దొరల దురహంకారానికి ఒక మచ్చుతునక అన్నారు. తెలంగాణ పోరాటంలో తన వంతు పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధనలో కృషి చేసిన బలహీన వర్గాలపై అవాకలు చెవాకులు పేలితే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈవిషయంపై కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వెంటనే ఖండించాలని, లేకపోతే అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లవలసి వస్తుందన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపినందున అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రాష్ట్రంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తాయని, వచ్చే మూడు రోజులు పాటు వర్షాలు కొనసాగుతున్నందున ఏవిధమైన ప్రాణ, ఆస్తినష్టం కలుగకుండా అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి పరిస్థితులను సిఎస్ సమీక్షించారు. ఇప్పటికే వివిధ జిల్లాల్లోని చెరువులు, కుంటులు నిండి ఉన్నాయని, ఆయా చెరువులకు గండ్లు పడటం తెగిపోకుండా ఉండేందుకు తగు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉధృతంగా ప్రవహించే కాజ్ వే లు, కల్వర్టులు వంతెనలు వద్ద ముందు జాగ్రత్త చర్యగా తగు భద్రతా ఏర్పాట్లను చేపట్టాలన్నారు. భారీ వర్షాలు, వరదలతో జరిగే నష్టాన్ని నివారించేందుకు సంబంధిత మండల స్థాయి రెవెన్యూ, పిఆర్ తదితర అధికారులతో రెగ్యులర్‌గా టెలి కాన్ఫరెన్సు ద్వారా సమీక్షిం చాలన్నారు. ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షించాలన్నారు. వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాలోన్ల తగు సహాయ కార్యక్రమాలకి స్థానిక అగ్నిమాపక, పోలీసు బృందాలను మోహరించాలని కోరారు. వర్ష, వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వరద భాధిత కుటుంబాలకు సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, బాధితులకు ఆహారం, మంచినీరు, వైద్య తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో లోతట్టు ప్రాంతాల్లో తగు ముందస్తు ఏర్పాట్లను చేయడంతో పాటు, మ్యాన్ హోళ్లపై కప్పులు తెరువకుండా నగర వాసులను చైతన్య పరచాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్సులో డిజిపి అంజనీకుమార్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రజత్‌కుమార్, అరవింద్‌కుమార్, సునీల్ శర్మ, పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ కర్యాదర్శి రాహుల్‌బొజ్జ, ఫైర్ సర్వీసుల శాఖ డిజి నాగిరెడ్డి, జలమండలి ఎండి దానకిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌లు పాల్గొన్నారు.

# ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్సులో హుస్నాబాద్ చిన్నారులకు స్థానం

**హుస్నాబాద్,సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో హుస్నాబాద్ పట్ట ణానికి చెందిన చిన్నారులు అరోహి (7),అరోషి(3)లు ప్రతిభ కనబర్చి రికార్డులో స్థానం సంపాదించుకున్నారు.వివరాల్లోకి వెళ్తే హుస్నాబాద్ పట్ట ణానికి చెందిన కావ్య సురేష్‌లు బేకరీని నడిపిస్తూ జీవనంసాగి స్తున్నారు. వీరికి ఇద్దరు కూతుళ్లు కరోనా సమయంలో పాఠశాలలు మూసి వేయడంతో తమ పిల్లలకు ఏదో ఒకటి నేర్పించాలనే ఉద్దేశంతో తన తల్లితండ్రులు పెద్ద కూతురు అరోహినికి ప్రతీ రోజు మూడు నుండి ఐదు చొప్పున ప్రపంచ దేశాల రాజదానులను వారి కూతురికి చెప్పు రాయించగా కొద్ది రోజులలోనే 190 దేశాల యొక్క రాజదానులను నేరా ్వరు.ఇలా చిన్న వయస్సులోనే నేర్చుకున్న వారి కూతురు ప్రతిభను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో రికార్డు కావాలని తన తల్లి కావ్య ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు.ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు వారు ఇటీవల టైమర్ పెట్టి ప్రశ్నలు అడగగా 5నిమిషాల 30 సెకన్‌లలో 195 దేశాల రాజధానుల పేర్లు చెప్పి రికార్డు సృష్టించి బుక్‌లో స్థానం దక్కించుకుంది.ఇక తన చిన్న కూతురు అరోషి సైతం దేశంలోని రాష్ట్రాలు వాటి రాజదానుల పేర్లను 1నిమిషం 28 సెకన్‌లలో చెప్పడంతో పాటు స్వాతంత్ర్య సమరయోదుల పేర్లను నాలుగు నిమిషాలలో చెప్పి అందరిని అబ్బుర పరచి రికార్డు సాధించారు. చిన్న వయ స్సులోనే రికార్డులో స్థానం దక్కించుకున్న చిన్నారులను హుస్నాబాద్ ఎమ్మె ల్యే వొడితల సతీష్‌కుమార్, మంత్రిహరీశ్‌రావులు సర్టిఫికెట్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



చిన్నారులకు సర్టిఫికెట్‌లు అందించి అభినందిస్తున్న మంత్రి హరీశ్‌రావు

# వరద బాధితులకు అండగా నిలబడాలి

● టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

● కొడంగల్ మానకొండూర్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు అండగా కాంగ్రెస్ శ్రేణులు నిలవాలని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మానకొండూర్, కొడంగల్ నియోజకవర్గం నుంచి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరినారు. మానకొండూర్ నియోజకవర్గం నుంచి ఇల్లంతకుంట మండలం మాజీ ఎంపిటిసి ఐలయ్య, ఎంపిటిసిలు స్వప్న కరుణాకర్ రెడ్డి, సుమలత మల్లేశం, సర్పంచ్ కరుణ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కేశవరెడ్డి, యాదగిరి, సింగిల్‌విండో డైరెక్టర్లు భాస్కర్‌రెడ్డి, నవీన్‌రెడ్డిలకు కండువా కప్పి పార్టీలోకి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ వరద తాకిడికి గురయ్యే లోతట్టు ప్రాంతాల బాధిత ప్రజలకు నిత్యవసరాలు ఇబ్బంది లేకుండా అందచేసే బాధ్యత కాంగ్రెస్ శ్రేణులు తీసుకోవాలని ఆయన కోరారు. హైదరాబాద్ తో సహా మారుమూలగ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్త వరదబాదితుడికి సహాయం చేసేందుకు అప్రమత్తంగా వుండాలని కోరారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే బాధ్యత కూడా స్వీకరించాలని ఆయన కోరారు.



మంగళవారం బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారితో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

# విశ్వనగరంలో జల విలయం

## టిపిసిసి చీఫ్ రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** నువ్వు నిర్మించిన విశ్వనగరం జల విలయంతో విలవిలలాడుతోంది... పండుటాకులా వణికి పోతుంది అని టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌ను ఉద్దేశించి ట్వీట్ చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జనవాసాలు జలమయం అవడం కొంత మంది నాలాలో పడి గల్లంతు అవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనపై తీవ్ర విమర్శల బాణాలను ఎక్కుపెట్టింది. అందులో భాగంగా టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి కెటిఆర్ ఇపుడెక్కడ అని ప్రశ్నించారు. హైటెక్ హంగుల వీడియోలు,ఫోటోలు పెట్టి సోషల్ మీడియాలో భ్రమలు కల్పించే కెటిఆర్ .. ఇపుడెక్కడ? మనిషి కనిపించడంలేదు.. మాట వినిపించడంలేదే...!! అని ట్వీట్ చేశారు.

# వర్షాలతో అప్రమత్తం

## ఎస్పీడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీడీసీఎల్ సిఎండి రఘుమారెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వర్షాలు పడే సమయంలో ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలన్నారు. వర్షాల సమయంలో స్టే వైర్, విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫర్మర్లకు దూరంగా ఉండాలని తెలిపారు. నీటిలో, రోడ్ల మీద విద్యుత్ తీగలు పడితే దాన్ని తొక్కడం, వాహనాలు నడపడం చేయవద్దని, దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులఉ ఉన్నట్లయితే పరికరాలను ఆఫ్ చేసి తమకు తెలియచేయాలని పేర్కొన్నారు. విద్యుత్ ఫిర్యాదులనఉ కంట్రోల్ రూమ్ దృష్టికి తీసుకు రావాలని తెలియచేశారు. లోతట్టు ప్రాంతాలు, అపార్ట్‌మెంట్లలో వరద నీరఉ చేరితే వెంటనే తమ సిబ్బందికి తెలియచేయాలని సూచించారు.

# అనుమానాస్పదస్థితిలో మాజీ సర్పంచ్ మృతి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మండలంలోని టేకూర్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. హద్నూర్ పోలీసుల కథనం ప్రకారం... టేకూర్ గ్రామానికి చెందిన నర్సింలు (52) భార్య అనసూయ రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని తన తల్లి అంజమ్మతో కలిసి బీరంగూడకు తమ బంధువుల ఇంటికి వెళ్లారన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న నర్సింలుకు ఏం జరిగిందో తెలియదు కాని భార్య పలు మార్లు ఫోన్ చేసినా సమాదానం కరువైందన్నారు. గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు కూలీ డబ్బుల కోసం నర్సింలు ఇంటికి చేరుకుని తలుపులు తట్టినా ఉలుకు పలుకు లేకపోవడంతో తలుపుల సందులో నుంచి గమనించగా నర్సింలు జీవశ్చవంలా పడి ఉండటంతో గ్రామంలో విషయం దహనంలా వ్యాపించింది. గ్రామస్థులు నర్సింలు కుటుంబ సభ్యులకు, హద్నూర్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాము నాయుడు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు నర్సింలు భార్య అనపూయ ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



నర్సింలు (ఫైల్)

# ఉపాధ్యాయుల బదలీలకు 6,864 కొత్త దరఖాస్తులు

72,341 మంది ఎడిట్ ఆప్షన్ వినియోగం

10వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు

60వేల మందికి బదలీలకు అవకాశం

ప్రారంభమైన బదలీలు, పదోన్నతుల ప్రక్రియ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కొత్తగా ఆదివారం నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. మంగళవారం సాయంత్రం వరకు 6,864 మంది బదలీల కోసం దరఖాస్తు చేసుకోగా.. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో 72,341 మంది ఎడిట్ ఆప్షన్‌ను వినియోగించుకున్నట్టు పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రకటించారు. రాష్ట్రంలో 9,979 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. అలాగే సుమారు 60వేల మంది ఉపాధ్యాయులు బదలీలు పొందే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటికే వీటికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియను ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి మాసంలోనే తీసుకున్నప్పటికీ ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనపు పాయింట్లు కేటాయించడంపై కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ప్రక్రియ నిలిచిపోయింది. కొద్ది రోజుల క్రితం హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమైంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను పాఠశాల విద్య శాఖ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఉపాధ్యాయ సంఘాల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వొద్దని నిర్ధారించిన నేపథ్యంలో కొత్తగా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ చేసుకుంటే సరిపోతుందని.. ఇపుడు అదనంగా అవకాశం వచ్చిన వారు మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం పాఠశాల విద్య శాఖలో 1.03 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారిలో సుమారు 60వేల మందికి బదలీలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. 1947 మంది స్కూల్ అసిస్టెంట్స్‌కి గెజిటెడ్ హెడ్మా స్టర్లుగా, 2,162 మందికి ఎస్‌జీటీలకు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యా యు లుగా, 5,870 మంది ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభిం చే అవకాశముంటుందని పాఠశాల విద్యాశాఖ అధికారులు తెలిపారు. మొత్తంగా 9,979 మందికి పదోన్నతులు లభించనున్నాయి.



చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

# జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో ఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

## బిసిల విద్యా, ఉద్యోగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారాంతో బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య భేటీ అయ్యారు. ఈమేరకు మంగళవారం ఢిల్లీలోని కమిషన్ కార్యాలయంలో చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి 14డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ అంటున్న బిజెపి ప్రభుత్వం నేషన్‌లో భాగమైన 56శాతం గల బిసిల బతుల గురించి పట్టించుకోదా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో సమావేశంలో బిసిలు పెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని చైర్మన్‌ను కోరారు. ఆజాది కా అమృత్ మహోత్సవం సందర్భంగా దేశంలో జరిగే అభివృద్ధి గురించి పార్లమెంట్ ప్రత్యేక సమూవేశాల్లో చర్చించనున్నట్లు కేంద్రమంత్రులు ప్రకటించారని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గత 76ఏళ్లుగా బిసిలకులాల అభివృద్ధికి తీసుకున్న చర్యలేంటో చెప్పాలన్నారు. బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడానికి పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టించాలని ఆయన చైర్మన్‌ను కోరారు. లేకుంటే ఈనెల 21ల ఛలోఢిల్లీ కార్యక్రమం ద్వారా పెద్దఎత్తున ఢిల్లీలో ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్, బిఆర్ఎస్ఎంపి బిబిపాటిల్, రాష్ట్ర బిసికమిషన్ మెంబర్ శుప్రబ్రత్‌పటేల్, లింగాయత్ లింగబలిజసంఘం అధ్యక్షులు వెన్నె ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి-బిఆర్ఎస్‌లు ఒక్కటేనని రాష్ట్రమంతా భావిస్తోంది

## ఫాంహౌజ్ ఘటన తర్వాత ఏం జరిగిందో అర్థం కావడంలేదు

## ఈటల, కోమటిరెడ్డి వంటి వారు భవిష్యత్‌ను నిర్ణయించుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తనకు సస్పెన్షన్ కొత్తకాదని.. తాను ఏనాడూ బిజెపికి వ్యతిరేకంగా మాట్లాడ లేదని.. తెలంగాణ ప్రజల కోసం ఎన్ని సార్లయినా సస్పెన్షన్ గురవుతానని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల బిజెపి ఆయన్ను సస్పెండ్ చేసిన నేపథ్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలం గాణ ప్రజలతో బిజెపి ఎందుకు మమేకం కావడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ మాట్లాడిన బిజెపి -బిఆర్ఎస్ కలిసిపోయాయని అనుకుంటు న్నారని ..మెయినాబాద్ ఫాంహౌస్ ఘటన తర్వాత ఏంజరిగిందో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.ఈటెల రాజేందర్‌ను తాను బిజెపిలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశానని కెసిఆర్‌ను ఓడించడానికి బిజెపిలోకి వచ్చిన ఈటెల, కోమటిరెడ్డిలాంటి వారు ఇప్పటికైనా బిజెపిలో జరుగుతున్న పరిస్థితిని గమనించి తమ భవిష్యత్ నిర్ణయించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. బిజెపి కేంద్ర,రాష్ట్ర నాయత్వం దృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నాయని గ్రామీణ ప్రాంతాలోన్ల ఓట్లు రావని తెలిసి కార్యకర్తలను తెలంగాణ అధ్యక్షులు కిషన్‌రెడ్డి మభ్య పెడుతున్నారని బిజెపి కార్యకర్తలు అబద్దాలవెంట పరగెత్త వద్దని సూచించారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తిని క్రింద కూర్చోబెట్టి వార్డు మెంబర్ కూడా కాని వ్యక్తి ఎన్నికలోన్ల ఎలా పోటీ చేయాలో చెప్పే పరిస్థితి బిజెపిలో ఉందన్నారు. బండి సంజయ్ ఆధ్వర్యంలో పార్టీ బలపడుతుంటే అనవసరంగా అధ్యక్షున్ని మార్చి వారంతటవారే పరిస్థితి దిగదార్చారన్నారు. ఉద్యమకారులు ఇప్పటికైనా ఏకమై కెసిఆర్ అవినీతిపై కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# దేశంలో తొలిసారిగా హోండా ఎలివేట్ ఆవిష్కరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** భారత దేశంలో ప్రీమియం కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న హోండా కార్స్ ఇండియా లిమిటెడ్ హోండా ఎలివేట్‌ను ఆవిష్కరించింది. దీంతో హోండా ఎలివేట్‌ను ఆవిష్కరించిన మొదటి దేశం భారత్‌గా నిలిచింది. అర్బన్ ఎస్‌యువి ఎక్సలెన్స్‌లో ఇది కొత్త అధ్యాయంగా చెప్పవచ్చు. ఢిల్లీలో ఎక్స్ షోరూమ్‌లో హోండా ఎలివేట్ ప్రారంభ ధర 10,99,900 రూపాయలని, అదే టాప్ వేరియంట్ ధర 15,99,900 రూపాయలుగా హోండా కార్స్ ఇండియా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. అదే రోజు నుండే డీలర్‌షిప్‌లలో కస్టమర్ డెలివరీలు ప్రారంభమవుతాయని వెల్లడించింది. ఈ సందర్భంగా హోండా కార్స్ ఇండియా నరపెసిడెంట్ టాకుయా సుమురా మాట్లాడుతూ అర్బన్ ఫ్రీస్టైలర్ అనే గొప్ప భావనతో అభివృద్ధి చేయబడిన హోండా ఎలివేట్, చురుకైన జీవనశైలి, అంతర్జాతీయ దృక్పథంతో వినియోగదారులను ఆకట్టుకునేలా రూపొందించబడిందన్నారు. థాయ్‌లాండ్‌లో ఉన్న హోండా ఆర్ అండ్ డి ఆసియా పసిఫిక్ సెంటర్ ద్వారా సరికొత్త ఎలివేట్ యువ కస్టమర్ల అవసరాలు, ఆకాంక్షలను తీరుస్తుందని పేర్కొన్నారు. 4312 ఎంఎం పొడవు, 1790 ఎంఎం వెడల్పు, 1650 ఎంఎం ఎత్తు, 2650 ఎంఎం వీల్‌బేస్, టాప్ క్లాస్ గ్రౌండ్ క్లియరెన్స్‌తో ఎలివేట్ స్టైల్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. హోండా ఎలివేట్‌తో దేశంలోని అత్యంత ఉత్తేజకరమైన వాహన విభాగాల్లో ఒకదానిలోకి అడుగు పెట్టామన్నారు. హోండా ఎలివేట్ దేశంలో హోండా వ్యాపారానికి కీలక స్తంభంగా మారగల సామర్థ్యం కలిగి ఉందని చెప్పారు. ఇది బోల్డ్, పటిష్ట బాహ్య డిజైన్ కలిగి ఉందని తెలియచేశారు. లోపల డిజైన్ ప్రొగ్రెసివ్ అండ్ ప్రొటెక్టివ్ థీమ్‌తో సమలేఖనం చేయబడిందన్నారు. ఇది ప్రతిష్టాత్మకమైన స్ఫూర్తి, సౌలభ్యం, ఆచరణాత్మకత, సరక్షితమైన క్యాబిన్ కలిగి ఉంటుందని పేర్కొన్నారు. మ్యాన్ మాగ్జిమమ్ మరియు మెషిన్ మినిమమ్ అనే హోండా ఫిలాసఫీకి కట్టుబడి ఆకట్టుకునేలా రూమి ఇంటీరియర్‌నఉ ఎలెవేట్ అందిస్తుందని వెల్లడించారు. సరికొత్త ఎలివేట్ వినియోగదారులు కారును రిమోట్‌గా నియంత్రించడానికి, మెరుగైన సౌలభ్యం, ముఖ్యమైన నోటిఫికేషన్లు ఎప్పటికప్పుడు పొందేందుకు వీలు కల్పించేలా కనెక్ట్ చేయబడిందన్నారు.



## నా అభిమానులంతా దేవర ఫ్యామిలీ: విజయ్ దేవరకొండ



టాలీవుడ్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ ఖుషి . విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించారు. అందరినీ ఆకట్టుకుంది.. మూడు రోజుల్లో రూ70.23 కోట్లు రాబట్టింది.. ఈసందర్భంగా విశాఖలో బ్లాక్‌బస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత నవీన్ యెర్నేని, దర్శకుడు శివ నిర్వాణ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. నిర్మాత నవీన్ మాట్లాడుతూ మా సంస్థకు ఖుషి లాంటి మెమొరబుల్ మూవీ ఇచ్చిన విజయ్ ,సమంత, శివ అందరికీ థాంక్స్ అన్నారు. మణిరత్నం రోజా లాంటి ఫీల్ ఇచ్చే సినిమా అన్నారు.. ఇలాంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను నిర్మించినందుకు గర్వంగా ఉంద న్నారు.. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ మాట్లా డుతూ, ఆడియెన్స్‌కు ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లా డుతూ, ఓ క్లీన్ మూవీ అన్నారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లా డుతూ, ఈచిత్రంపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు అన్నారు . ప్రేక్షకులే సినిమా విజయానికి కారణం అన్నారు. ఇప్పటినుంచి నేను నా ఫ్యామిలీతోపాటు మీకోసం కూడ పనిచేస్తా అని అన్నారు

## మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టికి మెగాస్టార్ అభినందన



నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి కాంబినేషన్‌లో రూపొందిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. మూవీకి మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు దక్కాయి. ఈసినిమా ను ఆద్యంతం తనను ఆకట్టుకుందని, ఈ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులు కూడ ఎంజాయ్ చేస్తారనని అన్నారు. నవీన్ పోలిశెట్టి అనుష్క నటనను అప్రీషి యేట్ చేశారు. ఈసినిమా చూసిన అనంతరం మెగాస్టార్ క్లీన్ చిరంజీవి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేశారంటూ హీరో నవీన్, యూవీ క్రియేషన్స్ విక్కీ, దర్శకుడు మహేష్‌బాబును అభినందించారు. మెగాస్టార్ స్పందన ఇలా ఉంది.. ఈసినిమా చూశాను.మొదటి నుంచి చివరి దాకా ఎంతో ఆకట్టుకున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్నారు. నేటి యువత ఆలో చనా విధానాన్ని రిఫ్లెక్ట్ చేస్తూతీసుకున్న సరికొత్త కథాంశం అన్నారు. ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైనర్ అనటంతోపాటు ఎమోషన్స్‌కూడ అద్భుతంగా మిక్స్ చేసి రక్తికట్టించేలా రూపుదిద్దిన దర్శకుడు ను అభినందిం చాల్సిం దే అన్నారు. ఈచిత్రానికి తొలి ప్రేక్షకుడిని నేనే అన్నారు. ఎంతగానో ఎంజాయ్‌చేశానని తెలిపారు.. వందశాత ఆడియెన్స్‌ను నవ్వులబాట పట్టిస్తారనటంలో సందేహం లేదన్నారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్‌బాబు దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈచిత్రం ఈనెల 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.

## ఇండస్ట్రీలో 15గోల్డెన్ ఇయర్స్ కంప్లీట్

ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి స్వయం కృషితో స్టార్ హీరోగా ఎదిగారు నాని. అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి నుంచి నాచురల్ స్టార్‌గా ఎదిగి ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు. నేటితో ఇండస్ట్రీలో సక్సెస్‌ఫుల్‌గా 15ఏళ్ల పూర్తిచేసుకున్నారు నాని. హీరోగా పరిచయమైన అష్టాచమ్మా సినిమా 15ఏళ్ల పూర్తిచేసుకుది. తన



అద్భుతమైన నటనతో తొలిసినిమాతో ప్రేక్షకుల మనసులో ముద్రవేసుకున్నారు నాని. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన ఈసినిమా ఘనవిజయం సాధించింది. 15 ఏళ్ల సినిమా ప్రయాణంలో వైవిధ్యమైన పాత్రలతో అద్భుతమైన విజయాలతో ప్రేక్షకులను విశేషంగా అలరిస్తు న్నారు ఆయన. దసరా తో పాన్‌ఇండియా బ్లాక్ బస్టర్ అందుకున్న నాని ప్రస్తుతం మరో పాన్ ఇండియా ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న చేస్తున్నారు. డిసెంబర్ 21న ఈచిత్రం విడుదల అవుతుంది.

## దసరా కానుకగా 'టైగర్ నాగేశ్వరరావు'

మాస్ మహారాజా రవితేజ టైటిల్ పాత్రలో నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు. భారతదేశంలోని అతిపెద్ద దొంగ ఇన్ ఫేమస్ యాక్ట్స్ గురించి మాత్రమే కాదు. అతని జీవితంలో ఇతర కోణాలను ప్రజెంట్ చేస్తుంది..ప్రేయసి సారా పాత్రలో నుపుర్ సనన్ లుక్‌ను ఇది వరకే మేకర్స్ రిలీజ్ చేశారు. మంగళవారం మేకర్స్ ఫస్ట్‌సింగిల్‌ను సౌత్ ఇండియా భాషలు, హిందీలో



విడుదల చేవవారు. ఏక్ ధమ్ ఏక్ ధమ్... పాట ను విడుదల చేశారు. ప్రేక్షకులు, మ్యూజిక్ లవర్స్ పల్స్ తెలిసిన కంపోజర్ జివి ప్రకాష్ సంగీతం అందించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించారు. కాలేజీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈపాటలో రవితేజ, తన ప్రేయసి పాత్రని పోషించిన నూపుర్‌ను ఆటపట్టిసఊ్తూ కన్పించారు. పాపులర్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు.ఈ పాటకు మంచి స్పందన వస్తోంది.వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈ చిత్రంలో గాయత్రి భర ద్వాజ్ మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 20న, విడుదల చేస్తున్నారు.

vaartha.com



న్యూ ఫొటోషూట్: మృణాల్ ఠాకూర్

## ధనుష్ మూవీలో కియారా అద్వానీ?!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ఇటీవలే తన కొత్త హిందీ మూవీని ప్రకటించారు.. వినోదాత్మక చిత్రాలను అందించటంలో పేరుగాంచిన ఆనంద్ ఎల్‌రాయ్ ఈచిత్రానికి దర్శకుడిగా పనిచేస్తు న్నారు. గతంలో ధనుష్ , ఆనంద్ కలిసి పనిచేశారు.. ఈచిత్రంలో హాట్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుం దని తెలిసింది. నవంబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈచిత్రానికి కియారా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది.. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో సాగే రొమాం టిక్ డ్రామాగా ఈ చిత్రం ఉంటుందని ప్రచారం ఉంది. అయితే ఈచిత్రంలో కియారా చేరికపై అధికారిక ధృవీకరణ రాలేదు. ఈచిత్రానికి ఎఆర్ రెహమాన్ సంగీతం అందిం చనున్నారు.

## తన రోల్‌పై షారూఖ్ ఆసక్తికర కామెంట్స్


బాలీవుడ్ స్టార్ హీరో షారూఖ్‌ఖాన్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ మూవీ జవాన్.నయనతార హీరోయిన్‌గా నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రెడ్‌చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై గౌరీఖాన్ భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన ఒక వీడియోలో భాగంగా జవాన్‌లో తన రోల్‌పై



షారూఖ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.. ఈ మూవీలో మీరు హీరోగా చేస్తున్నారా? లేక విలన్‌గా చేస్తున్నారా? అంటూ ప్రమోషన్స్‌లో భాగంగా అడిగిన ప్రశ్నకు షారూఖ్ ఇలా సమాధానం ఇచ్చారు.. నిజానికి తాను జవాన్‌లో సమాజం యొక్క మంచి కోసం కొన్ని చెడు పనులు చేసే వ్యక్తి పాత్రలో కన్పిస్తానని తెలిపారు. తప్పకుండా తన పాత్ర అందరినీ ఆకట్టుకుంటుందని అన్నారు. తన పిల్లలు తనని యాక్షన్ హీరోగా చూడాలని అనుకుంటున్నారని అన్నారు.

## ప్రభాస్‌కు రెసిపీ ఛాలెంజ్ చేసిన అనుష్కశెట్టి

మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి ప్రమోషన్‌లో భాగంగా ఒక యూనిక్ కాన్సెప్ట్‌తో ముందుకొచ్చింది హీరోయిన్ అనుష్క శెట్టి. ఈ సినిమాలో చెఫ్ అన్విత రవళి శెట్టి క్యారెక్టరలో నటించిన అనుష్క మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి రెసిపీ ఛాలెంజ్ ప్రారంభించింది. ఈసంద ర్భంగా తనకు ఇష్టమైన వంటలు మంగళూరు చికెన్ కర్రీ, మంగళూరు స్పెషల్ నీర్ దోస రెసిపీలను ఎలా తయారు చేయాలో తన సోషల్ మీడియాలో పోస్ట్‌చేసింది. రెసిపీ చాలెంజ్‌ను మొదటగా పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌కు విసిరింది. అనుష్క విసిరిన మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి రెసిపీ ఛాలెంజ్ తీసుకున్న ప్రభాస్ సోషల్ మీడియా ద్వారా తనకు ప్రాన్స్ పలావ్ ఇష్టమని చెబుతూ, ఎలా తయారు చేయాలో వివరించారు. కాగా ఈ చాలెంజ్‌ను రామ్‌చరణ్‌కు ఫార్వార్డ్ చేశారు ప్రభాస్.




## రెగ్యులర్ షూటింగ్‌లో 'ఉపేంద్రగాడి అడ్డా'

కంచర్ల ఉపేంద్ర హీరోగా సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా అర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్‌ఎస్‌ఎల్‌ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తునన చిత్రం ఉపేంద్ర గాడి అడ్డా. ఈచిత్రం ప్రారంభోత్సవం ఇటీవల జరిగింది. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. హైదరా బాద్‌లోని వివిధ లొకేషన్లలో చిత్రీకరణ జరుపుతున్నారు. ఈ విషయాన్ని నిర్మాత తెలిపారు. ప్రస్తుతం హీరో, హీరోయిన్‌పై సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. షూటింగ్ మొత్తం పూర్తయ్యే వరకు సింగిల్ షెడ్యూల్ జరుపుతామన్నారు. ఇందు లో నాలుగు పాటలు ఉన్నా యని తెలిపారు. వాటి రీరికార్డింగ్ జరుగుతోందని తెలిపా రు. దర్శకుడు ఆర్యన్ మాట్లాడుతూ, చక్కటి ఫ్యామిలీ , కమర్షి యల్ అంశాలతో కూడు కున్న చిత్రమన్నారు. ఇపు డున్న ట్రెండ్‌కు తగ్గట్టుగా యూత్‌ఫుల్ మెసేజ్ సినిమా అన్నారు. హీరో పాత్ర పక్కా మూస్ అయితే హీరోయిన్ పాత్ర బాగా డబ్బున్న అమ్మా యిగా ఉంటుం దన్నారు. హీరో కంచర్ల ఉపేంద్ర హీరో యిన్ సావిత్రి మాట్లాడుతూ, నటిం చటానికి ఎంతో అవకాశం ఉన్న పాత్రలను పోషి స్తున్నామని అన్నారు. కెరీర్‌ను మలుపు తిప్పే చిత్రం అవుతుం దని తెలిపారు.



## సత్యరాజ్ 'వెపన్' గ్లింప్స్ ఆవిష్కరణ



వెర్సటైల్ యాక్టర్ సత్యరాజ్, అశ్విన్స్, జైలర్ చిత్రాల్లో మెప్పించిన యాక్టర్ వసంత్ రవి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న చిత్రం వెపన్.. మిలియన్ స్టూడియో బ్యానర్‌పై గుహన్ సెన్నియప్పన్ దర్శకత్వంలో ఈసినిమా రూపొందుతోంది.. ఈ సినిమా గ్లింప్స్‌ను మేకర్స్ మంగళ వారం హైదరాబాద్‌లో విడుదల చేశారు.. అనంతరం సత్యరాజ్ మీడియాతో మాట్లాడారు. వెపన్ లాంటి ఓ సినిమా తీయాలంటే నటీనటులకటే ముందుగా డైరెక్టర్,ప్రొడ్యూసర్స్ వాళ్లే కీలకం అన్నారు. వారి తర్వాతే యాక్టర్స్‌కు ప్రాధాన్యత అని నా అభిప్రాయం అన్నారు. వెపన్ సినిమా విషయాని కొస్తే, చాలా మంచి టీం కుదిరిందని అన్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్ మూవీ అన్నారు. నిర్మాత అద్భుతంగా రూపొందించారని అన్నారు. దర్శకుడు సరికొత్త విజన్‌తో సినిమాను ఆవిష్కరిం చారన్నారు. వసంత్ రవి ఇపుడు పాన్‌ఇండియా నటుడు అయ్యాడని అన్నారు. తాన్యా హోప్, రాజీవ్ మీనన, రాజీవ్ పిళ్లై ఇలా అందరూ చక్కగా వర్క్‌చేశారన్నారు. కార్యక్రమంలో మన్సూ ర్ మాట్లా డుతూ, మా బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా అన్నారు. పివిఆర్ హెడ్ మీనా, వసంత్‌రవి, రాజీవ్ మీనన్, చిత్ర దర్శకుడు గుహన్ సెన్ని యప్పన, తాన్యా హోప్, రాజీవ్ పిళ్లై తదితరులు మాట్లాడారు.

## వల్లూరు పంచాయతీ లో 23 కొత్త పెన్షన్లు పంపిణీ



పెనుమంట్ర, సెప్టెంబర్–05, ప్రభాతవార్త: ఆచంట మండలం వల్లూరు గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ నేలపూడి బేబీ ఆధ్వర్యంలో ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి మరియు జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు చేతులమీదుగా 23 కొత్త పెన్షన్ల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వార్డు మెంబర్స్ పంచాయతీ సెక్రెటరీ పెన్షన్ లబ్ధిదారులు అందరూ పాల్గొన్నారు.

## మృతి చెందిన వారి కుటుంబానికి న్యాయం జరగాలని మార్చురీ వద్ద సిఐటియు ధర్నా



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 5. : చింతలపూడి మండలం సీతానగరం గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ పరిశ్రమలో నిన్న ప్రమాదవశాత్తు మరణించిన ఒరిస్సా కు చెందిన సోహిల్ శెట్టి కుటుంబానికి న్యాయం చేయాలని గోద్రెజ్ ఆగ్రోవేట్ లిమిటెడ్ స్టాఫ్ %డ% వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. పరిశ్రమలో ప్రమాదం జరిగి కార్మికులు చనిపోయిన యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. యాజమాన్యం నష్ట పరిహారం ప్రకటించే వరకు మృతదేహాన్ని ఇక్కడి నుంచి తరలించే ప్రసక్తి లేదని కార్మికులు మార్చురీ వద్ద బైఠాయించారు.కార్మికుల ఆందోళన తెలుసుకున్న చింతలపూడి సబ్ ఇన్స్పెక్టర్,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సంఘటనా స్థలానికి కార్మికులతో చర్చలు జరిపారు. అనంతరం మృతుని కుటుంబానికి 5లక్షల ఎక్స్గ్రేషియా, 2,40 ల రు కాంట్రాక్టర్ నుండి పరిహారం,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఈఎస్ఐ పెన్షన్ లేదా వర్క్ మెన్ కాంపోన్సేషన్ యాక్ట్ ప్రకారం 14,60,000 ఇవ్వడానికి అంగీకారం కుదిరింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్విడి ప్రసాద్ యాజమాన్యం మానవత్వం లేకుండా చనిపోయిన కార్మికుడికి న్యాయం చేయకుండా వ్యవహరిస్తుందని విమర్శించారు.ఫ్యాక్టరీలో 19 సంవత్సరాల కార్మికుడు చనిపోతే ఆయన కుటుంబం రోడ్డున పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలో నిబంధనలకు విరుద్ధంగా లేబర్ కాంట్రాక్టర్లు లైసెన్స్ లేకుండా మైగ్రేంట్ లేబర్ లైసెన్స్ కూడా లేకుండా అడ్డగోలుగా పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. పరిశ్రమలో ఇటువంటి ప్రమాదాలు ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ తనిఖీలు జరగకపోవడం వల్లే జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం కార్మికుల ప్రాణాలు కంటే యాజమాన్యాల లాభార్జనే ధ్యేయంగా పనిచేయడం బాధాకరమన్నారు. పరిశ్రమలను నిరంతరం తనిఖీలు చేయాలని కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు అన్ని పరిశ్రమల్లో పూర్తిస్థాయిలో రక్షణ పరికరాలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిఐటియు సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు, సత్యనారాయణ యూనియన్ నాయకులు పి పెద్దిరాజు,బి నాగరాజు, గణేష్,తాతారావు, ప్రసాద్,సాయిబాబు, సుబ్బారావు తదితరులు నాయకత్వం వహించారు.

## కె జి ఆర్ ఎల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



భీమవరం సెప్టెంబర్ 5 భీమవరం : స్థానిక ది భీమవరంఎడ్యుకేషన్ సొసైటీ " ఆధ్వర్యంలో ని " కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ " కళాశాలలో సెప్టెంబర్ 5 తారీకు డా. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటూ బి.ఫార్మశీ విద్యార్థులు అందరూ వేడుకను ఆటపాటలతో వివిధ వినోదాత్మకమైన ఆటలతో జరిపారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు చలాకిగా పాల్గొని తమ ఆనందాన్ని పంచు కున్నారు. ఈ సందర్భంగా కె.జి.ఆర్.ఎల్ ఫార్మశీ కళాశాల డైరెక్టర్ డా. కవలా నాగేశ్వరావు, ప్రిన్సిపాల్ డా.డి.రాఘవ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ వేడుక యొక్క ప్రత్యేకతను వివరించి విద్యార్థిని విద్యార్థులకు హితబోధ చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లారు.

## ధర్మాజీ గూడెం శ్రీ విద్యా పాఠశాలలో గురుపూజోత్సవం



లింగపాలెం సెప్టెంబర్ 5....ర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించుకునే గురుపూజోత్సవం శ్రీ విద్యా స్కూల్ ధర్మాజీగూడెం నందు అంగరంగ వైభవంగా జరిగింది వీరంకి శ్రీరామమూర్తి గారు ఎంఎస్సీ మ్యాథ్స్ విశ్రాంత ఉపాధ్యాయులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో సమాజ నిర్మాతలు తయారు చేసే క్రమంలో గురువు యొక్క పాత్ర కీలకమని గురువు యొక్క విశిష్టతను ఎంతో చక్కగా విద్యార్థులకు తెలియజేశారు గురువు లేకపోతే ఏ విద్య కూడా గుర్తుగా దొరకదని తెలిపారు పాఠశాల కరస్పాండెంట్ చలసాని రత్నాకర్ రావు గారు మాట్లాడుతూ గురువే బ్రహ్మ గురువే విష్ణు గురువే మహేశ్వరుడిని తెలియజేస్తూ గురువుని నమస్కరించుకుంటే ఆ గురువే మనకి త్రిమూర్తులు అయినా దైవంతో సమానమని గురువుగారి వద్ద విద్య నేర్చుకున్నట్లయితే మన జీవితం ధన్యత పొందినట్లే అని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో ఉపాధ్యాయులను అలరించారులి

## కిషోర్ బాలికలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి



ఉండి. సెప్టెంబర్5. ప్రభాతవార్త : : ప్రతి అంగన్వాడి కేంద్రంలో కిశోర బాలికలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని సిడిపిఓ వాణి విజయరత్నం అంగన్వాడీలకు సూచించారు .మండల పరిధిలోని పాముల పర్రు గ్రామంలో అంగన్వాడీ కేంద్రం 110లో కిషోర్ బాలికలకు వారి తల్లిదండ్రులకు పోషక వారోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా వాణి విజయరత్నం మాట్లాడుతూ కిషోర్ బాలికల పట్ల అంగన్వాడీలు ప్రత్యక్ష శ్రద్ధ తీసుకోవాలన్నారు .బాలికలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు .సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ కిశోర బాలికలకు ప్రభుత్వం ఆకుకూరలతో పాటు గుడ్లు, వేరుశెనగ చికిడి ,రాగి పిండి ,వంటి పోషక విలువలు మెండుగా ఉన్నఆహారాన్ని అందించడంతో పాటుగా విద్య అవగాహన కల్పించేసామాగ్రిని సరఫరా చేస్తుందని తెలిపారు .బాలికల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా తమ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో అంగనవాడి ఉపాధ్యాయులు బి. వెంకటలక్ష్మి ,బి. జ్యోతి, కిషోర్ బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## మద్ది ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో తమలపాకులు, గంగ సింధూరంతో అర్చనలను ఆలయ అర్చకుల జరిపారు.కాగా, మధ్యాహ్నం 1 గంట వరకు వివిధ సేవల రూపేణా ఒక లక్షా 31వేల 017 రూపాయలు ఆదాయం సమకూరింంది. నిత్యాన్నదాన సత్రంలో వెయ్యి మంది భక్తులకుఅన్నసమారాధన ఏర్పాటుచేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్త కర్పూరంరవి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు పర్యవేక్షించారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్పర్సన్ సరిత విజయభాస్కర్రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## విజయదుర్గమ్మ ఆలయంలో సంప్రోక్షణ

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని శ్రీవిజయదుర్గమ్మ వారి ఆలయంలో పంచమి పర్వదినం సందర్భంగా మంగళవారం పంచలోహకవచం సంప్రోక్షణ కార్యక్రమంనిర్వహించారు. అలాగే, విశ్వక్సేన పూజ, గణపతిపూజ, పుణ్యాహవచనం, వాస్తు పూజ, హెూమాలను చిన్ని భాస్కర్ – ఆదిలక్ష్మి దంపతులు జరిపించారని ఆలయ కమిటి అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ తెలిపారు. ఆలయ అర్చకులు సుదర్శనం వేణుగోపాలాచార్యులు, పెద్దింది చరణ్ దీక్షితులు బ్రహ్మత్వంలో పూజా కార్యక్రమాలు జరిగాయని ఆలయ ప్రధాన కార్యదర్శి మాడ రామ్మోహన్రావు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సహాయ కార్యదర్శి రామిశెట్టి శ్రీనివాసరావు, కమిటి సభ్యులు గుడిమెట్ల యుగంధర్, వందనపు అప్పలరాజు, తుకారం, జల్లేపల్లి శివకృష్ణ, వీరవల్లి శ్రీనివాసరావు, యర్రం ఉదయ్కుమార్, మహిళా సభ్యురాలు మానేపల్లి రోహిణి తదితరులు పాల్గొన్నారు.

## డిసిహెచ్ఎస్ గా బాధ్యతలు చేపట్టిన పాల్ సతీష్



ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారిగా డా బి.పాల్ సతీష్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఏలూరు కలెక్టరేట్లో మంగళవారం పాల్ సతీష్ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈయన గతంలో పశ్చిమగోదావరి జిల్లా తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఈఎన్ టి సివిల్ సర్జన్ గా పనిచేస్తూ పదోన్నతిపై ఏలూరు జిల్లాకు నియమించబడ్డారు.

## యోగ గురువు సానేపు వెంకట సుబ్బారావు దంపతులకు ఘన సత్కారం

నిడదవోలు సెప్టెంబర్ 5 : (ప్రభాతవార్త): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిడదవోలు వాకర్స్ క్లబ్ మరియు వనితా క్లబ్ యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలిత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ల రాజా రామ్మోహన్ రాయ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు యోగా గురువు డాక్టర్ సానేపు వెంకట సుబ్బారావు, గంగా కుమారి దంపతులను, సీనియర్ వాకర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆరుగొల్లు వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచాన్ని సమాజానికి పరిచయం చేసేది ఉపాధ్యాయులేనని భావి భారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులెనని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ గవర్నర్ శనగన కృష్ణమూర్తి ఏవిపి రంగారావు కార్యదర్శి సిహెచ్ రాజశేఖర్ గొల్ల కోటి రాజేష్ అడ్డాల నాని అమర శ్రీలక్ష్మి ఆది విష్ణు వెంకటరమణ గంగుల గోపి షటిల్ క్లబ్ సభ్యులు వాకర్స్ సభ్యులు యోగ మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం ఆర్డీఓ గా చెన్నయ్య

తాడేపల్లిగూడెం,సెప్టెంబర్05,ప్రభాతవార్త :పశ్చిమగోదావరి జిల్లాలో కొత్తగా ఏర్పడిన తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ కు ఆర్డీఓగా పి.చెన్నయ్య నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం చేసిన బదిలీల్లో ఈ నియామకం జరిగింది. ప్రస్తుతం ఈయన ఒంగోలు పి.ఎస్.వి.పి స్పెషల్ కలెక్టర్ పి.ఎ. గా విధులు నిర్వర్తిస్తున్నారు. అక్కడ నుంచి బదిలీ చేస్తూ తాడేపల్లిగూడెం ఆర్డీఓగా నియమించారు. ఇప్పటికే గత కొన్ని నెలలుగా పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు, డిఎస్పీ కార్యాలయం ఇక్కడ కొనసాగుతున్నాయి. డిఎస్పీ కూడా ఉన్నారు. ఇక రెవెన్యూ డివిజన్ కు సంబంధించి ఆర్డీఓ నియామకం ఎప్పుడు జరుగుతుదా అని ఎదురు చూస్తున్న తరుణగా ఆర్డీఓగా చెన్నయ్య నియామకంతో ఆర్డీఓ ఆఫీసు ఏర్పాట్లు కూడా ఇక వేగవంతం కానున్నాయి. స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ కృషితో తాడేపల్లిగూడెం కు రెవెన్యూ డివిజన్తో పాటు పోలీస్ సబ్ డివిజన్ వచ్చాయి. దీంతో తాడేపల్లిగూడెం ప్రజల దశాబ్దాల కల నెరవేరింది.

## దళిత ఆదివాసి మైనారిటీలపై దాడులకు నిరసనగా 10 న రాష్ట్ర సదస్సు



నిడదవోలు సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త) : రాష్ట్రంలో దళిత ఆదివాసి ముస్లిం మైనారిటీ వర్గాలపై హిందూ మతోన్మాదుల దాడులను ఖండిస్తూ అక్రమ అరెస్టులను నిరసిస్తూ కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన నరసరావుపేట లో జరిగే మన్నం ప్రసాద్ సంస్మరణ సభ రాష్ట్ర సదస్సు లోప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం సమస్యల గూడెంలో కే ఎన్ పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ముప్పిడి కుమార్ అధ్యక్షతన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం రవీంద్రబాబు మాట్లాడుతూ పలనాడు జిల్లా నరసరావుపేటలో ఎన్జీవో హెూం నందు పదవ తేదీన నిర్వహించే రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఒకపక్క దళిత క్రైస్తవ మైనారిటీలపై జరుగుతున్న దాడులు మరోపక్క అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరూ నిరసించాలని కోరారు. అక్రమ అరెస్టులు అక్రమ నిర్బంధాలను మేధావులు ప్రజాస్వామికవాదులు ఖండించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మెరుపు జాన్ రాజు దిగ్గే నాని బాబు సిరా నాని బాబు సి బుల్లయ్య వర్ధనపు సురేంద్ర సనమండ్ర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పాత్ర కీలకం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : దేశానికి భావిభారతపౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు ప్రిన్సిపల్ లక్ష్మీసరోజారెడ్డి అన్నారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిసందర్భంగా మంగళవారం జంగారెడ్డిగూడెం ప్రతిభ ఇంగ్లీష్ మీడియంస్కూలులో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. తొలుత రాధాకృష్ణన్ చిత్రపటానికి పూటమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీసరోజారెడ్డి మాట్లాడారు. అనంతరం 2022–23 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 594 మార్కులు సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులు ఉషాకిరణ్, రవి, శ్యామల, వెంకట్రావు, చిరంజీవి, రమేష్, రామ్ప్రసాద్, రాజశేఖర్, తమ్మయ్యలను సత్కరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను లిటిల్ స్టార్స్ క్యాంపస్లో నిర్వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో చోరీ



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని కొండా వారి వీధికి చెందిన కాళిదాస్ నివాసంలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. బాధితుని ఫిర్యాదు మేరకు జంగారెడ్డిగూడెం పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. క్లూస్ టీమ్, వేలిముద్ర నిపుణుల సహకారంతో వివరాలు సేకరిస్తున్నారు. ఇంటి ప్రధాన ద్వారం తాళం పగులకొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యా రంగానికి ఆదర్శనీయులు జగపతి రాజు



భీమవరం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : సుదీర్ఘకాలంగా 40 సంవత్సరాల పాటు అధ్యాపకుడిగా, సివిల్ ఇంజనీరింగ్ పరిశోధకునిగా, భారతదేశంలోనే ప్రతిష్టాకరమైన ఇంజనీరింగ్ కళాశాలకు ప్రిన్సిపల్ గా సేవలందించిన ఆదర్శ అధ్యాపకులు, ప్రొఫెసర్ జగపతిరాజు అని పలువురు ప్రొఫెసర్లు పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాలగా అధ్యాపకునిగా, సివిల్ ఇంజనీరింగ్ పరిశోధకునిగా, కళాశాల ప్రిన్సిపల్ గా విద్యారంగం ప్రగతికి విశేషమైన కృషి చేస్తున్నా డాక్టర్ ఎం జగపతి రాజు ను సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఏ సి ఎస్ వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ ఫణి కుమార్, డాక్టర్ పి ఏ రామకృష్ణమరాజు, డాక్టర్ ప్రసాద్, కళాశాల పూర్వ విద్యార్థి అప్పలరాజు, పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థానాల్లో ఉండటానికి కళాశాల సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు అందించిన విజ్ఞానమే కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఫణికుమార్, ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ పి ఏ రామకృష్ణంరాజు తదితరులను కూడా ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు కేక్ కట్ చేసి అధ్యాపకులకు అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



భీమవరం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ పై భీమవరం పట్టణం గునుపూడి ప్రాంతానికి చెందిన ఘంటా కృష్ణమురళి అనే వ్యక్తి సోషల్ మీడియాలో పెట్టిన అసభ్యకరమైన పోస్ట్ ను ఖండిస్తూ భీమవరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక 1టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు వేగేశ్న కనకరాజు సూరి ఆధ్వర్యంలో జనసైనికులు, వీరమహిళలు పట్టణ పోలీస్ స్టేషన్ కి చేరుకుని డిఎస్పీ కి,1టౌన్ సి.ఐ, ఎస్సైలకు సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ను చూపించి, ఇలాంటి అసభ్యకరమైన పోస్ట్ ల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం జనసేన పార్టీ వీరమహిళ, అడ్వకేట్ బండారు శ్యామల లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ సుంకర రవి, భీమవరం మండల అధ్యక్షులు మోకా శ్రీనివాస్, సెక్రటరీ కత్తుల నీలెంద్ర, మాజీ కౌన్సిలర్ మాగాపు ప్రసాద్ ఎం పి టి సి తాతపుడి రాంబాబు,నాయకులు లక్కోజు నాని,చేనమల్ల గంగాధర్, కొమ్మురు రామారావు, రామాయణం శ్రీనివాస్, కాళి శేఖర్, అతికెలా ప్రసాద్, త్రివిక్రమ్, పద్మారావు, గిరి,హరి, అమరపల్లి సతీష్,చెన్ని రవి వీర మహిళలు పద్మ,పూర్ణిమ,ప్రతిభ, రాంబాబు,ఉండవల్లిశ్రీను ,ఉపేంద్ర తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు .

## పవన్ కళ్యాణ్ పై పోస్టు పెట్టిన వ్యక్తి పై ఫిర్యాదు



భీమవరం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పై ఆసభ్యకరమైన ఫోటో సోషల్ మీడియా ఫేస్బుక్ లో పోస్ట్ చేసి సమాజం లో కలతలు సృష్టించే విధంగా ప్రవర్తించిన ఘంటా మురళి కృష్ణ మీద చర్యలు తీసుకోవాలని భీమవరం రావూరి వారి వీధి లో నివాసం ఉంటున్న చింతా లక్ష్మణ్ ఒకటవ పట్టణ ఎస్ ఐ వెంకటేశ్వర రావు కు ఫిర్యాదు చేసారు . ఈ కార్యాక్రం లో జనసేన లీగల్ సెల్ ఉండపలి రమేష్ నాయుడు యసా అనిల్, మెగా ఫాన్స్ అధ్యక్షులు చల్లా రాము కోపినీడి బాబీ కర్రీ వీరభద్రం మునగాల సంజయ్ కోయ రాంబాబు నాగిడి శ్యామ్ కలసి పిర్యాదు అందచేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



కామవరపుకోట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త. : ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని కామవరపుకోట మండల విద్యా వనరుల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బిరుదు గడ్డ నాగేశ్వరరావు, సర్వేశ్వరరావు, సుశీల కుమారి, సవిత్ర, గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, సత్య శాంతి, లలిత కుమారి, నరసింహారాజు, సునీల ప్రియదర్శనీలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, పంచాయతీ ఉపసర్పంచ్ మేడూరి రంగబాబు మండల విద్యాశాఖ అధికారులు డి సుబ్బారావు సిహెచ్ ప్రశాంత్ కుమార్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా మదర్ తెరిసా వర్ధంతి వేడుకలు



కామవరపు కోట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త.: మదర్ తెరిసా వర్ధంతి వేడుకలను మంగళవారం కామవరపుకోటలో ఘనంగా నిర్వహించారు. సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా కొత్తూరు బస్టాండ్ ఎదురుగా గల మదర్ తెరిసా విగ్రహానికి తెరిస యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సహాయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మదర్ తెరిసా ఆసియా సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ సభ్యులు వీరమళ్ళ మధుసూదనరావు, మున్నంగి శ్రీనివాసరావు, టీవీఎస్ రాజు, షేక్ కమర్, చింతపల్లి సుధ, సౌజన్ సాయి, వీరమళ్ళ భాను తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్వోగా బాధ్యతలు చేపట్టిన శర్మిష్ట



ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా డా ఎస్.శర్మిష్టను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం ఏలూరు కలెక్టరేట్లో శర్మిష్ట జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. గతంలో శర్మిష్ట కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఇమ్మునైషన్ అధికారిగా పనిచేస్తూ ప్రస్తుతం పదోన్నతిపై ఏలూరు జిల్లాకు నియమించబడ్డారు.

## జంగారెడ్డిగూడెంలో నూతన పింఛన్లు పంపిణీ



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : అర్హులందరికీ సీఎం జగన్మోహన్రెడ్డి పారదర్శకంగా పింఛన్లు అందించడమే ప్రధాన ధ్యేయంగా పరిపాలన చేస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద నూతనంగా మంజూరైన 164మందికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. కమిషనర్ పి.భవానీప్రసాద్ మాట్లాడుతూ గత నెలాఖరు వరకు పట్టణంలో 4590 మందికి పింఛన్లు మంజూరయ్యాయని, తాజాగా మరో 164 పింఛన్లు మంజూరయ్యాయని వెరసి 4754మందికి ఒక కోటి 33లక్షల 67వేల 500 రూపాయలు పింఛన్ల రూపంలో అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఝాన్సీరాణి, తహసీల్దార్ స్లీవ జోజి, మున్సిపల్ వైస్చైర్మన్ ముప్పిడి రామాంజనేయులు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, పలువురు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మదన గోపాల పాఠశాలలో గురుపూజోత్సవం

.అత్తిలి –సెప్టెంబర్ 5( ప్రభాత వార్త ):ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనదని బల్లిపాడు మదన గోపాలపాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి శ్రీనివాస్ అన్నారు .పాఠశాలలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఉపాధ్యాయులకు పలు పోటీలు నిర్వహించారు. ప్రధాన ఉపాధ్యాయుడు బాడిగ నాగేశ్వరరావు నీలం శివకృష్ణ అనిత , ఆకుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు .

# ఎన్నిసార్లు ఇదేప్రశ్నవేస్తారు?

## మీడియాపై రోహిత్ అసహనం

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌కు జట్టునుప్రకటించిన సెలక్షన్‌కమిటీ ఛీఫ్ అజిత్ అగార్కర్‌తోపాటు మీడియా మీట్‌లోపాల్గొన్న కెప్టెన్ రోహిత్‌శర్మ విలేకరులప్రశ్నలకు అసహనం వ్యక్తంచేసాడు. మెగా టోర్నీల్లో భారత ఆటతీరుపై విమర్శలు వస్తున్నాయి. వీటిపై మీ స్పందనేమిటి అని రోహిత్‌నుప్రశ్నించిన విలేకరిపై ఘాటుగా స్పందించాడు. ఈప్రశ్నలకు ఇప్పటికే చాలా సార్లు సమాధానం ఇచ్చానని, ఈతరహా ప్రశ్నలను ప్రోత్సహించనని, ఆసియాకప్‌కోసం బయలుదేరేముందు కూడా ఇదేప్రశ్నలువేసారని సమాధానం కూడా చెప్పానని అన్నాడు. బయట ఎవరు మాట్లాడుకున్నా మేం పట్టించుకోమని, టీమిండియాలోని ప్రతి ఆటగాడు ప్రొఫెషనల్ క్రికెటరేనని ఈ తరహా ప్రశ్నలు మళ్లీ అడగొద్దని, ఇలాంటి విషయాలపై స్పందించడంకూడా సరైంది కాదని, ప్రస్తుతం మా దృష్టి అంతా ఆటపైనే ఉంటుందని రోహిత్ అసహనం ప్రదర్శించాడు. వన్డే ఫార్మాట్ చాలా భిన్నంగా ఉంటుందని, సమయానికి అనుగుణంగా నిదానంగా దూకుడుగా ఆడాల్సి ఉంటుందని, ఈ వరల్డ్‌కప్‌లీగ్‌లో తొమ్మిది మ్యాచ్‌లు ఆడాలని, అవసరమైన మార్పులుచేర్పులతో ముందుకెళ్లాలన్నాడు. భారత్‌లాంటి దేశంలోప్రపంచకప్‌కోసం 15 మందిని ఎంపికచేయడం కఠినమైన సవాల్ అని రోహిత్ అన్నాడు.




# వన్డే ప్రపంచకప్‌కు టీమిండియా ఖరారు

## 15మందితో జట్టునుప్రకటించిన సెలక్షన్ కమిటీ

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా అక్టోబరు ఐదునుంచి జరిగే ప్రతిష్టాత్మక ఐసిసి వన్డేప్రపంచకప్ కోసం బిసిసిఐ భారత జట్టునుప్రకటించింది. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ రోహిత్‌శర్మ కెప్టెన్‌గా 15 మందితో జట్టుని ఎంపికచేసింది. ఆసియాకప్‌తో రీఎంట్రీ ఇచ్చిన శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్‌లకు మళ్లీ ఛాన్స్ వచ్చింది. సీనియర్ స్టార్‌పేసర్ బుమ్రా పేస్‌దళం లీడర్‌గా కొనసాగుతాడు. వన్డేల్లో పెద్దగా రాణించలేకపోయినా సూర్యకుమార్‌యాదవ్‌ను కూడా ఎంపికచేసారు. శార్దూల్‌ఠాకూర్, హార్ధిక్ పాండ్యను పేస్ ఆల్‌రౌండర్లుగా రవీంద్రజడేజా, అక్షర్ పటేల్‌కు స్పిన్ ఆల్‌రౌండర్లుగా ఛాన్స్ ఇచ్చారు. యుజ్వేంద్రచాహల్‌కుమరోసారి నిరాశేమిగిలింది. కుల్దీప్ యాదవ్‌ను స్పెషలిస్టు స్పిన్నర్‌గా తీసుకున్నారు. హైదరాద్ యువకుడు తిలక్‌వర్మ, ప్రసిద్‌కృష్ణతోపాటు వికెట్‌కీపర్ సంజూశాంసన్‌కు అవకాశాలు రాలేదు. విండీస్ పర్యటనలో తిలక్‌వర్మ రాణించి ఆసియాకప్‌లో చోటుసాధించాడు. అయితే వరల్డ్‌కప్ పరంగాచూస్తే సెలక్షన్ కమిటీ అనుభవానికి ఓటేసింది. ఆకారణంతోనే తిలక్‌ను కాదనిసూర్యకుమార్, రాహుల్ శ్రేయస్‌కు జట్టులోస్థానం ఇచ్చారు. ప్రసిద్‌కృష్ణ పరంగాచూస్తే అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అందులోనూ భారత్‌లో మ్యాచ్‌లు జరగనుండటంతో అదనపు పేసర్ అవసరంలేదని సెలక్షన్‌కమిటీ భావించింది. బుమ్రా, షమీ, సిరాజ్‌లరూపంలో స్పెషలిస్టు పేసర్లుజట్టులో ఉన్న సంగతి తెలిసిందే. సంజూశాంసన్‌కు అడపాదడపా ఛాన్స్‌లు వచ్చినా రాణించలేకపోయాడు. మరోవైపు ఛాన్స్‌లను ఇషాన్‌కిషన్ ఒడిసిపట్టుకున్నాడు. సెలక్షన్‌కమిటీ ఎంపికచేసిన జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, రవీంద్ర జడేజా, విరాట్‌కోహ్లీ, అక్షర్‌పటేల్, శ్రేయస్ అయ్యర్, శార్దూల్‌ఠాకూర్, ఇషాన్‌కిషన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్; మహ్మద్‌షమీ, వైస్‌కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్య, మహ్మద్‌సిరాజ్, సూర్యకుమార్‌యాదవ్, కుల్దీప్‌యాదవ్‌లు ఉన్నారు.



# భారత్ పాక్ మ్యాచ్ టికెట్ ధర రూ.57 లక్షలా!

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లో భారత్ పాక్ మ్యాచ్‌కోసం భారీ ధరలో టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ హైవోల్టేజి మ్యాచ్‌కోసం ఫ్యాన్స్‌ఎంతోఉత్కంఠతో ఫ్యాన్స్ ఉన్నారు. అక్టోబరు 14న అహ్మదాబాద్ వేదికగా మ్యాచ్‌జరుగుతుంది. గత నెల 29, ఈనెల 3న అధికారికంగా టికెట్ల విక్రయాలునిర్వహిస్తే గంటలోపే సోల్డ్ ఔట్ బోర్డులు వచ్చాయి. సెకండరీ మార్కెట్‌లో టికెట్లకు మంచి డిమాండ్ వచ్చింది. సౌత్‌ప్రీమియమ్ వెస్ట్‌బే టికెట్‌రేటు రూ.19.5 లక్షలు కాగా అప్పర్ టైర్‌లోని రెండు టికెట్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు స్పోర్ట్స్ టికెట్ల ఎక్స్ఛేంజి రీసేల్ వెబ్‌సైట్ వయాగోగో చూపించింది. అయితే ఒక్కో టికెట్‌ధర రూ.57 లక్షలుగా ఉన్నట్లు వెల్లడించింది.అలాగే టీమిండియా ఆడే మిగిలిన మ్యాచ్‌ల టికెట్‌ధరలు కూడా సెకండరీ మార్కెట్‌లోభారీగా ఉన్నాయి. రూ.41వేలనుంచి రూ.3 లక్షలవరకూ పెరిగాయి. భారత్ ఇంగ్లండ్ మ్యాచ్‌కురూ.2.3 లక్షలవరకూ టికెట్లు అమ్ముడుపోయాయి. భారత్ పాకిస్థాన్ మ్యాచ్ టికెట్లధర రూ.65 వేలనుంచి రూ.4.15 లక్షలవరకూ వయాగోగో వెబ్‌సైట్‌లోచూపిస్తోందని, పట్టపగలే దోపిడీచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. ముందురోజు 15 లక్షలున్నట్లుచూసామని, ఇపుడు సోల్డ్ ఔట్ అని పెట్టారన్నారు. వయాగోగో వెబ్‌సైట్‌లో దాయాదిపోరుకు సంబంధించి టికెట్లు అందుబాటులో ఉన్నా ధరలుచూస్తే అందరికీ దిమ్మతిరిగింది.

# దక్షిణాఫ్రికా వన్డే వరల్డ్‌కప్ జట్టు రెడీ

**జోహాన్స్‌బర్గ్:** భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌కోసం పాల్గొనే దేశాలు తమతమ జట్లను ప్రకటిస్తున్నాయి. భారత్ మంగళవారం తన జట్టునుప్రకటించగా దక్షిణాఫ్రికా కూడా ప్రపంచకప్ జట్టునుప్రకటించింది. తెంబా బవుమా కెప్టెన్సీలో 15 మందితోకూడిన జట్టును దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డుప్రకటించింది. సీనియర్ బ్యాటర్లు క్వింటన్ డీకాక్, రిజాహెండ్రిక్స్, మార్‌క్రమ్, హెన్రిచ్‌క్లాసెన్, డేవిడ్ మిల్లర్, డస్సెన్‌లకు జట్టులో దక్కింది.కగిసో రబాడాపేస్ దళపతిగా వస్తున్నాడు. స్టార్ పేసర్లు అన్రిచ్‌నోకియా, లుంగి ఎంగిడిలను జట్టులోకి తీసారు. కేశవ్‌మహారాజ్, తబ్రెయిజ్‌షంసీలు స్పిన్ బాధ్యతలు తీసుకుంటున్నారు. జట్టుమొత్తంగాచూస్తే కెప్టెన్‌గా తెంబా బావుమా, క్వింటన్ డీకాక్, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెన్, సిసంద మగల, గెరాల్డ్ కోయెట్జీ, కేశవ్‌మహారాజ్, ఐడెన్ మార్‌క్రమ్, డస్సెన్; డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, నోకియా కగిసో రబాడా, తబ్రెయిజ్‌షంసీలున్నారు. ఇదిలా ఉంటే ఓపెనర్ క్వింటన్ డీకాక్ కొన్నిరోజుల తర్వాత వన్డేక్రికెట్‌నుంచి దూరం అవుతాడు. వన్డేప్రపంచకప్ అనంతరం 50 ఓవర్ల ఫార్మాట్‌క్రికెట్‌నుంచి రిటైర్ అవుతున్నట్లుప్రకటించాడు. 2021లో హఠాత్తుగా టెస్టుక్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చాడు. 30 ఏళ్ల డీకాక్ టి20ల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ స్టార్ ఓపెనర్ ఇప్పటివరకూ 140 వన్డేలు ఆడి 44.85 సగటుతో 5966 పరుగులుచేసాడు. ఈ ఫార్మాట్‌లో 17 సెంచరీలు, 29 అర్ధసెంచరీలుచేసాడు. ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా తన తొలిమ్యాచ్‌లో శ్రీలంకతో తలపడనుంది. ఈ మ్యాచ్ అక్టోబరు ఏడున ఢిల్లీలో జరుగుతుంది.

# టీమ్‌భారత్ అని జెర్సీలతో రావాలి: సెహ్వాగ్

**ముంబయి:** స్వదేశంలో జరిగే వన్డేవరల్డ్‌కప్‌పోటీలకు టీమిండియా ఆటగాళ్లు భారత్ అని రాసి ఉన్న జెర్సీలతో ఆడాలని మాజీఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌కోరాడు. ఆదిశగా ఆలోచనచేయాలని బిసిసిఐ కార్యదర్శి జైషాకు విజ్ఞప్తిచేసాడు. కేంద్రం ఇండియాపేరును ఆంగ్లంలో భారత్‌గా మార్చే యోచనలో ఉన్నట్లు ప్రచారంజోరుగా సాగుతున్న తరుణంలో సెహ్వాగ్ విజ్ఞప్తి ఆసక్తికరంగా మారింది. టీమిండియాకు బదులుగా భారత్‌పేరుతో ఉన్న జెర్సీలు ధరించాలని కోరడం కూడాక్రికెట్‌రంగంలో చర్చకు దారితీసింది. సెహ్వాగ్ తన ఎక్స్ బయోలో భారతీయుడిగా గర్విస్తున్నా అని మార్చుకున్నాడు. ఇదివరకు ఇండియన్‌గా గర్విస్తున్నా అని ఉండేది. నెదర్లాండ్స్ 1996 ప్రపంచకప్‌లో హాలండ్‌పేరుతో ఆడింది. 2003లో మేం ఆజట్టుతో ఆడినపుడు నెదర్లాండ్స్‌పేరుతోనే ఆడారు. బ్రిటిష్‌వారు బర్మాపేరును పెడితే మైన్మార్‌గా మార్చుకున్నారు. చాలా దేశాలు తిరిగి అసలుపేరుకు మారాయి. వన్డేప్రపంచకప్‌లో మన ఆటగాళ్లు టీమిండియాకు బదులు టీమ్‌భారత్ అని ఉన్న జెర్సీలు ధరించాలని ఆదిశగా బిసిసిఐ ఆలోచన చేయాలనికోరాడు.



# నేపాల్ క్రికెటర్లకు టీమిండియా మెడల్స్

**పల్లెకేలే:** ఆసియాకప్‌లోభాగంగా పసికూన నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 10 వికెట్లతేడాతో ఘనవిజయం సాధించి సూపర్‌ఫోర్‌కు దూసుకెళ్లింది. టీమిండియాతో నేపాల్‌కు తొలి అంతర్జాతీయ మ్యాచ్ అయినా గట్టిపోటీనిచ్చింది. బౌలర్లు పెద్దగా ప్రభావంచూపించకపోయినా బ్యాటర్లు సత్తాచూపించారు. భారత బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కొని 230 పరుగులుచేసారు. వర్షంవల్ల మ్యాచ్‌ను 23 ఓవర్లకు కుదించి భారత్ లక్ష్యాన్ని 145గా నిర్ణయించిన తర్వాత టీమిండియా 20.1 ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా ఛేదించింది. అయితే మ్యాచ్ తర్వాత భారత ఆటగాళ్లనేపాల్‌ప్లేయర్ల డ్రెస్సింగ్‌రూమ్‌కి వెళ్లి వారిని ఆశ్చర్యపరిచారు.జట్టు ఆటగాళ్లతో కాసేపుముచ్చటించారు. టీమిండియా ప్లేయర్లతో నేపాల్ క్రికెటర్లు ఫోటోలు దిగారు. ఆతర్వాత విరాట్‌కోహ్లీ, హార్ధిక్ పాండ్య, ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ మ్యాచ్‌లో రాణించిన నేపాల్ ఆటగాళ్లకు మెడల్స్ ఇచ్చారు జట్టుస్కోరు 200 దాటడంలో కీలకపాత్రపోషించిన సోంపాల్‌కామిని హార్ధిక్‌పాండ్య అభినందించి మెడల్ అందించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ అయిన సోంపాల్ 56 బంతుల్లో 48 పరుగులుచేసాడు. అర్ధసెంచరీచేసిన ఆసిఫ్‌షేక్‌ను కోహ్లీ అభినందించి కొన్ని విలువైన సలహాలిచ్చాడు. ఈమెడల్స్, వారితో ముచ్చట్లకు సంబంధించిన విడియోను నేపాల్‌క్రికెట్ అసోసియేషన్‌సోషల్‌మీడియాలో విడుదలచేసింది.


# పెట్టుబడుల విత్‌డ్రా కోసం ఆర్‌బిఐ కొత్త షెడ్యూల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** సావరిన్ గోల్డ్ బాండ్ పథకంలో ఇన్వెస్ట్‌మెంట్‌ను ముందుగానే ఉపసంహరించుకోవడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతించింది. ఎస్‌జిబి పథకాలు 8 సంవత్సరాలలో పరిపక్వం చెందుతాయి. అయితే 8 సంవత్సరాలు ముగిసేలోపు తమ పెట్టుబడిని ఉపసంహరించుకోవాలనుకునే పెట్టుబడిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు. అక్టోబరు 2017లో జారీచేయబడిన 3 సిరీస్ సావరిన్ గోల్డ్ బాండ్ స్కీమ్‌లలో పెట్టుబడులను అకాల రిడెంప్షన్ కోసం ఆర్‌బిఐ షెడ్యూల్ ప్రకటించింది. ఈ అవకాశం అక్టోబర్ 1, 2023 నుంచి మార్చి 31, 2024 వరకు అందుబాటులో ఉంటుంది. వ్యవధికి ముందు పెట్టుబడిని ఉపసంహరించుకోవడానికి అదే వ్యవధిలో దరఖాస్తును సమర్పించాలి. అయితే ఊహించని సెలవులు తదితరాల కారణంగా ఈ షెడ్యూల్‌లో మార్పులు ఉండవచ్చని ఆర్‌బిఐ కూడా స్పష్టం చేసింది. సిరీస్ 3 ఎస్‌జిబి అక్టోబరు 16, 2017న జారీ చేయబడింది. సెప్టెంబరు 16 నుంచి అక్టోబరు 6, 2023 వరకు అప్పీల్ చేయడానికి సమయం. సిరీస్ 4 సావరిన్ గోల్డ్ బాండ్ అక్టోబర్ 2017న జారీ చేయబడింది. అప్పీల్‌ను సమర్పించడానికి 23 సెప్టెంబర్ నుంచి 13 అక్టోబర్ వరకు సమయం. సిరీస్ 5 సావరిన్ గోల్డ్ బాండ్ 30 అక్టోబర్ 2017న జారీచేయబడింది. దరఖాస్తు చేయడానికి 30 సెప్టెంబర్ నుంచి 20 అక్టోబర్ వరకు సమయం. పైన పేర్కొన్నది అప్పీలు సమర్పణ షెడ్యూల్. ఈ మూడు సిరీస్‌లలో సావరిన్ గోల్డ్ బాండ్ పెట్టుబడి ఉపసంహరణ గడువు అక్టోబరు 2023 నుంచి మార్చి 2024 వరకు ఉంటుంది. మీరు వ్యవధికి ముందు సావరిన్ గోల్డ్ అండ్ పెట్టుబడిని ఉపసంహరించుకోకపోతే, 2025-26లో అవి మెచ్యూర్ అయిన తర్వాత మీరు దాన్ని పొందవచ్చు. బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఇది మంచి ప్లాన్. భౌతిక బంగారానికి బదులుగా, బాండ్ల రూపంలో పెట్టుబడి పెట్టవచ్చు.




# మూడోరోజూ లాభాలే..

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం కాస్త ఊగిసలాట మధ్య ట్రేడింగ్ కొనసాగినప్పటికీ చివరికి లాభాలను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 152.12 పాయింట్లు పెరిగి 65,780.26 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44.90 పాయింట్లు పెరిగి 19,573.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.03 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్, కోటాక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,విప్రో, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, ఏసియన్‌పెయింట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన ఐఆర్‌ఎఫ్‌సి, ఎంఎంటిసి వంటి షేర్లు గత మూడు రోజుల్లో 50శాతానికిపైగా లాభ పడ్డాయి. మంగళవారం కూడా ఈ జోరు కొనసాగింది. ఐఆర్‌ఎఫ్‌సి 8.32శాతం లాభంతో రూ.72.25 వద్ద ముగిసింది. ఎంఎం టిసి 20శాతం పెరిగి రూ.63 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. సైయెంట్, సైయెంట్ డిఎల్‌ఎం షేర్లు కూడా మంగళవారం పుంజుకున్నాయి. ఈ జంట షేర్లు 19శాతానికిపైగా పెరిగి జీవనకాల గరిష్టాలను నమోదుచేశాయి. రూ.700 కోట్ల సమీకరణకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని జుపిటర్ వేగన్స్ వెల్లడించింది. సంస్థ షేరు మంగళవారం 5శాతం పెరిగి రూ.397.40 వద్ద నిలిచింది.




# నెమ్మదించిన సేవల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఈ యేడాది ఆగస్టులో భారత సేవల రంగ వృద్ధి కాస్త నెమ్మదించింది. అంతకుముందు జులైలో 62.3 పాయింట్లుగా నమోదైన తర్వాత గత నెలలో ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ వ్యాపార కార్యకలాపాల సూచి 60.1 పాయింట్లకు పడిపోయిందని గణాంకాలు వెల్లడించాయి. మంగళవారం విడుదలైన డేటా ప్రకారం, ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగినప్పటికీ మొత్తంగా ఈ రంగంలో పరిస్థితులు పటిష్టంగానే ఉన్నాయి. మెరుగైన విదేశీ డిమాండ్ కారణంగా ఎగుమతులు రికార్డు స్థాయిలో ఉన్నాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే పిఎంఐ సూచి వరుసగా 25వ నెలలోనూ 50 పాయింట్ల కంటే ఎగువన నమోదైంది. సాధారణంగా పిఎంఐ సూచి 50 పాయింట్లపైన నమోదైతే వృద్ధిగానూ, 50 పాయింట్ల దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారు. అంతర్జాతీయ డిమాండ్ పెరుగుదల అత్యుత్తమంగా ఉందని, ఇది సేవలరంగంలో ఉపాధి, ఔట్‌పుట్ విస్తరణకు దోహదపడిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పాలియానా డి లిమా పేర్కొన్నారు.



# లిస్టింగ్‌తో 'విష్ణు ప్రకాష్'కు భారీ రిటర్న్‌లు

**ముంబై, సెప్టెంబరు 5:** ఇన్‌ఫ్రా కంపెనీ 'విష్ణు ప్రకాష్ ఆర్ పంగ్లియా లిమిటెడ్' షేర్లు మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదయ్యాయి. ట్రేడింగ్ ఆరంభంలోనే షేర్లు అద్భుత ప్రదర్శన కనబర్చాయి. ఇష్యూ ధర రూ.99తో పోలిస్తే దాదాపు 67 శాతం లాభంతో నమోదు కావడం విశేషం. ఈ కంపెనీ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణం వంటి కార్యకలాపాల్లో నిమగ్నమై ఉంది. బిఎస్‌ఇలో ఈ స్టాక్ 64.94 శాతం లాభంతో 163.30 వద్ద, ఎన్‌ఎస్‌ఇలో 66.66 శాతం లాభంతో రూ.165 వద్ద లిస్టయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1,832.27 కోట్లుగా నమోదైంది. ఐపిఒలో కనీసం 150 షేర్లు కొనాలని నిబంధన విధించారు. ఒక్కొక్కరు కనీసం రూ.14,850 పెట్టుబడి పెట్టారు. దీంతో ఐపిఒలో షేర్లు పొందిన వారి పెట్టుబడి, లిస్టింగ్ ధర వద్ద రూ.24,495కు చేరింది. ఈ లెక్కన ఒక్కోలాట్‌పై ఇన్వెస్టర్లు రూ.9,645 లిస్టింగ్ లాభాన్ని ఆర్జించారు. తర్వాత ట్రేడింగ్‌లో ఈ కంపెనీ షేరు దిగొచ్చింది. అదే సమయంలో షేరు 51.11శాతం లాభంతో రూ.149.65 వద్ద ట్రేడయింది. విష్ణు ప్రకాష్ ఆర్ పంగ్లియా లిమిటెడ్‌కు 1986లో స్థాపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్వతంత్ర, ప్రైవేట్ సంస్థలకు చెందిన పలు ప్రాజెక్టులను ఈ కంపెనీ చేపడుతుంటుంది. నీటి సరఫరా, రైల్వే, రోడ్లు, నీటిపారుదల రంగంలో డిజైనింగ్, నిర్మాణం వంటి పనులు నిర్వహిస్తుంది.




# ఫ్లిప్‌కార్ట్ గ్రోత్‌పై వాల్‌మార్ట్ నజర్..

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రాకెట్ వేగంతో వృద్ధిలో దూసుకుపోతుంది. దీన్ని గమనించిన యుఎస్ రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్, కంపెనీలో తమ వాటాని మరింత పెంచుకుంది. ఇందుకోసం పెద్ద మొత్తంలో చెల్లించినట్లు తెలుస్తోంది. ప్రధాన వ్యాపారం ఫ్లిప్‌కార్ట్ సహా మింత్రా, ఫోన్ పే కూడా భవిష్యత్తులో మంచి లాభాలను సమకూరుస్తాయని అంచనా. ఫ్లిప్‌కార్ట్‌లో మెజారిటీ వాటా ఉన్న వాల్‌మార్ట్ మరో అడుగు ముందుకు వేసింది. 3.5బిలియన్ డాలర్లను వెచ్చించి కంపెనీలో ఉన్న తనవాటాను 80.5శాతానికి పెంచుకుంది. ఇందుకు సంబంధించిన షేర్లను హెడ్జ్ ఫండ్ టైగర్ గ్లోబల్, యాక్సెల్ పార్ట్‌నర్స్ నుంచి కొనుగోలు చేసింది. ఈ మేరకు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ ఫైలింగ్‌లో డీల్ వివరాలను వాల్‌మార్ట్ వెల్లడించింది. గతనెలలో జరిగిన ఇన్వెస్టర్ కాల్‌లోనూ ఫ్లిప్‌కార్ట్ వృద్ధి పట్ల వాల్‌మార్ట్ హర్షం వ్యక్తం చేసింది. జూన్ త్రైమాసికంలో 26 శాతం వృద్ధి కనబరచినట్లు పేర్కొంది. ఇండియాలో ఫ్యాషన్, లైఫ్ స్టైల్ ఉత్పత్తులతో మింత్రా మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోందని, 6 వేల కంటే ఎక్కువ బ్రాండ్ల యాక్సెస్ కలిగిఉన్నట్లు చెప్పింది. మరో అనుబంధ సంస్థ ఫోన్ పేలో కూడా బలమైన వృద్ధి ఉన్నట్లు వెల్లడించింది. వీటిలో వాటా కలిగి ఉండడం పట్ల వాల్‌మార్ట్ ఇసిఒ జుడిత్ మెక్ కెన్నా హర్షం వ్యక్తం చేశారు. వాల్‌మార్ట్ సిఎఫ్‌ఒ జాన్ డేవిడ్ రైనీ కూడా ఫ్లిప్‌కార్ట్ జిఎంవి పట్ల ప్రశంసలు కురిపించారు.

# వాణిజ్యం


# రక్షణ శాఖ ఆర్డర్‌తో జెన్ టెక్నాలజీస్ ర్యాలీ

**ముంబై, సెప్టెంబరు 5:** ఇటీవలి కాలంలో దేశ రక్షణపై కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించింది. దీంతో రక్షణ పరికరాలు, ఆయుధాలు, రక్షణ ఎలక్ట్రానిక్స్ వంటి సంబంధిత కంపెనీలకు వరుసగా అనేక ఆర్డర్లు వస్తున్నాయి. దీంతో ఆయా కంపెనీల షేర్లు భారీగా లాభపడుతున్నాయి. డ్రోన్ తయారీ సంస్థ జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు మరోసారి రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి ఆర్డర్ వచ్చింది. దీంతో మంగళవారం కంపెనీ షేర్ ధరలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. వారం రెండో ట్రేడింగ్ రోజున స్టాక్ దాదాపు 3శాతం పెరుగుదలతో రూ.840కి చేరుకుంది. గత ఆగస్టు 17న షేరు ధర రూ.912.55కి చేరుకుని యేడాది గరిష్టానికి చేరింది. రక్షణ శాఖ జెన్ టెక్నాలజీస్ రూ.123.3 కోట్ల విలువైన ఆర్డర్‌ను పొందింది. ఒక నెల కాలంలో కంపెనీ పొందిన మూడో ఆర్డర్ ఇది. జూన్-సెప్టెంబర్ మధ్యకాలంలో కంపెనీ మొత్తంగా రూ.733 కోట్లు విలువైన ఆర్డర్లను పొందింది. ఇది జూన్ త్రైమాసికంలో ఆర్డర్ బుక్ రూ.542 కోట్ల కంటే ఎక్కువ. పన్నులు మినహాయిస్తే కంపెనీ ప్రస్తుత ఆర్డర్ బుక్ రూ.1,275 కోట్లుగా ఉంది. ఈ ఆర్డర్ బుక్‌లోని మొత్తం ఆర్డర్‌లలో ట్రెనింగ్ సిమ్యులేటర్‌లు సగం వరకు ఉండగా, మిగిలినవి కౌంటర్ డ్రోన్ సిస్టమ్‌లు, సర్వీసుల నుంచి వచ్చాయి. ఆగస్టు 31న కంపెనీ రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి రూ.72.29 కోట్ల విలువైన ఆర్డర్ పొందగా, ఆగస్టు 12న కంపెనీకి రూ.65 కోట్ల విలువైన మరో ఆర్డర్ వచ్చింది. జూన్‌లో జెన్ టెక్నాలజీస్ ఎండి అశోక్ అట్లూరి మాట్లాడుతూ, 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆర్డర్ బుక్ 20 శాతం పెరుగుదల ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.




# మైక్రోసాఫ్ట్ వర్డ్‌ప్యాడ్ మాయం..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** భవిష్యత్తులో రాబోయే ఓఎస్ అప్‌డేట్‌లో మైక్రోసాఫ్ట్ వర్డ్‌ప్యాడ్ తొలగించనున్నారు. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ అధికారికంగా తన సపోర్ట్ పేజీలో పేర్కొంది. రిచ్‌టెక్స్ట్ డాక్యుమెంట్స్ వాడాలనుకునే వారు ఇకపై మైక్రోసాఫ్ట్ వర్డ్ వినియోగించుకోవాలని సూచించింది. సాధారణ టెక్స్ట్ కోసం నోట్ ప్యాడ్ వినియోగించుకోవాలని అందులో పేర్కొంది. వర్డ్‌ప్యాడ్‌ను తొలుత 1995లో విడుదల చేసిన విండోస్ 95లో మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చింది. అప్పటి నుంచి ఉచితంగా అందుబాటులో ఉంటోంది. చివరిసారిగా విండోస్ 7లో వర్డ్‌ప్యాడ్ యుఐలో మార్పులు చేశారు. ఆ తర్వాతి నుంచి మైక్రోసాఫ్ట్ పూర్తిగా మైక్రోసాఫ్ట్ వర్డ్‌పైనే దృష్టిసారించింది. ఇప్పుడు ఏకంగా విండోస్ 12 నుంచి దాన్ని పూర్తిగా తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. భవిష్యత్తులో ఎలాంటి అప్‌డేట్స్ ఉండవని స్పష్టం చేసింది. అదే సమయంలో నోట్ ప్యాడ్‌లో ఆటో సేవ్, ఆటో రీస్టోర్ సదుపాయాలను మైక్రోసాఫ్ట్ తీసుకురానుంది. అయితే సాధారణ టెక్స్ట్ రాసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఒకవేళ ఏదైనా డాక్యుమెంట్‌ను రూపొందించాలంటే మాత్రం మైక్రోసాఫ్ట్ వర్డ్‌కు మళ్లాల్సిందే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.